BY AIR MAIL

శ్రీమద్భగవద్గీత
(పంచమ ముద్రణము)
వ్యాఖ్యాత:
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు
పంతులు
వెల రు. 4-0 0. పోస్టేజి రు. 0-9-0.
ఆంధ్రగ్రంథమాల,
6,7, తంబుశెట్టివీది, మద్రాస్.

ఆంధ్రపత్రిక

తెలుగు మెఱుగులు
గ్రంథకర్త:
శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి
వెల రు 2/- తపాలాఖర్చులు 0-7-0
ఆంధ్రగ్రంథమాల,
6.7, తంబుశెట్టివీది, మద్రాస్.

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 36 No. 190 THURSDAY 13th OCTOBER 1949 వెల ఒకరూపాయి Founder: K.NageswaraRao

భారతప్రధానినెహ్రూకుఅమెరికాలో అఖండస్వాగతం

'మేముమీఆప్తస్నేహితులమనిమీరు గ్రహింపగలుగుదురనివిశ్వసిస్తున్నాను'

—ట్రూమన్

లండన్‌లో, వుండగా ప్రత్యేకాహ్వానంపై బి. బి. సి. మైక్రోఫోన్ ద్వారా సంకేశం ఇస్తున్న ప్రధాని నెహ్రూ. ఇంటర్నేషనల్ న్యూస్ ఫోటో-రేడియోచిత్రం

ప్రాక్పశ్చిమ ప్రజాస్వామ్య రాజ్యాలైన ఇండియా అమెరికాల స్నేహసహకారం మానవాభ్యుదయం సాధించగలదని నెహ్రూ జవాబు

వాషింగ్టన్‌లో విమానం దిగగానే భారతప్రధానమంత్రి గౌరవార్థం 19 సార్లు ఫిరంగి కాల్పు

వాషింగ్టన్, అక్టోబరు 11: భారతప్రధాని పండిట్ జవహర్లాలు నెహ్రూ అధ్యక్షుడు ట్రూమను అతిథిగా నేడు వాషింగ్టను చేరారు.

ట్రూమను స్వంత విమానమైన "ఇండిపెండెన్స్"లో నెహ్రూవెంట ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీ, ఇండియా ప్రభుత్వవిదేశ వ్యవహారశాఖ ప్రధానకార్యదర్శి అయిన సర్ గిరిజా శంకర బాజ్‌పాయ్, అంతర్జాతీయ ద్రవ్యనిధి అధ్యక్షుడున్నూ అమెరికా యూరపులలో ఇండియా ప్రభుత్వ ఆర్థికవ్యవహారాల సలహాదారున్నూ అయిన సర్ చింతామణి దేశముఖుగార్లు ప్రయాణంచేశారు.

వాషింగ్టనుకు వచ్చేదారిలో పండిట్ నెహ్రూ లాబడారులోని గూన్బే అనే దోట విశ్రాంతి తీసుకొన్నారు.

"ఇండిపెండెన్స్" విమానం నేషనల్ ఎయిర్‌పోర్టు చేరే సమయానికి జవహర్లాలు నెహ్రూకొరకు అధ్యక్షుడు ట్రూమన్నూ, ఆయన మంత్రివర్గమూ, ఆహ్వాన సంఘంవారున్నూ నిరీక్షిస్తూ ఉండిరి.

పండిట్ జవహర్లాలు నెహ్రూ విమానం దిగగానే ఆయన గౌరవార్థం 19 సార్లు ఫిరంగి పేల్చారు

అధ్యక్షుడు ట్రూమను పండిట్ నెహ్రూకు స్వాగతం తెలిపి తన మంత్రులను, ఆహ్వానసంఘసభ్యులను పరిచయం చేశారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ స్వాగతవచనం

అధ్యక్షుడు ట్రూమన్ నెహ్రూకు ఈవిధంగా స్వాగతం చెప్పారు:

"ప్రధానమంత్రీ, అమెరికాప్రభుత్వం తరఫునా, ప్రజలతరఫునా మీకు స్వాగతం చెప్పడం నాకెంతో సంతోషంగా ఉంది. మీ ప్రభుత్వానికి మీరు ప్రధానమంత్రి అనేగాక, స్వతంత్ర ప్రజాయుతమైన ఒక గొప్పదేశానికి మహానాయకు లని కూడా మీకు అభినందనం ఇస్తున్నాను."

"ఇండియాకు కొత్తమార్గం కనిపెట్టే ప్రయత్నంలో మా దేశం కనిపెట్టబడింది. మీ రాకకూడా మరొకవిధంగా మా దేశాన్ని కనిపెట్టడానికి ఉపకరిస్తుందని ఆశిస్తున్నాను."

"అమెరికా ప్రజల ఆతిథ్య సన్మానాలను మీకు అందజేస్తూ, మీరిక్కడ ఉండేకాలంలో మేము మీ ఆప్తస్నేహితులమని మీరు గ్రహించగలుగుతారని నమ్ముతున్నాను."

1492 లో కొలంబసు అమెరికా కనిపెట్టిన ఉదంతం గురించి ట్రూమన్‌పై మాటలు చెప్పారు. కొలంబసు అమెరికాను కనిపెట్టిన రోజు తాలుకు వార్షికోత్సవం రేపు ఇక్కడ జరుపబడుతున్నది.

ట్రూమన్ స్వాగతానికి నెహ్రూ ఈవిధంగా బదులు చెప్పారు.

"ఈ గొప్పదేశంలో నేనుతొలిసారిగా అడుగుపెట్టిన ఈక్షణం నాకు చాలా ముఖ్యమైనది. ఎందుచేతనంటే ఇప్పుడు నా చిరకాల వాంఛ ఈడేరింది.

"రిపబ్లికు కానున్నమా ఇండియాయొక్క ప్రజల తరఫునా ప్రభుత్వం తరఫునా అధ్యక్షుడైన మీకున్నూ మీ రిపబ్లికుకున్నూ అభివందనా లర్పిస్తున్నాను. ప్రాక్పశ్చిమాలకు చెందిన ఈ మన రిపబ్లికులు రెండున్నూ స్నేహసహకారాలతో అనేకవిధాల కలసి పనిచేసి మన ఉభయులకూ మానవజాతికీ కూడా లాభం

(5-వ పేజీ చూడుము)

కేంద్రమంత్రుల జీతాలలో నూటికి 15 వంతులు తగ్గింపు

అక్టోబరు 1 నుండే అమలు జరిగే సూచన

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 11: తమ జీతాలలో 100కి 15 రూపాయలచొప్పున తగ్గించుకోడానికి కేంద్ర ప్రభుత్వ మంత్రులు అంగీకరించారు.

ఇందువల్ల కలిసివచ్చేది ఏమీలేకపోయినా, ఒకవిధమైన అనుకూల వాతావరణం ఏర్పడి అన్ని శాఖల్లోను అనవసరంగా అవుతున్న ఖర్చులను తగ్గించడానికి పనికొస్తుంది.

కేంద్రంలో పెద్ద ఉద్యోగాల్లోవున్న వారి జీతాలలో గూడా కొంత కోత వుంటుందని అనుకుంటున్నారు.

ప్రస్తుతం పర్దార్ పటేల్ ప్రతిశాఖకు అవుతున్న ఖర్చులను పరిశీలిస్తున్నారని, ఈ ఖర్చులను ఎట్లా తగ్గించాలో ఆలోచించేందుకే ఈ పరిశీలన జరుగుతున్నదనిలాబీ వర్గాలవారు అంటున్నారు.

ఈ పరిశీలన ఫలితంగా తాను చేసిన నిర్ణయాలను అక్టోబరు 15 వ తేదీనాడు ఆయన ప్రకటించగలడని భావిస్తున్నారు. దీనిని పటేల్ అవార్డు అంటారు.

కేంద్ర ప్రభుత్వంలో వున్న తంబురు గూడా తగ్గించే ఆలోచనలు జరుగుతున్నాయి దీన్ని ఎట్లానడిపితే బాగుంటుంది అన్న విషయాన్ని గూర్చి తెలుసుకొనవలసినదని కేంద్ర ప్రభుత్వం శ్రీ గోపాలస్వామి అయ్యంగారిని నియమించింది. ఆయన తయారుచేస్తున్న నివేదిక పూర్తి అయిందని, దానిని 10 లేక 15 రోజులలో పర్దార్ పటేల్‌కు సమర్పించనున్నారని తెలియవస్తున్నది.

శ్రీ గోపాలస్వామి అయ్యంగారి పథకం ప్రకారం కేంద్ర ప్రభుత్వ పరిమాణం తగ్గిస్తున్నగాపనిచేసే విసులుబాట్లు కల్గేటీలు వున్నదని లాబీవర్గాలవారు అంటున్నారు. పి. టి. ఐ వార్తాసంస్థ ఈవిధంగా తెలియజేస్తున్నది.

కేంద్రంలో ప్రభుత్వ మంత్రులు తమ జీతాలను స్వచ్ఛందంగా తగ్గించుకున్నారంటే, అది దేశంలో ప్రవర్తిల్లుతున్న ఆర్థిక దుస్థితినిబట్టే జరిగింది. ఇది అక్టోబరు 1 నుంచి గూడా అమలులోకి వచ్చినట్లు లెక్కవేస్తారని ఇక్కడివాళ్లు అనుకుంటున్నారు.

సూరత్‌లో పోలీసు కాల్పులు

ఇద్దరి మరణం

సూరత్, అక్టోబరు 11:— నేటిరాత్రి సూరత్‌లో రెండు మతవర్గాలకు చెందిన ప్రజలు కొట్లాడబోతుండగా నివారించటానికి వెళ్లిన పోలీసులమీద వారు చేయి చేసుకున్నారు. అందువల్ల పోలీసులు కాల్పులు జరపవలసివచ్చింది. కాల్పుల వల్ల ఇద్దరు మరణించారు. కనుగుడ తీవ్రంగా గాయపడ్డారు. జనం విసిరిన రాళ్ళ వల్ల 10 మంది పోలీసులు గాయపడ్డారు. తుపాకి దెబ్బలు తిన్నవారిలో ఒక స్త్రీ కూడా ఉన్నది.

ఐక్యరాజ్య సమితి ఆసియా ఆర్థిక కమిషన్

వాషింగ్టన్, అక్టోబరు 11: ఆసియా, దూరప్రాచ్య ఐక్యరాజ్యసమితి ఆర్థిక కమిషను పంచను సమావేశమునకు తన స్వకీయ ప్రతినిధిగా ప్రెసిడెంటు ట్రూమను ఫిలిప్పయిన్సులో అమెరికన్ రాయబారియగు మైరాన్‌కోలెనను పేర్కొనాయన్నాడు. ఈసభ సిం పూరులో అక్టోబరు 20 నుండి 29 వరకు జరుగును. గవర్నరు అమెరికను అధికారులు కోలెనుకు సలహాదారులుగా పేర్కొనబడిరి.

గ్రామస్థులపై కమ్యూనిస్టుల కాల్పులు

హైద్రాబాద్, అక్టోబరు 11: ఈనెల 7 వ నల్గొండజిల్లా నందికొండగ్రామ గ్రామస్థులకు, కమ్యూనిస్టులకు సంఘర్షణ జరిగినసందర్భంలో కమ్యూనిస్టులు కాల్పులు జరుపగా యిద్దరు మరణించినారనీ ముగ్గురు గాయపడినారనీ, యిక్కడకు వార్తవచ్చింది. గ్రామస్థులు కమ్యూనిస్టులను పట్టుకొనుటకు ప్రయత్నించగా వారు కాల్పులు జరిపినారట.

కాంటన్ నుంచి చైనా జాతీయప్రభుత్వపలాయనం

చంకింగ్‌కు ప్రధాని ప్రభృతుల ప్రయాణం

హాంకాంగ్, అక్టోబరు 12: 800 మంది కొమింటాంగ్ ప్రభుత్వోద్యోగులతో ప్రధాని యెన్సీషున్ కాంటనునుంచి చంకింగ్‌కి వెళ్లిపోయినాడు. తాత్కాలిక రాష్ట్రాధ్యక్షుడు లీసంగ్ జెన్ రేపు ప్రధానిని అనుసరించవచ్చును. ఆస్ట్రేలియా ఫ్రాన్స్ ఇటలీ, పోర్చుగల్ దేశాల రాయబార కార్యాలయోద్యోగులు నేటిరాత్రి ఒక బ్రిటిష్ నౌకమీద హాంకాంగ్‌కు బయలుదేరుతున్నారు.

కాంటన్‌కు 40 మైళ్ళలోపుగా ఉన్న కింగ్యావాన్ పట్టణాన్ని కమ్యూనిస్టు సేనాని-లెంకాంగ్ సేనలు ఆక్రమించుకొన్నట్లు సైనికవర్గాలు తెలియజేస్తున్నాయి. జనరలిస్సిమో చాంగ్‌కైషేక్ కాంటన్‌ను విడిచిపెట్టి రాకపోనందనీ అక్కడనే వానితెస్టికాంట్ జనరల్ లియూఆస్‌చీకి ఉత్తరువు చేసినట్లు మరికొన్ని వర్గాలు తెలియజేసినవి కాని ఇది ధృవపడలేదు. ప్రధాని యెన్సీషున్ చంకింగ్‌కి బయలు దేరే ముందుగా నిన్నరాత్రి-ఫాల్మోసాకి వెళ్ళి చాంగ్‌తో సంప్రదింపులు జరిపాడు.

కాంటన్ రంగంలో ఉన్న కొమింటాంగ్ సేనలన్నీ పెరల్‌నదీ ముఖద్వారం దగ్గరకు చేరుకుని ఫార్మోసా, హైనాన్ ద్వీపాలకు తర్లిపోవటానికి సిద్ధంగా ఉండాలని చాంగ్ ఆజ్ఞాపించినట్లు తెలుస్తున్నది

హాంకాంగ్‌కి 56 మైళ్ళ దూరాన ఉన్న పైబోను కమ్యూనిస్టులు ఆక్రమించినట్లు విశ్వసనీయవర్గాలు పంపిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఇది కాంటన్‌కి తూర్పుగా 75 మైళ్ళదూరంలోనూ కాంటన్-హాంకాంగ్ రైలు మార్గానికి 20 మైళ్ళ దూరంలోనూ ఉన్నది.

కొమింటాంగ్ సేనలు కాంటన్‌కి ఉత్తరంగా ఉన్న హ్యాంకౌలోయిను ఖాళీచేయ ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

జర్మనీ శాసనసభాధ్యక్షుడు

బెర్లిన్, అక్టోబరు 11: క్రిస్టియన్ డెమొక్రాటిక్ పార్టీనాయకుడు డా॥ రైన్‌హోల్డ్ లోబ్‌డాంజ్ తూర్పుజర్మనీ ఎనుక శాసనసభకు అధ్యక్షుడుగానూ, కమ్యూనిస్టునాయకుడు ఆటో బుక్విట్జ్ ఉపాధ్యక్షుడుగానూ ఎన్నుకొనబడిరి.

"వివిధరాజ్యాలుతమసైన్యఆయుధ జాబితాలను తయారు చేయాలి"

భద్రతామండలిలో రష్యా ప్రతిపాదన: సాయుధ సంఘ నివేదికపై "వీటో" ప్రయోగం

లేక్‌సక్సెస్, అక్టోబరు 11: ప్రపంచంలో అన్నిరాజ్యాల సైన్యాలు, ఆయుధాలు, ఆటంబాంబులు వీటి జాబితాలను తయారుచేయాలని నేడు సోవియట్ రష్యా భద్రతామండలిలో ప్రతిపాదించింది.

అంతకుముందు వైషిన్‌స్కీ సాయుధ సంఘంవారు సిద్ధపరచిన నివేదికను వీటో చేసారు. ప్రపంచంలో అన్ని రాజ్యాల మధ్య సుహృద్భావం ఏర్పడి, అంతర్జాతీయమైన విశ్వాసం, భద్రత ఏర్పడితేనే గాని, శస్త్రోద్యానవ నిధానం జయప్రదం కాదని వారు ఈ నివేదికలో సూచించారు.

భద్రతాసంఘంలో ఒక విషయాన్ని రష్యా వీటోచేయడం ఇది 391 వ సారి. ఈ వీటోను వినియోగించకముందు వైషిన్‌స్కీ ఒక చిన్న ఉపన్యాసం ఇచ్చారు. ప్రపంచంలో అన్నిరాజ్యాలు ఒకేసారి తమ తమ ఆయుధాలను తగ్గించుకోవాలని, ఆటంబాంబులను నిషేధించాలని అంటూ, అమెరికా, బ్రిటన్ ఈ విషయాన్నిగూర్చి ఇతఃపూర్వం జరిగిన అన్ని సంభాషణలను భగ్నం చేశాయని ఆరోపణలు చేశారు.

సాయుధసంఘం నివేదికను రష్యావీటో చేసినప్పటికి, దానిలోవున్న విషయాలు తెలుసుకునే నిమిత్తం ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి పంపవచ్చునని అది అంగీకరించింది.

పోలియట్‌రష్యా ఆటంబాంబులలెక్కలను తయారుచేయాలని ఇప్పుడు కోరడంలో అర్థంలేదని, లోకాన్ని మోసం చెయ్యడానికి రష్యాచేస్తున్న ఎత్తులలో ఇదిఒకటి అని అమెరికన్ ప్రతినిధి ఆస్టిన్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

ఆటంబాంబుల లెక్కలేలిస్తే కలిగే లాభం ఏమీలేదు అయిన అభిప్రాయం. అసలు లెక్కలోకి రావలసింది, ఆటంబాంబులలో ఉపయోగించే పదార్థాలు ఏ దేశంలో ఎక్కువగా వున్నాయి అన్నదేనని ఆయన చెప్పారు.

రాష్ట్రాలకంటే సంస్థానాలపైనే కేంద్రానికి విశేషాధికారాలు

కొన్ని ఏళ్లపాటు వుండవలెనని నిబంధన: పరిషత్ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 11: రాజ్యాంగ పరిషత్ కాంగ్రెస్‌పార్టీ, నేడు, స్వదేశ సంస్థానాలకు సంబంధించిన రాజ్యాంగ నిబంధనల నన్నింటిని ఆమోదించింది.

ఈ నిబంధనల నన్నింటిని రాజ్యాంగ పరిషత్ చే ఆమోదించబడి రాజ్యాంగ చట్టంతోపాటు 1950 జనవరి 26 వ తేదీన అమలులోకి రాగానే, సంస్థానాలుగూడా రాష్ట్రములతో సమానహోదాలో నుండగలవు. భారత చరిత్రలో యిది అపూర్వ సంఘటన.

సంస్థానాలలో ఉన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల మూలంగా, 10 ఏండ్లవరకుగాని, పార్లమెంటు నిర్ణయించేపక్షంలో యింకా ఎక్కువకాలము వరకుగాని, రాష్ట్రాలకంటే సంస్థానాలపై కేంద్రప్రభుత్వ అధికారము ఎక్కువగా ఉండాలని, యీ నిబంధనలలో ఒకటి సూచిస్తున్నది.

ఈ వ్యవధిలోగా, సంస్థాన ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాధికారముకు లోబడిఉంటూ, యూనియన్ అధ్యక్షుడు యే యే వ్యవహారాలలో, యెలా సంచరించాలో, తెలియజేసినప్పుడు, ఆ ప్రకారమే సంస్థాన ప్రభుత్వాలు వ్యవహరించాలి యూనియన్ అధ్యక్షుని ఆదేశాలను పాలించలేక పోయినట్లైతే రాజ్యాంగ నిబంధనల ప్రకారం సంస్థాన ప్రభుత్వమును పక్కముగా పాలించకపోయినట్లే యెంచబడును. ఈ నిబంధన అంశాలు, తన ఉత్తర్వులో పేర్కొనిన సంస్థానాలకు వర్తించవని గూడా అధ్యక్షుడు తెలుపవచ్చు.

రాజ్యాంగ చట్టంలో పేర్కొన్న అల్పసంఖ్యాకులకు మాత్రమే ఉద్యోగాలను రిజర్వుచేయాలని గూడా, పరిషత్ కాంగ్రెస్‌పార్టీ అంగీకరించింది. ఇది ముస్లింలకు, క్రిస్టియన్లకు వర్తించదు. షెడ్యూల్డు తరగతులకు, గిరిజన ప్రజలకు పదేండ్లవరకు, యీవిధంగా ఉద్యోగాలను రిజర్వుచేసి ఉంచడం, సమాజవాది పార్టీ లాబీవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయాన్ని డిప్యూటి ప్రధాని నిర్ణయానికి వదలివేయడానికి, యీ కింద పార్టీ సమావేశంలో, షెడ్యూల్డు తరగతుల ప్రతినిధులు అంగీకరించారు.

భారత యూనియన్ అధ్యక్షుని సెలవీతము 10 వేల రూ. అండవలెనని, యీ జీతంపై ఆదాయంపన్ను విధించవచ్చునని, పార్టీ నిర్ణయించింది.



ఆఫీసు నేలలను; పెండ్లి మొదలగు సభాకార్యములు జరుగు చావడులను; నౌకలు, ఫలహారశాలలు, నాటకశాలలు మొదలగు వానియొక్క గదులను, దర్వాజాలను అలంకరించుటకు ఏనుగ మార్కు జనుపనార తివాసీలే శ్రేష్ఠమైనవి. ఇందు రంగులలో గాని, మాదిరిలో గాని అనేక రకములు గలవు. అలంకారముకొరకు వేయబడు తెరలకు గూడ ఇవి ఉపయోగపడును.

బిర్లా జ్యూట్ మాన్యుఫాక్చరింగ్ కం. లి.,

మేనేజింగ్ ఏజంట్సు: **బిర్లా బ్రదర్స్ లిమిటెడ్.**

8, రాయల్ ఎక్స్ఛేంజ్ ప్లేస్, కలకత్తా.

డిస్ట్రిబ్యూటర్లు:

మద్రాసు నిటీ.—వి. ఎం. రత్నమ్, 88, నైనియప్పనాయక్ వీధి. మద్రాసు 3
విశాఖపట్టణము, గోదావరి, గంజాం జిల్లాలు —శ్రీపాద రామయ్య, కాకినాడ.
మద్రాసురాష్ట్రంలో మిగతాభాగము.-మోదరన్ ట్రేడ్ ప్రమోటర్సు, గాంధినగర్, విజయవాడ.
నిజామ్రాబాద్ (దక్కన్):—పెనిన్సులర్ ప్రాడ్యూస్ కంపెనీ.
ఆంధ్రా యిన్స్యూరెన్సు బిల్డింగు, కింగ్స్వే.

పరిణామశూలలకు

GASTRIC AND DUODENAL ULCERS

దివ్యౌషధము

యీ వ్యాధి ఆహారము జీర్ణము అగునప్పుడు ఏర్పడును. కడుపునొప్పులు ఎన్ని సంవత్సరములనుంచి యుండినను, ఎంతసేపు పుష్పసేవించియుండినను, ఏ వయస్సులో యుండినను క్యారంటీగా 100కి నూరు శేషులు బాగుచేయబడును 15 రోజులకు పరిపడు ఔషధం రు. 20-0-0 లు. రు. 5 లు అడ్వాన్సుగా పంపవలెను. అనేక వేలమందికి బాగుచేసియున్నాము.

డాక్టరు పి. సుబ్రహ్మణ్యం, లక్ష్మీపురం, నెల్లూరు.
(పరిణామశూలలకు స్పెషలిస్టు)

ఇదిగో

అందరికీ

మధురమైన వార్త

యం. ఎ. పి. ఇండస్ట్రీస్

ప్రొప్రయిటరు: యస్. ఆర్. వై. శివరామప్రసాద్ బహదూర్
చల్లపల్లి రాజా

(సిటీలో కాఫెక్షనరీ లిమిటెడ్‌యొక్క లెస్సీస్)
363/364, తిరువత్తియూర్ హైరోడ్డు,
మద్రాసు 21.

టెలిఫోన్. 55179 టెలిగ్రాంలు. "MAPINDUS

ఉత్తమ తరగతి కన్ఫెక్షనరీ స్టాకులు
రవాణాకు సిద్ధంగా ఉన్నవి

కె. యస్. కృష్ణస్వామి అయ్యంగార్
జనరల్ మానేజరు.

10 సంవత్సరములలో ఉత్పత్తి మూడురెట్లు అధికమయినను, ఇంకా చాలా తక్కువగా సప్లై చేయబడుచున్నవి.



అస్‌బెస్టాస్ సిమెంట్ లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు.

భారతదేశం పక్షపాత విధానాన్ని అనుసరిస్తున్నదట

పాకిస్థాన్ వాణిజ్యమంత్రి నిందారోపణ

కరాచీ, అక్టోబరు 10: 'భారతప్రభుత్వం పాకిస్థాన్‌పట్ల అన్యాయ విధానాన్ని-పక్షపాతాన్ని వహించి ప్రవర్తించుచున్నది,' అని నిందారోపణచేస్తూ పాకిస్థాన్ వాణిజ్యమంత్రి ఫజ్‌ఉల్ రహ్మాన్ కడచిన రాత్రి ఒక ప్రకటన జేశారు:

'మా రూపాయి మూలకం విలువ తగ్గించకూడదని మేము నిర్ణయించుకున్నాం. దీనికి భారతప్రభుత్వం యిష్టపడక పోవడంతో, రెండుదేశాలకూ మధ్యను నడవవలసిన వ్యవహారమంతా యెక్కడి దక్కడ సంభ్రమించిపోయింది.

'మాతో యేవిధమైన సంప్రదింపులూ కూడా లేకుండా, భారతదేశం ముడిజనుము ధరలను బలవంతంగా తగ్గించివేయటానికి పూనుకున్నది. ఇది గనుక కొనసాగితే, స్టెర్లింగ్ ప్రాంతాల డాలర్ సంపాదన చాలా దెబ్బతింటుంది.

'ఉభయ అధినివేశాల మధ్యనూ వ్యాపార సంబంధాలు పెరగటం భారతదేశానికి లాభంగాని, కుంచితధరుచుకోవటం వల్ల ప్రయోజనం వుండదు. ఈవిషయాన్ని భారతప్రభుత్వం గుర్తించవలసి వుంటుంది. అన్నారు.

కడచినరాత్రి రహ్మాన్ పాకిస్థాన్ నుతన వాణిజ్య విధానాన్ని వివరించారు. దీలో, పొడుగుపింజగల ప్రత్తివిషయంలో ఇతరుల తగ్గించిన మూడవవంతు మినహా, ఎగుమతి దిగుమతి సుంకాలవిషయంలో, యెత్తిమూపదగిన ప్రత్తి విషయాలేమీ లేవు.

రూపాయివిలువను తగ్గించకూడదనే నిర్ణయంచేసిన అనంతరం పాకిస్థాన్, లైసెన్సులేకుండా స్వేచ్ఛావ్యాపారాన్ని సాగించుకుంటే పద్దతినిరద్దుచేశింది ఇప్పుడు కొద్దిమార్పులతో ఈ విధానాన్ని తిరిగి అమలుజరుపుతున్నారు.

కొన్ని అవసరపదార్థాలకు, లైసెన్సు లేకుండా వర్తకంజరుపుకోవటానికి 1950 జూన్ వరకూ అనుమతిస్తారు. ఆ వస్తువులేంటే: యంత్రాలు, మందులు, కొన్ని రసాయనిక పదార్థములు, లోహాలూ, ముడిలోహాలు, ఖనిజతైలాలు, కోక్, పాలపదార్థములు, అద్దకం రంగులు, తోళ్ళు వైద్య ఉపకరణాలకి పనికివచ్చేసరుకులు, లాంతరులు, కాగితపుకుళ్లు.

రక్షక అన్నిదిగుమతులకూ కోటాల పద్ధతిని లైసెన్సులుండాలి. ఈ కోటాలను ప్రభుత్వం త్వరలో ప్రకటించుకుంటి.

'ప్రస్తుతం జనముమీదవున్న ఎగుమతి సుంకం యథాతథంగా వుంటుంది ఎగుమతి సుంకాలు తగ్గించే ఆలోచనేమీ లేదు. రకరకాల చలామణీలు పెంపొందేపనేమీ కనిపించేటట్టు లేదు. పాకిస్థాన్ రూపాయిలేప్పటికీ బాగానే వున్నాని దీన్ని గుర్తించండి.

'ఈ చెలామణీ విషయం స్థాయికి వచ్చేవరకూ జరుగు పంచేటి రైతులు, సరకు సంపుకునకు అనుకూల నిల్వచేసుకోవాలని సలహా యిస్తున్నాను. తమ సరుకులకు సరియైన ధరలు కాబట్టి పెట్టడానికి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నించుకుంటి.

'జనుము కలకత్తాద్వారా చిట్టగాంగకు పంపి, చిట్టగాంగ కర్షక్రా అమ్ముకుంటాం. అంతర్జాతీయ వ్యాయ ధర్మాలననుసరించి భారతదేశానికి ఈ విధమైన సహకార సౌకర్యములను కలుగజేసి తీరవలసిన బాధ్యతవున్నది. భారతదేశం ఇందుకు అభ్యంతరం చెప్పకుండనికూడా నేనను కోటం లేదు' అన్నారు.

అష్టావధాన ప్రదర్శనము

ఏలూరు, అక్టోబరు 9. స్థానిక సంస్కృత పాఠశాలలో అధ్యాపకులుగా పని చేయుచున్న శ్రీ మాన్ కొంపిశెట్ల శిష్టర్ శ్రీనివాసాచార్యులుగారు, నిన్న సాయంకాలంపై పాఠశాలావరణంలో, ఏలూరు సాహిత్యమండలి వారిచే ఎర్పాటు చేయబడిన పౌర సభయందు, సంస్కృత భాషలో 'అష్టావధానము' అతి విజయవంతముగా యొనర్చిరి సభను మంచా వర్షుల శేషారామ శాస్త్రిగారు వహించిరి. సభకు పలువురు కవులు, పండితులు, భాషా వేత్తలు హాజరైరి.

శ్రీ ఆచార్యులవారు అవధాన క్రమములో, వర్ణన (వర్షర్తు వర్ణన కృష్ణవరదల వర్ణన) దత్తపది, నిషిద్ధాక్షరి, సమస్యా పూరణ, ఆశాళ పురాణము, వ్యస్తాక్షరి, ఘంటాగణనము ఆ ప్రస్తుత ప్రశంసయుమనీ ఎనిమిది కష్టతర విషయములను, సమర్థతతో నిర్వహించిరి. "సీతాం, చంద్రుడుగాంచుచుంట, మదనజ్వాలాకులాం ధర్మజః" అను సమస్యలు శ్రీ ఆచార్యులవారు పూరించిన విధమునూ, నిషిద్ధాక్షరి పూర్తి చేసినదియు, వ్యస్తాక్షరి సరిగా చెప్పగల్గుటయు సభికుల నాశ్చర్యచకితుల జేసినది. అనంతరము, మచ్చామూర్యారావు నాయుడు, గరికపాటి మల్లావధాని సామవేదం జానకి రామశర్మగార్లు ఆచార్యుల వారి నభినందిస్తూ ప్రసంగించిరి.

మడకశిరా తాలూకా కాంగ్రెస్ సమావేశము

హిందూపురం, అక్టోబరు 9: మడకశిరా తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం సి. ఎ. ఆనందకృష్ణయ్యగారి అధ్యక్షతను గతవారంలో జరిగింది మడకశిరాలో బియ్యం లోటు, మడకశిరా తాలూకాను ఫీర్కా అభివృద్ధి ప్రణాళికలో చేర్చువిషయం, మున్నగునవి చర్చింపబడినవి. ప్రభుత్వం వెంటనే బియ్యం కోటాలను తాలూకాకు రవాణా చేయవలెనని కోరుతూ ఒక తీర్మానమును జేశారు మడకశిరా తాలూకా అన్ని విషయములలోను చాల వెనుకబడియున్నది. కావున దాని అభివృద్ధిచేయుటకు గాను, ఫీర్కా అభివృద్ధి ప్రణాళికను ఈ తాలూకాలో ప్రవేశపెట్టవలెను. ఈ తాలూకాలో కొన్ని ప్రదేశములు ట్రాక్టరు వుపయోగమునకు అనువుగ నున్నవి. కావున తాలూకా వ్యవసాయ ఆఫీసులో ఒక ట్రాక్టరు వుంచవలెనని జిల్లా వ్యవసాయాధికారిని కోరుతూ ఒకతీర్మానం చేశారు. తాలూకాలోని ఎక్కువ గ్రామాలలో హరిజనులకు నీటిరసతిగాని ఇండ్లవసతులుగాని లేవని కొన్ని అర్జీలు పంపుకొన్నను కార్మిక శాఖవారు సత్వర చర్యగైకొనక యున్నారనీ, కాబట్టి ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్యగైకొని హరిజనులకు కావలసిన సౌకర్యములు త్వరలో ఏర్పాటుచేయవలసినదనీ కోరారు. స్వ. వి.

చికాకోల్‌లో ప్రభుత్వ కళాశాల

చికాకోల్, అక్టోబరు 8:—స్థానిక పురమందిర క్లబ్బు సర్వసభ్యుల సమావేశం ఢా॥ పుల్లెల వెంకట్రాది గారి అధ్యక్షతన మొన్న బుధవారంనాడు జరిగినప్పుడు పురమందిరమును ప్రభుత్వ కళాశాల నిమిత్తం 5 సంవత్సరాలు అద్దె లేకుండా ఇవ్వటానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. స్వ. వి.

పాతపట్నం తాలూకా ఇనాం రైతు మహాసభ

చికాకోల్, అక్టోబరు 9: పాతపట్నంతాలూకా యినాంరైతు మహాసభ ఆంధ్రరాష్ట్ర ఇనాంరైతు సంఘ కార్యదర్శి లుకలాపు లక్ష్మణదాసుగారి అధ్యక్షతను సోమవారంనాడు జరిగినది సభను ఉ॥ వి॥ జిల్లాకాంగ్రెసు కార్యదర్శి త్రిపురాన రాఘవదాసుగారు ప్రారంభించిరి శోయిన అప్పలస్వామి మరి కొందరు యినాంరైతుల యిబ్బందులగూర్చి యుపన్యసించిరి.

ఇనాంరైతులు తమ కడివరం హక్కునుపరించి యీసెల 10 తేదిని మద్రాసు నందు రెవిన్యూబోర్డు ఆఫీసువద్దకువచ్చి చెప్పకొనవలె వన్న ప్రభుత్వప్రకటన రైతులకు ఆశాభంగము కలిగించినదనియు, యీ తాలూకాతరపున యల్. యల్. దాసు త్రిపురాఘవదాసు, కప్పగంటుల సుబ్బారావుగార్లు 10 తేదీని ప్రతినిధులుగ పంపుటకును మహాసభ తీర్మానించెను. (స్వ. వి.)

రాష్ట్ర వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గం

హరినరోత్తమరావుగారి అధ్యక్షతను సమావేశం

పటమటలంక, అక్టోబరు 9: ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ పనిముట్ల ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గ సమావేశం గాడి పర్ల హరినరోత్తమరావుగారి అధ్యక్షతన గత సోమవారంనాడు యిక్కడ జరిగింది. ప్రతి జిల్లాలోను జిల్లా సంఘములు నిర్మాణ, అమలులోకి వచ్చేవరకు కార్యక్రమములు జరిపించుటకు ఆయా జిల్లాలకు యీ కిందివారిని జిల్లా ఆర్గనైజర్లుగా నియమించటమైనది. గుంటూరు ఏలేశ్వరం నాగయ్యలు, కృష్ణ దర్శి లక్ష్మీనారాయణ, తూర్పు గోదావరి కర్రి నాగభూషణం, పశ్చిమ గోదావరి పలబాటి సూర్యప్రకాశరావు, కర్నూలు ఎం. సి పుల్లయ్యగారి

పొన్నూరు ఫీర్కా తోళ్లవర్తకుల సమావేశం

పొన్నూరు, అక్టోబరు 9: ఆ ఫీర్కాలోని తోళ్ళవర్తకులు, తోలు ఉన్నవారు సుమారు నలుగురు గారి పంకట సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశం జరిపారు. అభివృద్ధి శాఖోద్యోగులు సంకల్పు, జానారావుగార్లు హాజరయ్యారు ఒక సహకార సంఘాన్ని స్థాపించుతో పలసినదిగాను, జానిపల్ కలుగు ఉపకరణాలను విడిపిస్తూను, అభివృద్ధి శాఖోద్యోగులు ప్రసంగించారు తిరుగుతి అభివృద్ధి కొరకు ఒక సహకార సంఘాన్ని స్థాపించుటకు తీర్మానించారు.

మద్రాసు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి

ఆర్థికమంత్రి వివరణ

బళ్లారి, అక్టోబరు 9: కేంద్రప్రభుత్వము వారినుండి కోరిన రూ. 10 కోట్ల ఋణములో యీ సంవత్సరము ఇచ్చెదమన్న రూ. 6 కోట్లను ఇయ్యజాలమని కేంద్రము తెలిపెను గాన, మద్రాసు ప్రభుత్వపు ప్రణాళికలు, తయారైనవి, యిప్పుడు నిర్వహింప బడజాలవనియూ, రెండు సంవత్సరములవరకు ప్రభుత్వపు ఖర్చులను తగ్గించుకొనవలసిన అవశ్యమేర్పడినదనియు, మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు, నిన్న ఇచ్చట జరిగిన పౌరసభలో ప్రకటించిరి.

మంత్రిగారు నిన్న మద్రాసునుండి రైలులో వచ్చిరి. రాయదుర్గము రైతుల రాయబారమును జి. నాగభూషణంగారు తెరింగించుచు, తక్కవి ఋణములు, బావులగ్రాంటులు, నూనె, మున్నగునవి తాలూకాకు విరివిగా ఇచ్చి, అహోరాత్రి ఇసుమడింప చెయ్యవలెనని, బస్సు స్వంతదార్ల రాయబారవర్గము వారికి సాయకత్వము వహించిన యం. రామన్నగారు తమకున్న ఇక్కట్లను వివరిస్తూ బస్సు ప్రయాణీకులలో మొదటి తరగతివారికి మైలుకు 9 దమ్మిడీల చొ॥, మొదటి 20 మైళ్ల ప్రయాణానికి మైలుకు 8 దమ్మిడీల చొ॥ చార్జీలను పెంచుట, పది సంవత్సరములపాటు పాతబైనబస్సు జారీలను తొలగించుట అను సూచనలు నివేదించిరి. కొందరు ప్రముఖులు బళ్లారి పౌరుల తరపున రాయబారము వెళ్లి ఇక్కడ ప్రభుత్వ కాలేజీ 1950 నుండి పెట్టవలెనని కోరగా గోపాల రెడ్డి గారు తెలుగు జిల్లాలలో ఇప్పుడు తమిళ ప్రాంతము కంటె ఎక్కువ ప్రభుత్వ కళాశాల లున్నవనియు, ఇక ముందు కొత్త ఫాటికి ప్రభుత్వము పూనుకొనరనియు, ఆంధ్ర విశ్వవిద్యాలయము వారు వర్సాపురంలో రూ లక్ష నిధితో స్థాపించిన కాలేజీకి మూడా మంజూరు నిచ్చి యుండగా, మద్రాసు విశ్వవిద్యాలయము వారి విధానము కతినముగా నున్నదనియు, రాజకీయ కారణములచేత ఇచ్చెలెనుగ ప్రాంతమైనను, మద్రాసు విశ్వవిద్యాలయము క్రింద వున్నదనియు, ప్రజలే కాలేజీలను స్థాపించుటకు ముందుకు వచ్చిన, వలయు సహాయము నిచ్చుటకు ప్రభుత్వము సిద్ధమనియు తెలిపిరి. బళ్లారి వాణిజ్య మండలి అధ్యక్షులు టి. జి. సత్యనారాయణ గారు బళ్లారిలో తమ రూ. 50,000 చేసే ధనమును, రోళ్ళమును గా 50,000 లను, తమ తండ్రి పేరిట కాలేజీ పెట్టిన విశాఖపట్నానికి నూచించిరి. బళ్లారి ప్రముఖులందరూ కలసి సమావేశం జరిపి, దానికి విద్యామంత్రిని, తన్ను పిలిపింపవలసిన గోపాలరెడ్డి గారు సలహానిచ్చిరి.

పిమ్మట హిందీ మహా విద్యాలయమును గోపాల రెడ్డిగారు సందర్శించగా, ప్రిన్సిపాల్ టి. బి. కేశవరావు గారు తమకెక్కువ గ్రాంటు కావలెనని కోరిరి.

పౌరసన్మానం

స్థానిక పురపాల కొన్నతపాఠశాల ఆవరణలో పౌరసభలో పురపాలకసంఘము వారి సన్మానపత్రమును అధ్యక్షులు, ముండ్లూరి గంగప్పగారు చదివి సమర్పించిరి. గోపాలరెడ్డిగారు సమాధాన మొసంగుచు మద్యపాన నిషేధము వలన రూ 17 కోట్లు పోయినదిపోగా, యీకార్య క్రమమును అమలు జరుపుటకే మీదుమిక్కిలి రూ. 80 లక్షలు ఖర్చు పెరిగినదని చెప్పిరి. వైనా, మలయా ప్రాంతములలోవలె కమ్యూనిస్టు తొందరలు రాకుండా, శాంతి భద్రతల సంరక్షణక్రింద ఖర్చు, నిరుడు, పోలీసు శాఖకే రూ. 7 కోట్లయ్యెను. వైశ్య ఖర్చు 1941 లో జానికంటె నాల్గింతలు పెరిగెను, ప్రత్తపన్నుల వలన ఆదాయము ఒక కోటిమాత్రమే! స్వాతంత్ర్యము వచ్చిన వెంటనే, ప్రజానుకూల్యములొక్కసారిగా ప్రాప్తించవలెనెడి ఆందోళన అందరికీ కలిగినది. స్వాతంత్ర్య కేళములో కన్నింటికి పెనుకపడినది మనది. ఇంకా రెండు దశాబ్దములుపోయినా మన అభ్యుదయ కార్యక్రమము సాగునో, లేదో, తెలియుట లేదు. పన్నుల నిచ్చుటకనే కాక ప్రజలకంక కనవడదు. నీటివసతి స్కీములకై రూ 520 లక్షలు మంజూరుచేయబడెను కాని ఇంజనీర్లు, సామగ్రి లోపములు మిక్కుటము. ఇంగ్లండులో ఏడు గురు కి లో ఒక్కడు మాత్రము విశ్వవిద్యాలయములకు వెళ్లుచుండగా, ఇక్కడ, ప్రతి ముగ్గురిలో ఒక్కడు, పేరు గత్యంతరములేక, కాలేజీలకు ప్రాకులాడుచున్నాడు.

బళ్లారిలో కళాశాలపై ప్రస్తావించుచు, అరవజిల్లాలలో యితరరూపముగా వ్యయము మెక్కువుండిన గుండవచ్చునుగాని, విద్య విషయంలో, తక్కువనిరి. తెలుగు జిల్లాలో రెండు వైద్య కళాశాలలుండగా, అరవదేశంలో ఒక్కటేలేదు, మధిరలో వున్నది ఎత్తివేయబడెను. రాజమండ్రిలో ట్రైనింగు కాలేజీ వున్నది; తమ్మినాడులో లేదు. ఆంధ్రలో 4 కాలేజీలున్నవి—రాజమండ్రి, గుంటూరు, కడప, అనంతపురం. అరవలు దీనికి కారణం తను తెలుగు మంత్రి అవటమేనని అనుచున్నారు. తమిళనాడులో ఉత్తర ఆర్కాటు, సేలం జిల్లాలుమాత్రం కొరత జిల్లాలు; ఆంధ్రదేశంలో కొరత జిల్లాలు ఆరు—చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, కడప, కర్నూలు, బళ్లారి.

ఒకరు: "బళ్లారి తెలుగుకాదు"

మంత్రిగారు తాము తెలుగువారి పరంగా ప్రచారానికి రాలేదనియు, అట్లయినచో బళ్లారిని తమిళేతర జిల్లాఅని అంగుమనియు అనిరి.

ఇంకొకరు: "నిర్ణయము నకు వచ్చువరకు, బళ్లారిని తెలుగుజిల్లా అనవచ్చును."

విజ్ఞాన పరిషత్తు వార్షికోత్సవం

భారతదేశ వైజ్ఞానిక సంప్రదాయముల నాకళనముగా చెసికొని, సర్వజన సౌహార్దమునను మడించి, నూతన భారత నిర్మాణమున కెలరూ కృతకృత్యులు కావలెనని, రాష్ట్ర ఆర్థికమంత్రి గోపాలరెడ్డిగారు, నిన్నరాత్రి ఇచ్చట జరిగిన విజ్ఞాన పరిషత్తు ద్వితీయ వార్షికోత్సవసభలో ఉద్ఘాటించిరి. కరూరు నరసింహశాస్త్రిగారు, కార్యదర్శి, నివేదిక సమర్పించిరి.

జిల్లా కాంగ్రెస సభ్యత్వుడు, కేతూరి సుబ్రహ్మణ్యంగారు భారత వైజ్ఞానిక సంపత్తి చరిత్రను, ఉపనిషత్తుల యుగారంభమునుండి, గాంధీ కాలమువరకు వివరించి, పూర్వ వైజ్ఞానిక సంప్రదాయము లాటపట్టుగా, ఆధునిక అభివృద్ధికి ప్రయత్నించవలసిన అగత్యమును నిరూపించిరి. అణుబాంబును ప్రయోగించి, పశ్చిమ కనుమలను మట్టమొనరించినచో, దక్కను పీఠభూములలో, జానపదెక్కువ వచ్చునని విధ్వంసమునకు పరిశోధన అపయోగపడరాదనిరి.

పిమ్మట గోపాలరెడ్డిగా రుపన్యసించుచు, బళ్లారికి పూర్వము విజ్ఞానకారకులైన శ్రీ॥ శే॥ రాఘవాచారి, దర్శనరం రామకృష్ణమూర్తార్యులు, తారాశాధుగారలను సంస్మరించిరి. దేశములో చీలిక లేర్పడుట శోచనీయమనుచు, పర్వతతులు వారూ, లీడరపాదలు, అభివృద్ధిపాంచవలెనని కూర్చర్యను, ఓర్వలేమిని నిరసించుచు, పొరుగువాని ఆశయములను పాడుధూతితో తిలకించెడి దృక్పథము వలదరచుకొనవలెనని కళ, గిత్రలేఖనం, సంగీతం, పాడులకు అందవలెను. అనగా, ప్రజా స్వాస్థ్యమువగా హీనపరచుటకాదు! విశ్రాంతిలేనిదే, కళాభివృద్ధి, విజ్ఞానాభివృద్ధి కాదనియూ, కావున మన విశ్రాంతిని ఉపయోగించుకొనుటెట్లా అని శేర్పుతో నిర్ణయింపవలసనని యూ చెప్పుచు, ముగించిరి.

సాయంత్రరాత్రి రాఘవ స్మారకసంఘము వారి "వ్యూహన్నల" నాటక ప్రదర్శనమునకు గోపాలరెడ్డిగా రధ్యక్షతవహించుచు, నాటకకళ పునరుద్ధరణ సంఘమువారి నిజాయితీ, కళోద్ధరణకు పూనుకొనెదనియు, రాఘవ స్మారకమునకు వలయు సహాయ మిస్తునని యూ తెలిపిరి. (స్వ. వి.)

D.27

ప్రకటన

కొత్త సీజనుకు నూతన వస్త్రములు

మీకు, వర్షాకాలపు నూతన వస్త్రములకు, ముందుగా క్రొత్త ధారివాల్ డిజైనులు చూడండి. ఇవుడు వెనుకటి వాటికన్న మిక్కిలి శ్రేష్ఠమైన, అంతా వున్నితో తయారైనట్లు హామీ కలవి. పూర్తి వెడల్పు కలిగినవి.

క్రొత్త రకాలలో ముందుగా ఎన్నుకొనుటకు త్వరగా కొనండి. ఇవి ఎల్లచోట్ల పెద్ద బట్టల వర్తకులవద్ద లభిస్తాయి.

వర్‌స్టెడ్స్ - ఫ్లానెల్స్ - ట్వీడ్స్, రగ్గులు - లోహిస్ - బ్లాంకెట్స్ ఆర్టిక్ బూతాలు !- కైగ్రా.

తయారుచేసినది
దిన్యూ ఎగర్టన్ వుల్లెన్ మిల్సు
ధారివాల్, పంజాబ్. ఇండియా

కైలాసకొండ మూలిక (రిజిస్టర్డు)

దీనిని 5-11-49 తేదీ పౌర్ణమినాడు ఒక మోతాదు తీసుకుంటే ఉబ్బసం పూర్తిగా నయమగును తాబులు యింగ్లీషులోగాని హిందీలో గాని వ్రాయవలెను. వివరములకు
Brahmachari G Das, Sri Sidh Brahmacharya Sewa Ashram P.O. Chitrakot U P

చిత్రకోట ఉబ్బసం మందు (రిజిస్టర్డు)

దీనిని 5-11-49 తేదీ పౌర్ణమినాడు వాడితే ఒకమోతాదుతో ఉబ్బసం పూర్తిగా నయమవుతుంది. తాబులు యింగ్లీషులో వ్రాయవలెను.
Shri Mahatma Yogi Baba Ayurvedic Buti Bhandar, Chitrakot U P.

భువనేశ్వర్

పూరీ, కటక్ పోవటానికి

ఎయిర్‌వేస్ (ఇండియా) లిమిటెడ్.

లోకల్ ఆఫీసు: కన్నెమెర అనెక్సు, మద్రాసు.
2, మహాత్మాగాంధీ రోడ్డు, బెంగుళూరు.

కుటుంబ ప్రయాణాలకు, భారీ ప్రమాణం సరుకుల రవాణాలకు తగ్గింపు రేట్లు

"యాన్మార్" హారిజాంటల్



డబుల్ ఫ్లైవీలు, స్లోస్పీడు కోల్డు స్టార్టు క్రూడ్ ఆయిలు ఇంజన్లు

—తెలియకి—

3, 4 మరియు 6 B H P ఇంజనులు రెడి స్టాపునుంచి. 10, 16 మరియు 20 B. H. P ఇంజనులు. రవాణాబడియున్న షిప్‌మెంటులో నుంచి కొద్దిరోజులలో యివ్వగలము.

స్పేరు పార్టులుగూడ సప్లయి చేయబడును.

ఆంధ్రజిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు.

అద్దేపల్లి లిమిటెడ్

23, ఎర్రబాలు చెట్టి వీధి,
పోస్టుబాక్సు నెం 1753 మద్రాసు.
తంతి ఎడ్రసు. 'Satsadan' Madras.

"అమృత్" చెరుకు-గానుగలు



పవరుతో నడుపబడు "అమృత్" చెరకు గానుగలు బెల్జియం షాఫ్టింగుల మీద పోతపోసిన మూడు పాలిష్ స్పెషల్ స్టెమ్-స్టీలు రోలర్లతో ఫిట్టింగు చేయబడినవి అందువలన మిగతా యితరరకముల ప్రష్టర్లకన్న ఎక్కువ రసమును చెరకునుంచి తీయవచ్చును

రైతులకు, బెల్లము తయారు చేయువారికి కామధేనువు

కావలసినవారు వెంటనే క్రింద ఎడ్రసుకు వ్రాయండి

ఇంటర్ నేషనల్ ట్రేడింగు అండ్ ఇంజనీరింగు కంపెనీ లిమిటెడ్

23, ఎర్రబాలుచెట్టి వీధి,
పోస్టుబాక్సు నెం 1752, మద్రాసు.
తంతి ఎడ్రసు 'Intrecold' Madras

షోబుల్లా ఖాన్ హత్య కేసు

అప్రూవర్ క్రాసుపరీక్ష

షోబుల్లా నెప్పుడూ చూడ లేదని అసీర్ సాక్ష్యం

సికందరాబాదు, అక్టోబరు 12.షోబుల్లా హత్యకేసును విచారణచేస్తున్న ప్రత్యేక న్యాయస్థానం జె ఎ పింటో అధ్యక్షతన నేడు సమావేశమైనప్పుడు డిఫెన్సు న్యాయవాదులు అప్రూవర్ కాదర్ మొహుద్దీన్ అసీర్‌ను క్రాసు పరీక్ష చేశారు ఇతడీ కేసులో ముఖ్యసాక్షి.

ఈ యేడు, నిరుడుకూడా ఇస్మాయ్ బజార్‌లోని మసీదుకు రంజాన్ ప్రార్థనల కోసం హాజరయ్యానని, ఈ మసీదు లేన యింటికి దగ్గరగా వుండటంచేత దానికే వెళ్ళేవుంటాని, చప్పల్ బజార్ మసీదుకు వెళ్లలేదనీ అసీర్ చెప్పాడు. అతడుచప్పల్ బజారు మసీదుకు రెండుమూడు సార్లకంటె ఎక్కువగా వెళ్లలేదు. దానిలో 7, 8 వందల మంది జనం పడతారు. అపుడు విద్యార్థిదశలో షోబుల్లా ఖాన్‌ను ఎరుగడు హత్యికపూర్వం రెండేళ్లినుంచి మాత్రమే షోబుల్లా నతడెరుగును. అతనిని కలుసుకొనుటకు సాక్షి ఎప్పుడూ ప్రయత్నించలేదు కలుసుకోలేదు కూడాను ఒకటి రెండు సార్లు మాత్రమే ఆరోజుల్లో "ఇమ్రోజ్" కార్యాలయాన్ని సాక్షి చూశాడు.

కాశీరంజ్వ ఇంటిలో అతనికి పిస్టలు ఇవ్వబడిన సంగతినిగూర్చి డిఫెన్సువారు ప్రశ్నించగా సాక్షి ఇలా చెప్పాడు రజాకార్ నాయకునితో బాటు మాజీ ప్రధాన ఇంజనీర్ ఖ్వాజా అజీముద్దీన్ కూడా అక్కడ వున్నాడు ఆయన చేతిలో స్టెన్ తుపాకీ వున్నది కొంతసేపటికి అజీముద్దీన్ ఒక వాగన్‌లో వెళ్లిపోయాడు ఆజీ గదిలో సాక్షికి సజద్ హుస్సేన్ తుపాకీ యివ్వబడింది అక్కడే సజద్ హుస్సేన్‌కు వజీర్ మహమ్మద్ ఖాను పిస్టలు యివ్వబడింది సజద్ హుస్సేన్ రజ్వీకి అంగరక్షకుడు, వజీర్ మహమ్మద్ ఖాన్ రజ్వీకి స్వంతకార్యదర్శి.

తరువాత సాక్షి తుపాకీ మొదలైన ఆయుధాలనుగూర్చి వినకు తెలిసిన కొన్ని సంగతులను చెప్పాడు

కుతుబ్‌గూడా ఫుజ్లన్‌కు కార్యదర్శి అయిన అబ్దుల్ అజీజ్ హష్మీనిగూర్చి ప్రశ్నించగా, కచిగుడా రైల్వేస్టేషనుకు వెనుకవైపున హష్మీ ఇల్లు వున్నదనీ, తాను అరెస్టులోవుండగా మాత్రమే హష్మీ హైదరాబాదునుంచి తప్పించుకొని పోయినట్టు తాను విన్నాననీ, సాక్షి చెప్పాడు

క్రాసుపరీక్షకు సమాధానం చెబుతూ సాక్షి యింకా యిల్లా చెప్పాడు హష్మీని అతడు రెండు రెండున్నర ఏళ్ళనుంచి ఎరుగును హష్మీ దాదాపు ప్రతిరోజు అసీర్ ఇంటికి వచ్చేవాడు. అసీర్ బావ సజద్ అలీ రెండు మూడుసార్లు అసీర్, హష్మీలు మాట్లాడుకుంటుండగా చూడటం తటస్థించింది. సాధారణంగా వారిద్దరూ సాయంత్రం 7 తరువాత సంభాషణలు మొదలు పెట్టేవారు.

షోబుల్లా హత్య జరిగేవరకు, సజద్ అలీ అసీర్ ఇంట్లోనే వుండేవాడు కుటుంబపు ఖర్చులను ఇంట్లోనివారంతా తమతమ సంపాదనలనుబట్టి భరిస్తూవుండేవారు. అయితే కుటుంబబాధ్యత అంతా అసీర్ పైనే వుండేది.

షోబుల్లా హత్య జరిగిన మరుసటి ఉదయం అసీర్ యింటికి వచ్చిన 30,40 మంది రజాకార్లలో అబ్దుల్ మునీంఖాన్ కూడా ఉన్నాడు. ఆ రజాకార్లు యాద్జానీ సోదరులు అరెస్టు అయినటుగా అసీర్‌తో చెప్పారు ఆ సమయంలో అసీర్, సజద్ అలీ తమతమ గదుల్లోకూర్చుని ప్రాతఃభోజనం చేస్తున్నారు వారిద్దరూ బయటికి వచ్చి రజాకార్లను శాంతపరిచారు తరువాత అసీర్ తనబావ సజద్‌అలీకి కత్తి యిచ్చి పైకిలుమీద వజీర్ మహ్మద్ ఖాన్ యింటికి పంపించాడు.

మంగళవారపు విచారణ

మధ్యాహ్న ఫలహారావతరం కోర్టు వారు తిరిగి సమావేశమైనప్పుడు ఎహమ్మద్ ఇస్మాయిల్‌ఖాన్ క్రాసుపరీక్షకు సమాధానాలు చెబుతూ, ఉస్మానియా ఆస్పత్రిలో 1948 ఆగస్టు 27న జరిగిన సమావేశంలో తాను ప్రతి ఒక్కరినీ జాగ్రత్తగా పరీక్షించి చూశానని, వారిలో షోబుల్లాను, తన్ను పట్టించిన మనుషులు లేరని గ్రహించానని, అన్నాడు ఆ తరువాత ప్రదర్శనశాలలోన్న వారందరి సంతకములను మార్చివేసి తీసుకున్నారని కూడా అతడు తెలిపాడు

హత్య జరిగిన రోజు సాయంత్రం ఇస్మయిల్‌ఖాన్ ఇంకా యిల్లా చెప్పాడు మునీంఖాన్ భుజంమీద ఒక కత్తి వేలాడుతున్నది. అది తాడు వ్రేలాడ తీయబడినదో, తొలుపటకాపు తగిలించివున్నదో అతడు చూడలేదు దుండగులు షోబుల్లాకు, సాక్షికి వెనుక నుంచే సలాం చేశారు. తరువాతతాన్ని ప్రశ్నలడిగారు అప్పుడు మునీంఖాన్ షోబుల్లాకు కుడివైపున వున్నాడు షోబుల్లాపై రెండు సార్లు పిస్టలు ప్రేల్చబడింది ప్రేలుడు వినిపించగానే సాక్షి అరని ఇంటివైపు పరిగెత్తాడు. ఇంటి తలుపును అతడు తట్టబోయేలోగానే మునీంఖాన్ పరుగెత్తుకు వచ్చి కత్తితో కొట్టాడు,

సాక్షి గుండెయ్యాడ్డా నీతో కలిసి చదువుకున్నాడా అని డిఫెన్సువారు వేసిన ప్రశ్నకు లేదని జవాబిస్తూ, తాను యు పి లో చదువుకున్నానని, హైదరాబాదులో పర్షియన్ నేర్చుకొనటానికై "బిటుల్ - ఉలూం" అనే విద్యాలయంలో చేరానని ఇస్మాయిల్ ఖాన్ అన్నాడు

తరువాత విచారణ రేపటికి వాయిదా వేయబడింది

బీబీనగర్ కేసు

సికందరాబాదు, అక్టోబరు 12 షోబులాఖాన్ హత్యకేసును, బీబీనగర్ కేసును విచారిస్తున్న ప్రత్యేక న్యాయస్థానంవారు బీబీనగర్ సంఘటన ప్రకరణానికి సిద్ధాయిలో కొంతమందిని తీసుకొని బళ్ళపరిలేవన్న ఫిర్యాదు వారి కోర్కెను నేడు తిరస్కరించారు న్యాయస్థానంవారు, ప్రాసిక్యూషన్‌వారు, డిఫెన్సువారు, బీబీనగర్ సంఘటన ప్రకరణాన్ని పరిశీలించుటకు యీ నెల 1న అక్కడకు వెళ్ళవలెనని నిర్ణయించబడియున్నది

భవిష్యద్రాజ్యాంగం క్రింద ప్రభుత్వ నాయకుల జీతాలు

రాజ్యాంగ పరిషత్తు ఆమోదం

న్యూఢిల్లీ అక్టోబరు 12 ఈవేళ, రాజ్యాంగ పరిషత్ సమావేశంలో వివిధ అధికారుల జీతభత్యాలకు సంబంధించిన షెడ్యూలుపైన చర్చ ప్రారంభించుతూ డాక్టర్ అంబేద్కర్ ఇలాప్రసంగించారు'

షెడ్యూలులో సూచించిన జీతాలుచాలా న్యాయసమ్మతంగా వున్నాయ్.

'సుప్రీంకోర్టు ప్రధాన న్యాయాధిపతికి నెలకు రు 5000/—తక్కిన న్యాయాధిపతులకు రు 4000 చొప్పునా యివ్వటానికి నిర్ణయించాం

'ఫెడరల్‌కోర్టు జడ్జీ లెవ్వరైనా సుప్రీంకోర్టులో నియమింపబడినప్పుడు, అట్లాంటి వారిలో, లోగడ 1948 అక్టోబరు 31 లోగా నియమితులైనవారికి మాత్రంవారు పూర్వం పుచ్చుకుంటున్న జీతాలే యిస్తాం. ఎందుచేతనంటే ఆతేదీలోగా నియమితులైన హైకోర్టు, ఫెడరల్‌కోర్టు జడ్జీలకు పూర్వపు జీతాలే యిస్తామని ప్రభుత్వం పూచీపడ్డది.

"ఇతర దేశాల్లో ఇస్తున్న జీతభత్యాలను బట్టిచూస్తే ఇవేమంత పెద్దజీతాలు కావు" అన్నారు.

"ఇండియన్ యూనియన్ అధ్యక్షుని జీతం రు 10,000 లు వుంటుంది దీనిమీద రాబడిపన్ను విధించుతారు పూర్వం గవర్నరుజనరల్ జీతం రు 20,000, వుండేది దాన్ని రాబడిపన్ను తగ్గించి, ఇటీవల 5,500 చేశారు. అంటే రాబడిపన్నులో సహా 14000 అన్నమాట

"అధ్యక్షులు ప్రభుత్వాని కంతకూ మకుటం వంటివారు గనుక అంతకంటే ఎక్కువ జీతం తీసేవారు యెవ్వరూ వుండరు. ఆధ్యక్షునికి యివ్వవలసిన అలవెన్సుల విషయం ముసాయిదా సంఘంవారు యేమీ తేల్చలేదు ప్రస్తుతం గవర్నరు జనరలుకు ఇచ్చే సదుపాయాలే ఇవ్వవచ్చును, అని మాత్రం సూచించారు" అన్నారు

ఈ షెడ్యూలుకు, ముందుకచ్చే పార్లమెంటు, ఆ ధ్యక్షుని జీతాన్నిగాని గవర్నర్ జీతాన్నిగాని పెంచకూడదని రాజ్యాంగచట్టంలో వ్రాయాలని, మహావీర్ త్యాగి ఒక సవరణను ప్రతిపాదించారు. ఈ సవరణను ప్రతిపాదించుతూ ఆయన

'మన ఇండియన్ యూనియన్ అధ్యక్షులు జనకుడూ మొదలైన పూర్వరాజుల వలెనూ, గాంధిజీ ఆదేశాల ననుసరించీ, 'సన్యాసులవలె' వర్తించాలిగాని ఇలా జీతాలు పుచ్చుకోకూడద'న్నారు

'అధ్యక్షులు నిరాడంబర జీవితం గడపాలిగాని, ప్రజా బాహుళ్యంతో సంబంధంలేకుండా, చుట్టూ కొంతమంది తైనాతీలను చేర్చుకొని దర్బారులూ వగైరా యాపటాలో పమంతా పనికిరారు'

మహావీర్ త్యాగి మాట్లాడుతున్నప్పుడు పభికులు పలుసార్లు హర్షధ్వానాలు చేశారు. శివన్‌లాల్ కాజ్జేనా మరొక సవరణను ప్రతిపాదించుతూ 'యూనియన్ అధ్యక్షుని జీతం లాంఛన ప్రాయంగా ఒక రూపాయిమాత్రమే వుండాలన్నారు. త్యాగిగారు చెప్పినమాట చాలా బాగుందన్నారు

'ప్రభుత్వ భవనం. మరమ్మతులకు ఏటేటా 11 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారని వింటే, ఎంతో ఆశ్చర్య మేస్తున్నది' అన్నారు.

ఆర్. కె. సిధ్వా రెండు సవరణలు ప్రతిపాదించారు (1) అధ్యక్షుని జీతం మీద రాబడిపన్ను వున్నదనే విషయం ప్రజలకు తెలిసేలాగా ముసాయిదాలో స్పష్టంగావుండాలనీ, (2) అధ్యక్షునకు సంవత్సరం మొత్తంగా అన్ని అలవెన్సులకూ కలిపి రు 45 000 లు యివ్వాలి గవర్నర్లకు రు 22,000 యివ్వాలి, అనీ సూచించారు.

సిధ్వాత్యాగీ, కాజ్జేనాగార్ల ప్రసంగాలను ఖండించుతూ, 'వీరి అభిప్రాయం ప్రకారం గనక రాజ్యాంగం నడిపితే అధ్యక్షులవారు ప్రభుత్వభవనంలో వుండే ఆస్థానం తప్పి చాపనుడిసెలో వుండాలి సాస్తుంది అన్నారు. గాంధిజీ బ్రతికివుంటే వీరి విచిత్రాభిప్రాయాలకు ఎంత నవ్వేవారో' అన్నారు.

కాత్కాలిక పార్లమెంటు అధ్యక్షుడు ఉపాధ్యక్షులకు ఇప్పటి జీతాలేవుండాలని కాజ్జేనామరో తీర్మానాన్ని ప్రతిపాదించారు

నజీర్ ఉద్దీన్ మహమ్మద్, హైకోర్టు సుప్రీం కోర్టు న్యాయాధిపతులకు ఇప్పటి జీతాలే వుండాలని మరొక సవరణ ప్రతిపాదించారు. తగిన జీతాలివ్వకపోతే బాగా సంపాదించుకునే తెలివిగల న్యాయవాది యెవ్వడూ న్యాధిపతిగా రావటానికి అంగీకరించడు. ప్రివీ కౌన్సిల్ అధికారాలు రద్దు కావటం సుప్రీంకోర్టుకు చాలా పనివుంటుంది 1948 అక్టోబరు ముందు నియమించబడిన వారికీ తరువాతి వారికీ తేడా చూపటంలో నాకేమి అర్థం కనుపించకం లేదు' అన్నారు

సుప్రీంకోర్టు న్యాయాధిపతుల జీతాలలో 2000 తగ్గించాలని బ్రజేశ్వర ప్రసాద్ గారు మరొక తీర్మానాన్ని ప్రతిపాదించారు. డబ్బువల్లగౌరవం పెరుగుతుందనుకోటం హాస్యాస్పదం భారతదేవు ప్రజలు సర్వసంగ పరిత్యాగియైన సన్యాసిని గౌరవించినట్లు కోటీశ్వరుని గౌరవించరు' అన్నారు

హెచ్. వి కామత్ మరి మూడు సవరణలు ప్రతిపాదించారు

సభ్యులు సవరణలన్నిటినీ త్రోసివేసి ముసాయిదా తీర్మానాన్ని యథాతథంగా అంగీకరించారు

రాజ్యాంగ పరిషత్ ప్రస్తుత సమావేశాలముగింపు

'ప్రస్తుత సమావేశాలు ఎప్పటితో ముగింపు జరుగుతవి?' అని కామత్‌గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్. నేనేమీ చెప్పలేను. అది మీమీదనే ఆధారపడివుంది —మీరంటే మీరుగాదనుకోండి సభ్యవారందరి సంగతియునూ

ప్రభుత్వాధీనంలోనున్న పారిశ్రామిక సంస్థలు

నిర్వహణకు డైరెక్టర్ల నియామకం

హైదరాబాద్, అక్టోబరు 11 హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి చెందిన ఎస్ జి తారాపోరే, భద్రావతి ఉక్కు కర్మాగారానికి జనరల్ మానేజరుగా పనిచేసి రిటైరుఅయిన కె ఉమానాథ్‌రావుగార్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్న పారిశ్రామిక సంస్థల నిర్వహణ డైరెక్టర్లుగా హైదరాబాద్ ప్రభుత్వం నియమించింది. హైదరాబాద్ కన్‌స్ట్రక్షన్ కంపెనీచే నిర్వహింపబడుతుండిన సింగరేణి బొగ్గుగనులను సిరిపూర్ కాగితం మిలును, సీరోంచా పిల్కుమిల్లును ప్రభుత్వం స్వాధీనం చేసుకొని యుండెను ఈ డైరెక్టర్లిద్దరూ హైదరాబాద్ ప్రభుత్వ పారిశ్రామిక సహాయనిధి యాజమాన్యాన పనిచేస్తారు.

హైదరాబాద్‌లో వస్త్రంపై ఎక్సైజు సుంకం

హైదరాబాద్, అక్టోబరు 11. రాష్ట్రంలో వస్త్రంపై ఎక్సైజుసుంకం వెయ్యటానికి, దానిని వల్లించ లసిందని నోటీసులు జారీ చేయుటకు సెప్టెంబరు కమిషనరుకు అధికారమిస్తూ హైదరాబాద్ ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

హైద్రాబాద్‌మునిసిపల్ కార్పొరేషన్

ఈ సంవత్సరాంతానికి ఎన్నికలు జరిగే సూచన

సికంద్రాబాద్, అక్టోబరు12 హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషనుకు యీ సంవత్సరాంతానికి వయోజన ఓటింగుపద్ధతిమీద ఎన్నికలు జరుగునని తెలుస్తున్నది. సంస్థానంలోని స్థానిక సంస్థలకు యింతవరకూ ఉన్న నామినేషన్ పద్ధతికి అప్పటితో స్వస్తి చెప్పటం కాగలదు

హైద్రాబాద్ నూతన వత్సరబడ్జెట్

సుమారు 19 లక్షలు లోటువచ్చే సూచన

హైదరాబాద్, అక్టోబరు 11 అక్టోబరు 1 నుండీ ప్రారంభమగు సంవత్సర బడ్జెటుగురించి ఢిల్లీలో సంస్థాన శాఖాధికార్లతో సంప్రదింపులు జరిగిన అనంతరం హైద్రాబాద్ ఆర్థికమంత్రి సి. వి ఎస్ రావుగారు నిన్న హైద్రాబాద్ తిరిగి వచ్చారు

ఈ సంవత్సరం బడ్జెటులో దాదాపు 19 లక్షలు లోటు రాగలదని భావింపబడుతున్నది. మిలిటరీ ప్రభుత్వం యిదివరకే అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి ఉండటంచేత జాతీయనిర్మాణ కార్యక్రమానికి సంబంధించిన పెద్దపెద్ద అంశాల ఆయవ్యయాలను యీ బడ్జెటులో చేర్చటం యుక్తంకాదని అధికారవర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది.

హైద్రాబాద్‌లో మద్యనిషేధం

క్రమేపి ప్రవేశపెట్టటానికి ఆలోచన

సికంద్రాబాద్, అక్టోబర్ 12 సంస్థానంలో క్రమక్రమంగా మద్యనిషేధం ప్రవేశ పెట్టుటనుగురించి హైద్రాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది ఈ సందర్భంలో సమగ్ర ప్రణాళిక నొకదానిని సమర్పించవలసిందని ఎక్సైజు కమిషనరును ఆదేశించటమైనది. ప్రభుత్వంలో మునిసిపల్ ప్రాంతాలలోగల కల్లు దుకాణాలు రద్దు చేయబడుతవని తెలుస్తున్నది.

ఎల్లోరాగుహల సంరక్షణ

ప్రభుత్వ నియమిత సంఘ సిఫార్సులు

హైదరాబాద్, అక్టోబరు 11 ఎల్లోరా గుహల సంరక్షణ, పోషణ విషయంలో తీసుకోదగు చర్యలను సూచించుటకుగాను డా॥ గులాం యాజ్దానీ (అధ్యక్షులు), పద్మాజీ మిర్జా, మహమ్మద్ అహమ్మద్ మిర్జాలతో హైద్రాబాద్ ప్రభుత్వం నియమించిన సంఘంవారు పై విషయంలో తమ సిఫార్సులను వివరిస్తూ ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించారు. వీటిని అమలు జరుపుటకు ప్రథమంలో లక్ష 50 వేల రూపాయలను, తర్వాత 5 సంవత్సరముల పాటు సంవత్సరానికి 75 వేల రూపాయల వంతున మంజూరు చెయ్యవలసిందని వారు ప్రభుత్వాన్ని కోరారు. సంఘ సిఫార్సులలో గుహలను చూడటానికివచ్చు యాత్రికుల విమానాలు దిగుటకు, ఫ్లోరంగా బాదుకు 6 మైళ్లు దూరంలోనున్న చికల్ థానా వద్దనున్న విమానాలుదిగే ప్రదేశాన్ని అభివృద్ధిచేయుట, చికల్ థానా నుండి 23 మైళ్ళ దూరంలోనున్న గుహలకు పోవురోడ్డునుపునర్నిర్మాణంచేయుట, మెట్లుగునవి ఉన్నవి

'వారానికి ఒకపూట పస్తు ఉద్యమం'

సికంద్రాబాద్, అక్టోబరు - 'వారానికి ఒక పూట పస్తు ఉద్యమం' అగ్రనైజరు జగ్ పర్వేష్ చంద్ర నేడు దక్కన్ రేడియోలో ప్రసంగిస్తూ, శుక్రవారంనాడు దేశప్రజలందరు ఒక పూట పస్తుండవలెనని సూచన చెయ్యబడినదనీ, ఎందుచేతనంటే గాంధీజీ ఆరోజున హత్య చెయ్యబడెననీ, ఆరోజున ఒక పూట పస్తుండటంవల్ల గాంధిజీని ఆయన బోధనలను మనం స్మరించిన 'వాళ్ళం కాగలమనీ చెప్పెను ఇంతేగాక వారానికి ఒక పూట పస్తుండాలనేదాన్ని సూచించిన వారు గాంధిజీయేనని కూడ ఆయన అనెను. సంస్థానంలో యీ ఉద్యమశాఖ ఒకటి ఏర్పాటు చేయబడింది

అమెరికాకు బర్మాప్రధాని ప్రయాణం

రంగూన్, అక్టోబరు 12 అధ్యక్షుడు ట్రూమన్ ఆహ్వానంమీద, బర్మా ప్రధాన మంత్రి థాకిన్ నూ అమెరికాకు బయలుచ్చునని తెలియుచున్నది. పండిట్ నెహ్రూ అమెరికాలో ఉండగానే థాకిన్ నూ అమెరికాకు బయలుదేరి వెళ్ళునని అనుకొనుచున్నారు

రూపాయి మారకం రేటు మార్పు: ఇండియా పాకిస్థాన్ల ఆర్థికసమస్యలు

భారతదేశమాజీ ఆర్థికసభ్యుడు సర్ జెరిమీ రెయిజ్మన్ అభిప్రాయం

లండన్, అక్టోబరు 11 . ఆసియా కు అమెరికా ఆర్థికంగా సహాయం చెయ్యాలి అని సర్ జెరిమీ రైజ్‌మన్ నేడు సూచించారు.

సర్ జెరిమీ పూర్వం ఇండియాకు ఆర్థిక సభ్యుడుగా పనిచేశారు ఇప్పుడు లాయడ్స్ బ్యాంకుకు ఉపాధ్యక్షుడుగ వున్నారు.

పశ్చిమ యూరప్ ఆర్థికోద్ధరణకు అమెరికా పూనుకోవడంవల్ల ఆ ప్రాంతంలో రాజకీయ వాతావరణం ఒక విధంగా బలపత్తరంగా మారుతూవచ్చిందని ఆయన తూర్పు ఇండియా సంఘంలో మాట్లాడుతూ అన్నారు.

ఇప్పుడు ఆసియాలోని పరిస్థితులను పరిశీలించినట్లయితే, అమెరికా యూరప్ పట్ల వలెనే విచక్షణజ్ఞానంతో ప్రవర్తించవలసిన అగత్యం బాగా దోస్తికమవుతున్నదని ఆయన ఈసందర్భంలో స్పష్టంచేస్తూ ఆసియాలోని రాజకీయ శక్తుల సమీకరణకు, తద్వారా ప్రపంచశాంతికి ఇది దోహదప్రాయం కలుగుతుందని అన్నారు

సర్ జెరిమీ ఈ సందర్భంలో భారతవర్షంయొక్క ప్రముఖ స్థానాన్నిగూర్చి ప్రసంగించారు. అచ్చట ఆర్థిక దుస్థితి, అరాచకమూ ఏర్పడకుండా చూడాలి అది పశ్చిమ ప్రజా స్వామ్యాల ఎత్తుగడలకు ప్రాణంవంటిది. అని ఆయన స్పష్టం చేశారు.

మారకపుటేట్లలో వచ్చిన కొత్తమార్పులమగూర్చి ప్రసంగిస్తూ, ఇందుమూలంగా ఇండియా పాకిస్థాన్‌ల రూపాయల విలువల్లో తేడా ఏర్పడిందని, అందువల్ల ఆ రెండుదేశాల మధ్య వర్తకం స్థంభించే పావకాశం వున్నదని సర్ రైజ్‌మన్ అన్నారు

ఇందుమూలంగా ఈ రెండుదేశాలకు మధ్య అపలే చెడివున్ని సంబంధాలు దురితత చెడిపోయే పావకాశం ఏర్పడిందని మాత్రమే మనమంతా విచారిస్తున్నాము వారు అట్లా చేయడానికి, వీరు ఇటాచేయడానికి కారణాలు ఏమైతే మనకేమిగాని, ఇటువంటి సమస్య ఇటువంటి వివాదగ్రస్తమైన పనిజరగడం మాత్రం శోచనీయం.

స్నేహపూర్వకంగా ఈ విషయాన్ని గూర్చి తేల్చుకొనే సమయం ఇంకా దాటిపోకుండా వున్నటయితే, రెండు దేశాలవారు సౌమనస్యంతో దీన్ని తేల్చుకోవడం యోగ్యం

ముఖ్యంగా జనపనార విషయంలో గమనిక ఈ రెండుదేశాలవారు ఒక ఒప్పందానికి రాకపోయినట్లయితే, ఆ రెండు దేశాలలోని ఆర్థికస్థితి అధ్వాన్నమైపోతుంది

రూపాయి మారకంరేటును తగ్గించడంవల్ల పాకిస్థాన్‌తో వస్తున్న పోరపొచ్చాలు అట్లా వుంచినా, భారతదేశం తన్ను ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితి యొక్క వాస్తవ విషయాలను గూడా అవగతం చేసుకునే పావకాశం లభించింది

ఇండియాగానుక రూపాయి విలువను తగ్గించక పోయినట్లయితే ప్రజా ప్రభుత్వం అయిన ప్రభుత్వం చేయరాని పనులకు ఒడిగట్టవలసి వచ్చేది బ్రిటన్ పట్లగూడా ఇది కొంతవరకు పడుతుందిగాని, ఇండియా విషయంలో ఇది పూర్తిగా వర్తిస్తుంది అచ్చట ఉత్పత్తికక్కువ ధరలుజాస్తి దావరికం మూన్యం. ద్రవ్యోల్బణం యొక్క వికృత ప్రజాధ్వాలన్నీ ఇంకా అట్లాగే వున్నాయి అందువల్ల ఇండియారూపాయి రేటును మార్చక తప్పిందికాదు

అందులోను బ్రిటన్ తన నిర్ణయాన్ని ముందుగా చెప్పిన పాపాన పోలేదు ఇంకా పౌనవిలువ రెండు రోజులకు తప్పుతుందనగా ఇండియాకు వర్తమానం పెట్టినట్లు ఇప్పుడు తెలియవస్తున్నది అందువల్ల గూడా ఇండియా ఇనప్కు పోతే గోయ్యి ముందుకు పోతేను యీ స్థితిలో పడిపోయింది

అమెరికా బ్రిటన్‌కు బ్రిటన్‌ద్వారా పెట్రోలింగు ప్రాంతం అంతటికీ వివిధ విధాలుగా సహాయం చేస్తున్నది కాని ఈ సహాయంతో పాటు ఇండియాకూడా సహాయాన్నిచేస్తే అది ఈ సహాయం అంతటికి తలమానికం వంటి దౌతుంది ఇతరపూర్వమే ఈ విషయాన్ని గ్రహించివున్నట్లయితే, ఎంతో బాగా వుండేది

అమెరికా ఇప్పటికే బహుదేశాలకు, బహువిధాలుగా సహాయం చేసివున్నది ఇప్పుడు తిరిగి ఇంకో దేశానికి సహాయం చేయుచుండెనని ఎరవన్నా సూచిస్తే దానికి తగ్గట్టుగా నిజం కాని అసిరూ సహాయం చేయడంలో బహు ప్రయోజనాలను సాధించగలం పావకాశం లభిస్తుంది.

అమెరికాగనుక ఈవిధంగా సహాయం చేయడానికి అంగీకరించే పక్షంలో బ్రిటనకు పెద్దబరువు తీరిపోతుంది అంతేకాకుండా దళితదేశాలకు అమెరికా సహాయం చేసినటూ అవుతుంది

ఇంతేగాక అమెరికన్ ఉత్పత్తిదారులు డాలర్ కొరతకూలంగా కొన్నిదేశాల్లో ప్రవేశించే పావకాశంలేకుండాపోయింది ఇప్పుడు అమెరికానే సూచించినవిధంగా చేస్తే అది లభిస్తుంది

ఇందువల్ల ఇండియాకు ఇతరదేశాల నుంచి ఆహారధాన్యాలను తెప్పించుకొనే సందర్భంలో కొంతగాలి పీల్చుకొనే పావకాశం లభించడమేకాక, ఇతరమైనముఖ్య విషయాలను గూర్చిగూడా ఆలోచించుకోగల సందర్భం కుదురుతుంది.

ఉ. విశాఖజిల్లా శిస్తు తగ్గింపు

ఎస్టేటు గ్రామాలగూర్చి ఆక్షేపణలు

మదరాసు, అక్టోబరు 12

ఉత్తర విశాఖజిల్లాలో ఆగతం పరగొట్టు, బెజ్జి, లుకులాం మున్నగు గ్రామముల ఇనాందారులు తమగ్రామములు ఎస్టేటులు కావను కారణమునశిస్తుతగ్గింపుచట్టం అమలు జరుపరాదని ఇనాందార్లు పెట్టిన అర్జీని స్పెషలు ఆఫీసరుగారు ఎస్ శేషాచెట్టారు గారు 10, 11 తేదులందు ఉభయ పార్టీలవారిని పిలిపించి, యీవూరులో విచారించిరి.

స్పెషలాఫీసరు శిస్తులు తగ్గించుటేగాని గ్రామం ఎస్టేటవునా కాదాయను విషయం విచారింప అధికారంలేదని, ఆ అధికారం జమీందారీ రద్దు చట్టం 9 వ సెక్షను ప్రకారం నియమింపబడు ఉద్యోగికే గలదని రయితుల తరపు వాదించబడెను ఈ వాదమును చెట్టూరుగారంగీకరింప లేదు రెండు రోజులు విచారించి యితన విషయములు యీ నెల 27, 28, 29 తేదీలలో పశాస గ్రామమునందు విచారించుటకు వాయిదా వేసిరి.

ఇనాందారుల తరపున బలిజేపల్లి వాగీశ్వర శాస్త్రి, యల్లాపంతుల రమణమూర్తి రయితుల తరపున సుసర్ల సూర్య ప్రకాశరావు, కప్పగంతుల సుబ్బారావు గారు అడ్వకేట్లు హాజరయిరి.

"ఇండోనీషియా రక్షణ బాధ్యతమేమే స్వీకరిస్తాము"

రిపబ్లిక్ రక్షణ శాఖామంత్రి ఉద్ఘాటన

బటేవియా, అక్టోబరు 11 . స్వాతంత్ర్యంతోపాటు ఇండోనీషియా రక్షణ బాధ్యతనుకూడా స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని రిపబ్లిక్ రక్షణ శాఖామంత్రి, ఉపప్రధానీ అయిన జోగ్జకర్త సుల్తాను ఈ వేళ పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉద్ఘాటించెను. సరిహద్దా ఇండోనీషియాకు ఒకే సైన్యం ఒకేరక్షణ శాఖ ఉండాలనీ, స్వదేశ వ్యవహారాలు సైన్యం, పోలీసు, ఈ మూడింటిని ఒక ప్రభుత్వ శాఖ కింద చేర్చాలనీ ఆయన చెప్పెను

ఇండియా అమెరికాల స్నేహం

'గార్డియన్' వ్యాఖ్య

లండను, అక్టోబరు 12 "మాంచెస్టర్ గార్డియన్", లండను విలేఖరి ఈ విధంగా వ్రాశాడు

"వాషింగ్టనులో భారత ప్రధాని సాగించే సంభాషణలు. ప్రధానంగా ఆర్థిక సంబంధమైనవిగా ఉన్నప్పటికీ వాటికొప్పు రాజకీయ అంతరార్థం ఉంది తీరుతుంది"

ప్రాచ్యంలో అమెరికాకు అనుపాత్ర నిర్వహించుటకు అమెరికా ఆదుకుంటుందనీ, అయినప్పటికీ ఇండియా తాటస్థ్యం మంచి మాటలతోగాని దాటరాదని చరించుటనీ, పండిట్ నెహ్రూ జరిపిన సంభాషణలలోనూ, రహస్యాదాచడంలోనూ గట్టిగాను కన్ ఇండియా అమెరికాల స్నేహం యథార్థంగా ఎంతమేరకు వర్తిస్తుందో అనే విషయం పాటు ప్రపంచానికి తెలిసే పావకాశం ఉండదు అయిన అంటున్నారు

ఉమ్రీ బ్రాంచి బందిపోటు కేసు

అప్పీలుపై శిక్షితుని విడుదల

హైద్రాబాద్, అక్టోబరు 11' హైదరాబాదు స్టేటుబాంకు ఉమ్రీ బ్రాంచి బందిపోటు కేసులో ముద్దాయి అయిన మానేజరు 'కిషోర్ దత్తు స్పెషల్ మాజిస్ట్రేటు విధించిన శిక్షపై హైకోర్టుకు అప్పీలు చేసుకోగా హైకోర్టువారు శిక్షను రద్దుచేసి ముద్దాయిని విడిచి పుచ్చిరి. ద్రవ్యాపహరణ నేరంక్రింద స్పెషల్ మాజిస్ట్రేటు ముద్దాయికి లోగడ 2 సం. కఠినశిక్ష, 2 వేల రూపాయలు జరిమానా విధించియుండెను.

భారత-పాకిస్థాన్ 'చలామణీ సమావేశం'

ఖజానామంత్రి ప్రకటన

బొంబాయి, అక్టోబరు 11 . భారత ప్రభుత్వ ఖజానామంత్రి డాక్టర్ జ్ఞానమత్తయ్ ఈ వేళ ఇక్కడికివచ్చారు. చలామణీవిషయమై యేర్పాటుకావలసిన భారత-పాకిస్థాన్ సమావేశాన్ని వాయిదా వేశారన్నహార్తు ఖండించుతూ మత్తయ్ 'ఆసలు సమావేశంతేదీ ఇంకా నిర్ణయం కాలేదు' అన్నారు.

మత్తయ్ ఇక్కడ రిజర్వుబ్యాంకు ప్రతినిధులతోనూ, ఇంపీరియల్ బ్యాంకు ప్రతినిధులతోనూ ఖజానావిషయాలు పంచ్రదించుతారని తెలుస్తున్నది వీరు తిరిగి అక్టోబరు 14 వ తేదీన ఢిల్లీవెడతారు.

వాషింగ్టన్‌లో నెహ్రూకు స్వాగతం

సన్మానవార్తలకు పత్రికలలో ప్రాధాన్యం

వాషింగ్టన్, అక్టోబరు 12 అధ్యక్షుడు ట్రూమను, అమెరికా ప్రభుత్వ సభ్యులూ పండిట్ నెహ్రూకు ఇచ్చిన స్వాగత సన్మానముల గురించిన వార్తలను వాషింగ్టన్ పత్రికలు చాలా ప్రాధాన్యమిచ్చి ప్రకటించినవి

అధ్యక్షుడు ట్రూమన్‌తో పండిట్ నెహ్రూ కరచాలనం చేస్తున్న దృశ్యమును, శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఇందిరా గాంధీగారల చిత్రములను వాషింగ్టన్ పోస్టు ప్రముఖంగా ప్రచురించినది 'జనగణమన' గీతాన్ని అమెరికన్ మిలిటరీ వాద్యగాళ్లు బాండుమీద వాయిస్తుండగా, పండి

ఇటల పంచాంగం

విరోధి నం॥ ఆశ్వయుజ బ॥ షష్ఠి 1949 నం॥ అక్టో॥ 13 గురువారం శు॥ షష్ఠి రా 9-8 మృ సా 4-55 వర్జ్యం రా 1-45 ల 3-25 కు.

బ॥ సప్తమి అక్టో॥ 14 శుక్రవారం శు॥ సప్తమి రా 9-33 అర్ద్రసా 6-8 వర్జ్యం లేదు

ఆంధ్రపత్రిక

విరోధి నం॥ ఆశ్వయుజ బ॥ షష్ఠి గురువారం

కేంద్రమంత్రుల నిర్ణయము

కేంద్రప్రభుత్వ మంత్రులు తమ వేతనములలో నూటికి పదునైదు వంతులు తగ్గించుకొనుట వలన ప్రభుత్వ ఖర్చులలో విశేష తగ్గుదల ఉండకపోయినను, ప్రభుత్వశాఖలందు ప్రస్తుత మగుచున్న దుబారావ్యయమును పూర్తిగ నివారించుటకును, ప్రభుత్వ 'శాశ్వత' ఉద్యోగులు ఐచ్ఛికముగ తమ హెచ్చు జీతములలో కొంత భాగమునుతగ్గించుకొనుటకు దోహదము చేయవచ్చును. రాజ్యాంగ పరిషత్తు శాశ్వత ఉద్యోగుల జీతభత్యముల నిర్ణయించి, శాసనరీత్యా ఆనిర్ణయమునకు రక్షణ ఏర్పరచిననాడే కేంద్ర మంత్రులు తమ వేతనములను తగ్గించుకొనుటకు నిర్ణయించుట గమనింపతగి యున్నది. దేశ ఆర్థికస్థితి దృష్ట్యా రాజ్యాంగపరిషత్తు ఆమోదించిన వేతనములు హెచ్చుగ నున్నవని అంగీకరింపక తప్పదు. న్యాయమూర్తుల వేతనములను మాత్రమే విచారించినను, ఇతర అధినివేశము లందుండు వేతనములకు మించి యున్నవి. ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితులలో ఆ వేతనములు హెచ్చుగ కన్పింపక పోవచ్చును గాని, తిరిగి మామూలు పరిస్థితులు ఏర్పడిన, ఈ వేతనములు విపరీతముగ కన్పింపగలవు.

కరాచీ కాంగ్రెస్ నిర్ణయించిన గరిష్ఠ వేతనములకు ఇపుడు రాజ్యాంగపరిషత్తు నిర్ణయించిన వేతనములు ఎనిమిదిరెట్లు అధికముగ నున్నవి. గురుతర బాధ్యతలను నిర్వహించుచు, ప్రభుత్వ పరిపాలనా యంత్రమును నడుపు అధికారులకు,వారి హోదాకు, బాధ్యతలకు తగినట్లు వేతనముల నిర్ణయింపవలసినదే. కాని అట్టి వేతనములకు శాసనబద్ధమైన హామీ నివ్వవలసిన అగత్యము కన్పింపదు. ముమ్మందు ద్రవ్యోల్బణప్రమాదము తగ్గి, జీవనవ్యయ ప్రమాణముతగ్గినపుడు, ఆ పరిస్థితుల కనుగుణముగ జీతములను తగ్గింపవలెననిన రాజ్యాంగచట్టముసే నవరింపవలసి యుండును.

సభ్యులు ఈవేతనముల ప్రమాణమును తీవ్రముగ విమర్శించినందున ఉపప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్, గత రెండు సంవత్సరములలోను ప్రభుత్వోద్యోగులు ఆదర్శప్రాయముగ దేశభక్తి పూరితులై వ్యవహరించిరని లేకున్న ప్రభుత్వయంత్రము శిథిలమై పోయి యుండవలసినదని చెప్పిరి. విభజనవలన, బ్రిటిష్ ఉద్యోగుల నిర్గమనమువలన "ఉక్కు చట్రము" దాదాపు విచ్ఛిన్నమై పోయెను. గాంధిమహాత్ముని హత్య సందర్భమున అధినివేశశాసన సభలో సర్దార్ పటేల్ ప్రభుత్వము తీసుకొనిన చర్యలను వివరించుచు, మహాత్ముని పైహత్యాప్రయత్నము జరుగనున్నట్లు ముందుగనే తెలిసినను, తగిన "గూఢచారులు, అపరాధ పరిశోధకసిబ్బంది" లేని కారణమున ఇంకను ఎక్కువ కట్టుదిట్టములను చేయుట సాధ్యము గాకపోయె నని తెలిపిరి.

సమర్థులైన ఉద్యోగులు తక్కువగనే యుండవచ్చును. కాని కేవలము అధికవేతనములద్వారా ఉద్యోగుల విశ్వాసమును పొందవలెనను సిద్ధాంతము ప్రస్తుతస్థితిలో ఆచరణయోగ్యముగాదు. ప్రతి ఒక్కరు విశేషత్యాగము చేసి, ప్రభుత్వ వ్యయభారమును తగ్గింపవలసియున్నది. ఉన్నత ఉద్యోగులు కేంద్రమంత్రుల మార్గమును ఎంతవరకు అనుసరించెదరో చూడవలసి యున్నది. అదిగాక "ఉక్కుచట్రము"నకు సంబంధించిన అధికారులింకను కొందరు వెనుకటి పద్ధతులనే అవలంబించుచు, వెనుకటి మార్గములనే అనుసరించుచుండిరి. రూపాయి విలువ తగ్గింపుపై రాజ్యాంగ పరిషత్తులో చర్చ జరిగినపుడు పరిపాలన యంత్రములో దిగువశ్రేణిలో ఉన్న అధికారులకే ప్రజలతో ప్రత్యక్ష సంబంధ ముండగలదని, మార్పు అశ్రేణిలోనే జరుగవలసియున్నదని సూచించిరి. పైనుండి అమలు చేయుటకు సాధ్యమైన మార్పు గాదిది. అధికారులలోనే పరివర్తనము రావలసియున్నది.

కేంద్రప్రభుత్వము లోగడ చేసియున్న వాగ్దానమును పాలించి యున్నందున, అధికారులు ఇపుడు తమ ఋజువర్తనమును ప్రకటించుకొనవలసి యున్నది. కేంద్ర మంత్రులు తమ జీతములను తగ్గించుకొనుటకు గల కారణము లెవ్వియో వీరు విచారింపవలసి యున్నది. దేశ ఆర్థికస్థితి నానాటికి అధ్వాన్న మగుచున్నదను విషయమును పై అధికారి మొదలు సామాన్య ప్రజవరకు అవగాహన చేయుటే మంత్రుల నిర్ణయ ఉద్దేశ్యము. ప్రజలు, ప్రభుత్వోద్యోగులుకూడ దేశమును ఎదుర్కొనిన ఆర్థిక ప్రమాదముల ప్రమాణమును గుర్తించి వ్యవహరింపక పోయిన రాజకీయ స్వాతంత్ర్యమునకే ముప్పు ఏర్పడగలదు.

న్యూస్‌ప్రింట్ సరఫరా

ప్రభుత్వంవద్దకు పత్రికా సంఘ రాయబారం

న్యూఢిల్లీ, అక్టోబరు 11. ఇండియా, ఈస్టరన్ న్యూస్‌పేపర్ సొసైటీపక్షమున శ్రీయుతులురామనాథ్‌గోయింకా, ఫిరోజ్ గాంధి, జే. కే. కాత్ గారలు సంఘాధ్యక్షులగు శ్రీ దేశబంధుగుప్తాగారి నాయకత్వమున ఇండియా ప్రభుత్వవాణిజ్య పభ్యుడగు శ్రీ కె. పి నియోగిగారిని కలిసికొని పత్రికలపక్షమున ఒక విజ్ఞప్తి గావించిరి. పత్రికల కాగితమును ఓపెన్ జనరల్ లైసెన్సునుండి తొలగించినది లగాయతు ఈ కాగితమునకు దినమతిలైసెన్సులు బడయుటలో పత్రికలు పడుచున్నకష్టమును రాయబారవర్గమువారు వాణిజ్యసభ్యునికి తెలియజేసిరి.

పత్రికలవారు దినమతి లైసెన్సులకు పెట్టుదరఖాస్తులను మంజూరుచేయుటలో ఆలస్యముచేయరని, పత్రికలవారు వినియోగించుకొను కాగితము ప్రస్తుతసగటు వినియోగమునకు మించనంతవరకు పత్రికలకు కావలసిన కాగితమును సులభముగా లభ్యముగా చలామణిప్రాంతమునుండి తెప్పించుకొనుటకు లైసెన్సులిచ్చుటలో కష్టమేమియు నుండదని వాణిజ్యసభ్యుడు హామీయిచ్చినట్లు తెలియుచున్నది పత్రికలకు కావలసిన సిరాదినమతిని సుకరము గావించుటకు ప్రభుత్వమువారు అవసరమైన ఉత్తరువులు జారీచేసెదరనిగూడ శ్రీ నియోగిగారు రాయబారవర్గమువారికి వాగ్దానముగావించెనని తెలియుచున్నది.

ప. గో. జిల్లాబోర్డు అధ్యక్షపదవికి కాంగ్రెస్ అభ్యర్థి నియామకం

రాష్ట్రకాంగ్రెస్ నిర్ణయం అక్టోబరు 24-న వెల్లడి అయే సూచన

జిల్లాబోర్డు కాంగ్రెస్ పార్టీతో సంప్రతింపులకు రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గం రాక సందర్భంలో కొట్లాట

ఏలూరు,అక్టోబరు 11 పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు అధ్యక్షపదవికి అభ్యర్థిని నిర్ణయించడంలో, జిల్లాబోర్డు కాంగ్రెస్ పార్టీతో సంప్రతించేందుకు రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గసభ్యులు నిన్న నిక్కడికి వచ్చారు.

సంప్రతింపులు పూర్తి అయాక, అదంతా జరిగిన ట్రావెలర్సుబంగాళా గేటు బయట రెండు వర్గములవారికి కొట్లాట జరిగింది. ఈ కొట్లాటలో నక్కా పెదవెంకయ్య, చిన వెంకయ్య, ఫకీరు,మరి ఇద్దరూ రెండవ పక్షంలో కొందరు గాయపడినట్లున్నూ, మొదట ముగ్గురు ఆస్పత్రిలో చేర్చబడినట్లున్నూ తెలిసినది.

అధ్యక్షపదకి రాష్ట్రకాంగ్రెస్ నిర్ణయించే అభ్యర్థి పేరు, అధ్యక్షు ఎన్నిక జరిగే అక్టోబరు 24 వ తేదీన పార్టీ వారికి తెలియచేయడమగునని తెలిసినది.

రాష్ట్రకాంగ్రెసు కార్యవర్గసభ్యులు టంగుటూరి ప్రకాశంపంతులు, కె. ఓబులురెడ్డి, పి. తిమ్మారెడ్డి, దు. బలరామకృష్ణయ్య, మ. పళ్ళంరాజు, బి. విశ్వేశ్వరరావు, నల్లూరు రాజయ్య, కా. రామచంద్రరాజాగార్లు వచ్చారు. జిల్లాబోర్డు అధ్యక్షత ఎవరికివస్తుందో తెలుసుకోవాలనే ఉత్సాహంతో జిల్లా అంతటినుండీ పలువురు కాంగ్రెసుసేవకులూ ఇతరులూ వచ్చారు.

మధ్యాహ్నం 3 గంటలకు ట్రావెలర్సు బంగళాలో విచారణ ప్రారంభమైంది మొదట అధ్యక్షపదవికి కాంగ్రెసు అభ్యర్థులలో ఒకరైన కొమ్మారెడ్డి సూర్యనారాయణగారి క్యాంపునుండి హాజరైన 16 గురు సభ్యులలచ్చి, కమిటీవారికి తమ అభిప్రాయం నివేదించారు. బోర్డు కాంగ్రెసు పార్టీలో రెండవ పక్షం వారు కొంత ఆలస్యంగా వచ్చారు. వారి తరపున అధ్యక్షపదవికి అభ్యర్థిగా ఎవరిని నిర్ణయించాలో ఆఖరు క్షణం వరకూ తేలక పోవడమే ఈఆలస్యానికికారణంఅని తెలుస్తోంది. మొదటనుండే మాబ్బూరు రంగయ్యగారు వారి అభ్యర్థియని జిల్లాలో ప్రచారం జరిగింది. కాని ఆఖరు క్షణంలో వారు రంగయ్యగారిని విరమింపజేసి మాగంటి సీతారామదాసుగార్ని తమ అభ్యర్థిగా నిర్ణయించారు తరువాత ఈ పక్షానికి చెందిన 16 గురూ ఒక బస్సులో వెళ్ళి, తమ అభిప్రాయాలను వరుసగా కమిటీవార్కి నివేదించారు.

ఈ రెండవ జట్టువారు ఎక్కి వచ్చిన బస్సు బంగళా ఆవరణలోకి వచ్చేసరికి ఆవరణలోని జనం అంతా చుట్టూ మూగారు. వారిని దూరంగావెళ్లి కూర్చొనవలసిందని కోరుతూ సర్దుబాటుచేసే సందర్భంలో కొంత తోపిడిజరిగింది. దానిమీదకొందరుబంగళా గేటు ఆవతల ఉండి, ఆవరణలోని కొందరు జనుల్ని దుర్భాషలాడుతూ, కర్రలెత్తి భుజాపిస్తూ బయటకురండి కొడ్తాం అని అరిచారు. కాని, దగ్గరవారు వారిని సర్దుబాటుచేయడంలో సర్దు మణిగింది.

విచారణ అంతా పూర్తి యైన పిమ్మట సుమారు 6-10 గం ఆవరణలోని జనం కొందరు బయటకు వెళ్లుచుండగా, బయట అదివరకే కాసివున్న సుమారు 80 మంది నిరాయుధులైన వారి పై బడి "కొట్టడం ప్రారంభించారు ఇంతలో లోపల ఉన్నవారి కొందరు బయట నిరాయుధులుగా దెబ్బలుతింటున్నవార్కి సాయంవెళ్ళారు

ఈ దెబ్బలాటలో పైన చెప్పినవారు గాయపడటం మొదలైనవి జరిగినవి.

వర్కింగు కమిటీవారు నిన్నరాత్రే విజయవాడ వెళ్ళిపోయినారు. ప్రకాశం పంతులుగారు ఉదయం వెళ్లిరి

అధ్యక్షపదవికి రా. కాంగ్రెసువారు నిర్ణయించిన అభ్యర్థిపేరు, ఎన్నికతేదీ అగు అక్టోబరు 24 ఉదయం, జరిగే పార్టీ మీటింగు సమయానికి సీలుచేసిన కవరులో కార్యవర్గ సభ్యులాకరిచేత పంపుతారని తెలుస్తోంది. (స్వ. వి)

కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షపదవి

కాంగ్రెస్ అభ్యర్థిగా కాకాని వెంకటరత్నం నియామకం

విజయవాడ, అక్టోబరు 11. కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షుపదవికి కాంగ్రెస్ అభ్యర్థిగా కాకాని వెంకటరత్నంగారు నియామకమైనట్లు తెలిసింది. రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గసభ్యులు టం. ప్రకాశంపంతులు, కె. ఓబులురెడ్డి, పి తిమ్మారెడ్డి, మ. పళ్ళంరాజు, దు. బ. రామకృష్ణయ్య, బి. విశ్వేశ్వరరావు, ఎన్. రామిరెడ్డి గార్లు నేడు జిల్లాబోర్డు కాంగ్రెసు పార్టీ సభ్యులను కలుసుకొని అధ్యక్షుపదవికి ఎవరిని నిలబెట్టాలనే విషయమై వారి అభిప్రాయాలు తెలుసుకొన్నారు. బోర్డులోని కాంగ్రెసు సభ్యులు 46 గురిలో 35 గురు వెంకటరత్నంగారిని నిలబెట్టాలన్న అభిప్రాయం వెలిబుచ్చినట్లు తెలిసింది అధ్యక్షుని ఎన్నిక అక్టోబరు 24-న జరుగును.

వెంకటరత్నంగారు పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుపదవికి రాజీనామా నిస్తారనీ, కార్యదర్శి పేట బాపయ్యగారు ఆ పదవికి పోటీచేస్తారనీ తెలిసింది.

కమ్యూనిస్టు విడుదల కేసులు

హైకోర్టు తీర్పు

మదరాసు,అక్టోబర్ 12 కృష్ణా జిల్లాకుచెందిన పి. సత్యనారాయణ, మన్నెయల్లయ్య, కోటేరి రాజగోపాలరావు గార్లను, ప. గోదావరి నివాసి పి. నరసింహమూర్తి ఆమ కమ్యూనిష్టులను నిర్బంధించుటకు తగిన కారణములు లేవని, వారిపై మోపిన నేరములు అస్పష్టముగ వివరాలు లేకున్నందున కారణమున, వారి తరపున దాఖలుచేయబడిన హెబియసు కార్పసు దరఖాస్తులను అంగీకరించుచు, హైకోర్టు న్యాయమూర్తులు పి. సత్యనారాయణ, బషీరు అహమ్మద్ గార్లు నిన్న మధ్యాహ్నం తీర్పుచెప్పిరి. మరో ముగ్గురి తరపున దాఖలుచేయబడిన అర్జీలు నిరాకరించిరి. మిగిలిన వారిని విచారణ చేయుచున్నారు. ఎన్. ఎస్ మణిగారు వారి తరపున వాదించుచున్నారు

ఫ్రెంచి ఇండియా జనవాక్య నిర్ధారణ

విధానప్రకటన

పాండిచేరి, అక్టోబర్ 11 [1949 డిశంబర్ 29 న తేదీన జరుగవలసివున్న ఇండియా జనవాక్య నిర్ధారణ కార్యక్రమంలో అనుసరింపవలసిన పద్ధతులను సూచిస్తూ, ఫ్రెంచి ఇండియా జాతీయ విముక్తి సంఘం అధ్యక్షులు ఎ లాపాగారూ, ఫ్రెంచి శాసనసభ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లియాన్ సెంట్ జాన్‌గారూ కలిసి యీ శుక్ర ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ కార్యక్రమ ప్రణాళికంతా, ఇండియన్ యూనియన్ ప్రతినిధులూ, ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులూకలిసి ఒక సంయుక్త సంఘంగా యేర్పడి, తయారుచేయాలని సూచించారు.

'వోటర్ల జాబితాలను తిరిగి సంస్కరించాలి, అందరు వోటర్లూ వోటు చేయటానికి అనువుగా అన్ని వార్డులలోనూ పోలింగ్ కేంద్రాలు యేర్పాటు చేయాలి, 'ఇండియన్ యూనియన్' 'ఫ్రెంచి యూనియన్' అని అచ్చువేసిన 'బాలట్' కాగితాలు వోటర్లకు యివ్వాలి వీటిని ఉభయ ప్రభుత్వాల ప్రతినిధుల అజమాయిషీ క్రిందనూ అచ్చువేయించాలి.

ప్రతి పోలింగ్ కేంద్రందగ్గిరా 4 గురు ఫ్రెంచిపోలీసులూ, 4 గురు ఇండియన్ యూనియన్ పోలీసులూ వుండి అల్లర్లు జరుగకుండా చూడాలి. పోలింగ్ పూర్తి అయిన తరువాత ఆనాడే ఆయా పోలింగ్ కేంద్రాల వద్దవున్న అధికారులే వోట్లు లెక్కట్టి ప్రకటించాలి.

'అంతర్జాతీయ సంస్థలవల్ల నియమితులైన మధ్యవర్తులు ఆదినుంచీ అంతవరకూ ఈ కార్యక్రమాన్నంతా పరిశీలించుచూ వుండాలి వీరు వివిధ జాతులకు చెందిన మధ్యవర్తులుగా వుండాలి.

ఎన్నికల ప్రచారప్రారంభమైన తేది నుంచీ 30 వ తేదీవరకూ శాంతిభద్రతల రక్షణకు ఒకే సంఖ్యహోదాగల ఇండియన్ యూనియన్ పోలీసులను ఫ్రెంచి పోలీసులను నియమించాలి.

ఈకార్యక్రమంక్రింద అయిన మొత్తం ఖర్చు యావత్తు రెండుప్రభుత్వాలూ చెరిసగం భరించాలి' అని ప్రకటించారు.

ఫ్రెంచి మంత్రివర్గం

పారిస్, అక్టోబరు 11. పాత ప్రభుత్వంలో స్వదేశాంగ మంత్రిగా పనిచేసిన ఫ్రెంచి సోషలిస్టు నాయకుడు జోల్స్ మూక్ ఈవేళ నూతన మంత్రివర్గ నిర్మాణ భారము స్వీకరించెను ఆధ్యక్షుడు విన్సెంట్ ఓరియోల్ నేటిరాత్రి జోల్స్ మూక్‌ను భావి ప్రధానిగా పేర్కొనెను. అసెంబ్లీలో సోషలిస్టులకు 99 సీట్లు, పాప్యులర్ రిపబ్లికన్లకు 150 సీట్లు, రాడికల్‌వర్గం వారికి 58 సీట్లు,ఉన్నవి. అసెంబ్లీలో 611 మంది సభ్యుల మద్దతులభిస్తేనే గాని మూక్ ప్రభుత్వాన్ని స్థాపించలేడు

మిల్లుగుడ్డ, నూలుధరలలో నూటికి 10, 6.5 వంతులు తగ్గింపు

టెక్స్‌టైల్ సలహాసంఘం వారిసిఫార్సు: నేతమగ్గాలకు కొంతనూలు కేటాయింపు

న్యూఢిల్లీ, అక్టోబరు 10 మిల్లునుంచి విడుదలఅయిన గుడ్డమీద, నూలుధరలకు 100 కి 4 రూపాయల చొప్పున తగ్గించవలసిందిగా టెక్‌స్టైలు సలహాసంఘంవారు సిఫార్సుచేశారు

చిల్లర వ్యాపారస్తుల లాభాల్లో బట్టపై 6% నూలుపై 2½% తగ్గించాలనికూడా సూచించారు.

భారత సరఫరాశాఖవారు నేడు సలహా సంఘం సిఫార్సులను ప్రకటించారు.

కొనుగోలుదారులకు మిల్లుగుడ్డ చౌకగా గిట్టుబాటు కావాలనే ప్రయోజనాన్ని ఆశించి ఈ సంఘంవారు ఈ సిఫార్సులు చేశారు. నిన్నటిరోజున పై సలహాసంఘం డా॥ శ్యామప్రసాద్ ముఖర్జీ అధ్యక్షతను సమావేశమయ్యారు.

మిల్లుల్లో పేరుకున్నగుడ్డ, నూలు, విడుదలకాగల సావకాశాన్నిగూర్చిగూడా వీరు కొన్నిసూచనలు చేశారు గుడ్డవిషయంలో మిల్లులు తిరిగి ఉత్పత్తిప్రారంభించే నెల రెండోపాదంనాటికి తమకు ఎంతగుడ్డకావలసింది వివరిస్తూ రాష్ట్రసంస్థాన ప్రభుత్వ ప్రతినిధులు ఆర్డర్లుఇవ్వాలి అటు ఆర్డర్లు ఏమీ అ లేదీనాటికి తమకు చేరకపోయినట్లయితే, వారు ఆ గుడ్డను, లైసెన్సు వర్తకులద్వారా అమ్మకానికి పెట్టవచ్చును. ఇట్లా రాష్ట్రాలకని, సంస్థానాలకని, ఉత్పత్తిలో ⅓ వంతు కేటాయించారు.

నూలువిషయంలో దేశంలో నేతమగ్గాలకు ఎంత కావలసివుంటుందో, దానినిమాత్రం జాగ్రత్తపరచి, తక్కినదానిని లైసెన్సువర్తకుల ద్వారా అమ్మకానికి వచ్చును. దీనికి గడువు మూడు నెలలు.

భారత ప్రభుత్వం తనకోసమని కొంటున్న గుడ్డలో 1/3 వంతు నేతమగ్గపు గుడ్డను కొనాలని కుటీర పారిశ్రామిక సంఘం కాలూకు నేత మగ్గపు సంఘం సూచించింది టెక్‌స్టయిలు సలహా సంఘంవారు ఆ సూచనను ఆమోదించారు. అట్లాగేరాష్ట్ర సంస్థాన ప్రభుత్వాలుగూడా చేయాలి.

అంతేకాకుండా నేత మగ్గపు పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకు వచ్చే ఉద్దేశంతో టెక్‌స్టయిల్ కమిషనర్ కార్యాలయంలో ఒక ప్రత్యేకమైన ఏర్పాటును చెయ్యాలని వారు సూచించారు దీనిని గూడా టెక్‌స్టయిలు సలహాసంఘం ఆమోదించింది మగ్గాలమీద తయారయ్యే కలపేరీ సరకులు ఇండియాలోను, విదేశాల్లోను బాగాఅమ్ముడు పోయేటట్లు చూడటం వీరిపని.

నేత మగ్గపు పరిశ్రమకు ఏయే విషయాలలో మిల్లులు పోటీ రాకూడదో నిర్ణయించేందుకు ఒక కమిటీని నియమించాలని నేత మగ్గపు సంఘంవారు సూచించారు. ఈ సంఘం అటు మిల్లు తరపున, ఇటు నేత మగ్గపు పరిశ్రమ తరపున ప్రతినిధులు పనిచేస్తారు ఈ సూచననుగూడా టెక్‌స్టయిలు సలహాసంఘం ఆమోదించింది

భారత ప్రభుత్వం ప్రస్తుతం ఈ సూచనలను పరిశీలిస్తున్నది.

కేంద్రప్రభుత్వం కాంగ్రెస్ కార్యవర్గం అత్యంత సామరస్యంతో మెలగుతున్నవనిడా॥పట్టాభిప్రకటన

కాన్పూర్, అక్టోబర్ 11 రాష్ట్రపతి పట్టాభి సీతారామయ్యగారు నేడిక్కడ జరిగినపత్రికావిలేఖరుల సమావేశంలో ప్రసంగిస్తూ, కేంద్రమంత్రివర్గానికి,కాంగ్రెస్ కార్యవర్గానికి మధ్యసంబంధ బాంధవ్యాలు చాలా సామరస్యంగా ఉన్నవని, అన్నారు "ఈసంబంధ బాంధవ్యాలు యింతే అన్యోన్యంగా ఉండడంవల్ల, ఒక్కొక్కప్పుడు, కాంగ్రెస్ కార్యవర్గం, కేంద్రమంత్రి వర్గానికి కేవలం రబ్బర్‌స్టాంప్ లాగా ఉండవలసి వస్తుందనే విషయంబాగు తెలియక పోలేదు అయితే,పంచింగ్ యంత్రలాగాక, రబ్బర్‌స్టాంప్‌గా ఉండడమే మంచిదని నా అభిప్రాయం" అని రాష్ట్రపతి అన్నారు.

కాంగ్రెస్ కార్యవర్గానికి కేంద్రమంత్రి వర్గం సంబంధాలు అన్యోన్యంగా ఉన్నవా అని పత్రికావిలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ పట్టాభిగారు యిలా అన్నారు. కేంద్రమంత్రివర్గానికి కాంగ్రెస్ సంస్థకు, లేదా రాష్ట్రప్రభుత్వాలకు, రాష్ట్రకాంగ్రెస్ సంఘాలకు, లేదా ఢిల్లీ రాష్ట్రకాంగ్రెస్‌కు ఢిల్లీ రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధమేమీ లేదు.

దేశానికంతకూ సంబంధించిన వ్యవహారాలను కాంగ్రెసు కార్యవర్గం చూస్తుంది. ఈ వ్యవహారాలు కేంద్రప్రభుత్వ శాఖలకు సంబంధించినవి గూడా కావచ్చు. కాని ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం విషయంలో మాత్రం, కేంద్రశాసనసభ, కాంగ్రెసు పార్టీ అక్కడే ఉంటున్నవి గనుక పరిపాలనకు సంబంధించిన కొన్ని వ్యవహారాలలో రాష్ట్రప్రభుత్వానికి సలహా యివ్వవచ్చు."

హిందీ జాతీయ భాష కాకుండా తప్పించాలని కొందరు కేంద్ర మంత్రులు ప్రయత్నిస్తున్నమాట నిజమేనా? అని ఒకరు ప్రశ్నించగా, భిన్నరాష్ట్రాల ప్రతినిధులతో మంత్రివర్గం ఉన్నంతకాలము, భిన్న మనస్తత్వాలుండక తప్పదు.

ఒక యిబ్బందిని మీరు గ్రహించనట్లున్నది. పార్లమెంటులో హిందీ, హిందూస్థానీభాషకిమాట్లాడితే భాషనంతా ఇంగ్లీషులోకి తర్జుమా చేయవలసి వస్తున్నది కేంద్రం విషయంలో తగాదా హిందీ, ఇంగ్లీషుభాషల మధ్య మద్రాసులో, ఇంగ్లీషు, నాల్గు ప్రాంతీయభాషల మధ్య కాబట్టి హిందీని అమాంతంగా ఒక్కసారి ప్రభుత్వ వ్యవహారాలలో ప్రవేశపెట్టలేము" అని పట్టాభిగారు సమాధానమిచ్చారు.

ప్రశ్న: భారతదేశం తెలిసిగాని, తెలియకుండాగాని, కామన్వెల్తుతో ఎందుకు ముడి పెట్టుకున్నది.

సమాధానం. స్పష్టముగా తెలిసే కామన్వెల్తులో భారత్ చేరింది. కామన్వెల్తు పశ్చిమరాజ్యం కూటం చేరినట్టిదిగాదు మన రూపాయి పౌనుతో ముడివేసుకొని ఉన్నది. అదిగాక బ్రిటన్‌తో చిరకాల సంబంధం బ్రిటిష్ సన్నిహితత్వం మనకు ఉన్నది వీటిని తేలికగా త్రోసివేయలేము.

సమయం వచ్చినప్పుడు యథేచ్ఛగా భారతదేశం కామన్వెల్తుతో తన సంబంధాన్ని నిర్ణయించుకోవచ్చు

ప్రశ్న: వచ్చే ఎన్నికలలో గెలువాలంటే, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్దుష్టమైన ప్రయోజనకరమైన పని లిప్పుడు చేయాలని మీరు అనుకోవడంలేదా?

జవాబు " కాంగ్రెస్ ప్రభుత్వాలు, యిప్పుడు ఏం చేయాలి ఏంచేయగూడదు, అనేదానిని వచ్చే ఎన్నికలకు సంబంధం లేదు కాంగ్రెస్ ప్రభుత్వాలు, యిదివరలో తాము ప్రతిపాదించిన ఎన్నికల ప్రణాళికలను పాటించాలి. ఇంతకు ముఖ్య విషయమేమంటే ఎన్నికల ప్రణాళికలో తా మిచ్చిన వాగ్దానాలను, కాంగ్రెస్ ప్రభుత్వాలు నెరవేర్చుటకు ప్రయత్నిస్తున్నవా లేదా? అని మీ భావం నాకు అర్థమైంది. కాంగ్రెస్ ప్రభుత్వాలు సాధించినవి చేసిన వాగ్దానాలకు తగినంతగా లేదని మీరు అంటున్నారు కాని అది సరిగాదు, వాగ్దానాలెప్పుడు ఆదర్శాలనుబట్టి ఉంటవి. వాగ్దానాలను నెరవేర్చుటకై చేసేపనులు సాధ్యాసాధ్యములపై ఆధారపడి ఉంటవి ప్రజలు చంద్రుణ్ణి కావాలని కోరుతారు. ప్రభుత్వాలు, చంద్రుణ్ణి యివ్వలేక, కొవ్వువత్తి దీపంమాత్రమే చూపగలుగుతారు. మా కార్యక్రమాలను, వాగ్దానాలను నెరవేర్చుటలో చాలా యిబ్బంది నెదుర్కోవలసి వస్తున్నది

మిగతా పరిశ్రమలమాట అటుంచి ఇంతవరకు కీలక పరిశ్రమలను జాతీయం చేయలేక పోయినను అసలు జాతీయం చేయడమనేది యిప్పుడు సాధ్యపడే విషయం గాదు. పరిహారం లేకుండా ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకోవడం కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికకు విరుద్ధం. పరిహారంయిచ్చి స్వాధీనం చేసుకోవాలంటే విపరీతంగా నోట్లను అచ్చువేయాలి. యిది చేస్తే దేశంలో ద్రవ్యోల్బణం సంభవిస్తుంది.

దీనికి ఫలితం, పరిశ్రమలు జాతీయం కావాలనే కోరేవారే బాధపడవలసి వస్తుంది. ద్రవ్యోల్బణం అరికట్టాలంటే మద్యనిషేధం, జమీందారీరద్దు, ప్రాజెక్టు నిర్మాణ కార్యక్రమాలు నిలిపివేయాలని ఒక ఆర్థిక శాస్త్రవేత్త సూచించాడు. ఇందు మొదటిది నైతిక ధర్మానికి సంబంధించినది గాని ఆర్థిక విషయానికి సంబంధించిందిగాదు. రెండవది కాంగ్రెస్ ఎన్నికప్రణాళికకు విరుద్ధం; మూడవది అభివృద్ధి కోద్యమం దెబ్బ తినేటట్లు చేస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం, గమ్యస్థానం చేరడానికి చీకటి మార్గంలోపడి ఎన్నో ఒడుదుడుకుల నెదుర్కొంటూ మందుకు పోతున్నది

ప్రశ్న: సుభాష్‌చంద్రబోస్ యిక్కడ ఉన్నాడు, అక్కడఉన్నాడు అని పత్రికల్లో వదంతులు అనేకం ప్రచురితమవుతున్నాయిగదా, ఆయన ఎక్కడున్నది కనుక్కొనేందుకు, కాంగ్రెస్ కార్యవర్గం ఏంచేసింది?

జవాబు: సుభాష్‌బోస్ విషయమై ప్రభుత్వానికి ఎలాంటి సమాచారంరాలేదు జర్మనీనుంచి, జపానుదాకా ఉన్న దేశాలలో అన్వేషణ సాగించడానికి కాంగ్రెస్ కార్యవర్గానికి తగిన సౌకర్యాలుగాని, సాధన సంపత్తిగాని లేదు

ప్రశ్న: కాంగ్రెస్‌లో ఆర్ యస్. యస్‌కు ప్రవేశార్హత కల్పించాలనే నిర్ణయాన్ని కాంగ్రెస్ కార్యవర్గం పండిట్ నెహ్రూ లేనిసమయంలో చేసిందని వదంతిఉన్నది నిజమేనా?

జవాబు: కాంగ్రెస్ ఎజెండా ఒక పద్ధతిలో తయారు చేయబడింది. ఈ ఎజండాలో విషయాలన్నీ వాటి వాటి కార్యక్రమం ప్రకారం చర్చకువచ్చాయి. సభ్యులంతా ఉండగానే ఎజెండా విషయాలు చర్చించాలన్నది, ఎప్పుడూ సాధ్యంగాదు. ఒక్కొక్కప్పుడు, ముఖ్యమైన వారుకూడా హాజరుకాని సమయాలలోగూడా కార్యవర్గసమావేశాలు జరుగుతునే ఉంటవి. ఇప్పుడు మీరు చెప్పేదాకా పండిట్ నెహ్రూ హాజరుకాలేదన్న విషయం నాకు జ్ఞప్తికి రాలేదు. అయినా ఫలానావ్యక్తి,ఉంటేనే ఫలానా విషయం చర్చించాలనే ప్రాధాన్యం మేము చూపలేదుఅని పట్టాభిగారన్నారు.

ప్రపంచ వ్యవహారములలో భారతదేశము ప్రధానపాత్ర

లాయ్‌హాండర్సన్ ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 12 భారతదేశమునందలి అమెరికన్ రాయబారి లాయ్ హాండర్సన్, ఇప్పుడు అమెరికాలో నున్నవారు అమెరికన్ రేడియో ద్వారా ప్రత్యేకముగ రికార్డు ఉపన్యాసము గావించుచు రెండు దేశము అధిపతులు కేవలము లాంఛనాలకు కలిసికొనుటకు పండిత జవహర్లాల్ నెహ్రూ అమెరికాకు వచ్చుట లేదని చెప్పిరి ప్రపంచ వ్యవహారములలో భారతదేశము ప్రధానపాత్ర వహించునని సూచించిరి.

చెన్నపట్నం, అక్టోబరు 12: జిల్లాబోర్డు అధ్యక్షులకు అందరికీ నెలకు 45 గాలన్ల చొ॥నను, కార్లుఉన్న ఎం. ఎల్. ఎలా అత్యవసర వాడకముగలకారుగాఎంచబడెదరనియు, కార్లు లేనివారికి నెలకు పదిగాలన్లుఇచ్చెదరనియు తెలియుచున్నది.

తూర్పు పంజాబ్ శాసనసభ్యుల ముష్టి యుద్ధం

సిమ్లా, అక్టోబర్ 11: తూర్పు పంజాబ్ శాసనసభాసమావేశం జరుగుతూ వుండగా ఇద్దరు శాసనసభ్యులు ప్రక్కనున్న గదుల్

అక్టోబరు 8 న లండన్‌లో బ్రిటిష్ ఖజానాశాఖమంత్రి సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌తో సంప్రతింపులు ముగించి వీడ్కోలు చెబుతున్న భారతప్రధాని నెహ్రూ.
—ఇంటర్నేషనల్ న్యూస్ ఫోటో రేడియో చిత్రం.



లండన్‌లో వుండగా బ్రిటిష్ మంత్రివర్గ కామన్వెల్తుశాఖ పార్లమెంటరీ కార్యదర్శి గార్డన్ వాకర్‌తోనూ, భారతప్రభుత్వ న్యాయశాస్త్ర సలహాదారు అయిన డి. ఎం. మిత్రిగారితోనూ కలసి తేనీటివిందు అరగిస్తూ సంప్రతింపులు జరుపుతున్న ప్రధాని నెహ్రూ. —ఇంటర్నేషనల్ న్యూస్ ఫోటో వర్సెస్ రేడియో చిత్రం

లండన్ విమానాశ్రయంలో దిగగానే, స్వాగతం చెప్పడానికి వచ్చిన బ్రిటిష్‌ప్రభుత్వ ప్రతినిధి గార్డన్ వాకర్‌తోనూ, భారత హైకమీషనర్ కృష్ణమీనన్‌గారితోనూ కలిసి కాంతిమారం నడచి వెళ్లుతున్న ప్రధాని నెహ్రూ—
ఇంటర్నేషనల్ న్యూస్ ఫోటో వర్సెస్-రేడియో చిత్రం.

నెహ్రూకు ట్రూమన్ ప్రభృతుల అఖండ స్వాగతం

(1 వ పేజీ తరువాయి)

చేకూర్చగలవని నేను నమ్ముతున్నాను."

అమెరికా జాతీయ గీతమూ, భారత జాతీయగీతం "జనగణమన" పాడబడిన అనంతరం పండిట్ నెహ్రూ తన గౌరవార్థమై సమస్త సైనికశాఖలు ఏర్పాటు చేసిన గౌరవ విన్యాసాలను తిలకించారు.

విమానకేంద్రంవద్ద పండిట్ నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికి భారత రాయబార కేంద్రంనుంచి భారత రాయబారి శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, బి. ఆర్. సేన్, కర్నూలు ఉన్నిగారు, టి. మున్ కాల్, అమ్రఖ్ హుసేన్, ఎ. ఆర్. పాలిత్, అధ్యయంకర్ మొదలైన వివిధశాఖాధిపతులూ వచ్చారు

నెహ్రూను పరామర్శించడానికి వచ్చినకామన్వెల్తు ప్రతినిధులలో బ్రిటిషు రాయబారి సర్ ఆలివర్ ఫ్రాంక్స్, పాకిస్తాను రాయబారి ఎ. ఎస్. ఇస్పహానీ గారున్నారు.

పండిట్ నెహ్రూతోటి "ఇండియా పెండెన్స్"లో ప్రయాణంచేసివచ్చిన సర్ గిరిజాశంకర బాజపేయ్, సర్. చింతామణిదేశముఖుగార్లు వైట్ హౌస్ హోటలు వెళ్ళారు వారక్కడ బస చేస్తారు

లండనులో పండిత నెహ్రూను కలుసుకొనడానికి "ఇండియా పెండెన్సు"లో వెళ్ళి ఉండిన బ్రిగేడియరు దిలీప్ చౌధరీ (భారతరాయబారకేంద్రంలోని సైనిక శాఖాధికారి) కూడా నెహ్రూవెంట అమెరికాకు తిరిగివచ్చారు.

న్యూయార్కు నుంచిన్నీ, తదితర అమెరికను పట్టణాల నుంచిన్నీ, ప్రత్యేకించి నెహ్రూ పర్యటించబోని నగరాల నుంచి అనేకమంది భారతీయు లున్నూ, కొలంబియా జిల్లానుంచి అనేకమంది భారతీయ విద్యార్థులున్నూ పండిట్ నెహ్రూను చూడడానికి ముందుగానే వాషింగ్టనుచేరి, నెహ్రూ వచ్చేసమయానికి విమానకేంద్రంవద్ద హాజరుగా ఉన్నారు.

నెహ్రూ కార్యక్రమం

రేపు (బుధవారం) ఉదయం నెహ్రూకు చాలా పనులున్నవి. మొదటి అమెరికను అధ్యక్షుడైన జార్జి వాషింగ్టను నివాసమైన "మౌంటువెర్నాను" సందర్శించి, అనంతరం ఆర్లింగ్టను నేషనల్ సిమెటరీలోని అజ్ఞాతయోధుని గోరివద్ద నెహ్రూ పుష్పమాల ఉంచుతారు. సాయంకాలం భారతీయ కేంద్రంలో నెహ్రూకు సన్మానం జరుగుతుంది అనంతరం అమెరికా కార్యదర్శి డీన్ ఎచిసన్, ఆయనభార్య నెహ్రూ గౌరవార్థం ఆండర్సన్ భవనంలో విందు ఏర్పాటు చేస్తున్నారు.

గురువారంనాడు నెహ్రూ జాతీయ కళా కేంద్రాన్నీ, సెనేటు భవనాన్నీ, ప్రతినిధి సభాభవనాన్నీ సందర్శిస్తారు. శుక్రవారంనాడు జాతీయ పత్రికా విలేఖరుల సమితివారు నెహ్రూ గౌరవార్థమై విందు ఏర్పాటు చేస్తున్నారు. ఆ సాయంకాలం భారత రాయబార కేంద్రంవారు సన్మానం ఏర్పాటుచేసి అమెరికా అగ్ర రాజకీయోద్యోగులను నెహ్రూకు పరిచయం చేస్తారు.

శనివారంనాడు ఉదయమే నెహ్రూ సపరివారంగా విమానంపై న్యూయార్కు వెళతారు అక్కడ ఆయనకు ఒకవారం పాటు తీరని కార్యక్రమం ఉన్నది

శుక్రవారంనాడు పత్రికా విలేఖరులు ఏర్పాటుచేస్తున్న విందు సందర్భంలో హాజరయే రాజకీయ విలేఖరుల ముందు నెహ్రూ ఒక ముఖ్యమైన ప్రసంగంచేస్తారని భావించబడుతున్నది.

తాను ఋణాలకోసరం బేరాలాడడానికి అమెరికారాలేదని నెహ్రూ చెప్పారు. కాని ఆయనవెంట సర్ చింతామణిదేశముఖు ఉండడంబట్టి ఆర్థిక విషయాలను గురించి సంభాషణలు జరుగుతవనిఊహించబడుతున్నది

బ్లేర్ హౌసులో నెహ్రూ గౌరవార్థం చేయబడిన విందు సందర్భంలో ఎట్టి ఉపన్యాసాలూ జరగలేదు. పత్రికా ప్రతినిధులు లేరు విందులో శ్రీమతి విజయలక్ష్మీపండిట్, శ్రీమతి ఇందిరాగాంధీ, సర్ గిరిజాశంకరబాజపేయ్, ప్రధాన న్యాయమూర్తి విన్సన్, ఆయన భార్య, ప్రతినిధి సభాధ్యక్షుడు రాయ్‌బర్న్, అమెరికా కార్యదర్శి డీన్ ఎచిసన్, ఆయన భార్య, రక్షణ శాఖ కార్యదర్శి లుయీజాన్సన్, టామ్‌కోనల్లీ దంపతులు, న్యూఢిల్లీలోని అమెరికను రాయబారి లాయ్ హెండర్సన్ పాల్గొన్నారు.

వాషింగ్టన్‌లో నెహ్రూ విడిది 'బ్లేర్ హౌస్'

వాషింగ్టన, అక్టోబరు 11. వాషింగ్టనులో నెహ్రూ విడిది "బ్లేర్ హౌస్"లో ఏర్పాటు చేయబడింది ఇది ట్రూమన్ దంపతుల అధికార నివాసం అమెరికా ప్రభుత్వ భవనమైన "వైట్ హౌస్" ప్రక్కతట్టు మరమ్మతులు పల్ల నివాసయోగ్యం గాలేదు. ఒక వేళ అది నివాసయోగ్యంగా ఉన్నప్పటికీ, నెహ్రూ మొదట వైట్ హౌస్‌లో అధ్యక్షుని అతిథిగా ఉండి తరువాత అమెరికా అతిథిగా బ్లేర్ హౌస్‌కు విడిది మార్చడం జరిగి ఉండేదే ఇప్పుడు మార్పల్లా ఏమిటంటే అధ్యక్షుని ఆతిథ్యం కూడా నెహ్రూకు బ్లేర్ హౌస్‌లోనే లభిస్తున్నది.

బ్లేర్ హౌస్ ప్రసిద్ధమైన ప్రాచీన మందిరం అది ప్రభుత్వ అతిథులకు విడిదిగా ఉంటుంది. రాజులూ, అధ్యక్షులూ, ప్రధానులూ, ప్రభుత్వం తరఫున అధ్యక్షుని తరఫునా అతిథులుగా వచ్చిన వారూ అందులో విడిదారు నివాసయోగ్యంగా ఉన్నప్పుడు కూడా వైట్ హౌస్‌లో చోటు చాలని కారణంచేత బ్రిటిషు రాజ దంపతులు మొదలైన గొప్ప వారు కూడా వైట్ హౌస్‌లో కొద్దిరోజులుండి బ్లేర్ హౌస్‌కు మారేవారు.

బ్లేర్ హౌస్‌లో తేనీటివిందు జరిగిన అనంతరం పండిట్ నెహ్రూ, విజయలక్ష్మీ పండిట్‌గార్లు అక్కడనుండి మైలుదూరంలోఉన్న లింకను, జెఫర్సన్ స్మారక చిహ్నాలు సందర్శించారు

అజ్ఞాతయోధుడి సమాధి

వాషింగ్టనులోని ఆర్లింగ్టన్ నేషనల్ సిమెటరీ (శ్మశానభూమి) అతి సుందరమైనది, ఇక్కడ అజ్ఞాతయోధుడిగోరి వద్ద రేపు నెహ్రూ పుష్పమాల ఉంచుతారు. ఇది అమెరికనులకు పుణ్యక్షేత్రంవంటిది. ఈ గోరిదగ్గిరికి మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఎంతోమంది ప్రసిద్ధులు వచ్చి అంజలిచేసి వెళ్ళారు. అనేక లక్షలమంది అమెరికనులు అమెరికాలో అన్నిప్రాంతాలనుంచీ తీర్థయాత్రకు వచ్చినట్లు ఇక్కడికి వచ్చిపోతూఉంటారు.

ఆర్లింగ్టను శ్మశానభూమిలో 70 వేల గోరీలున్నవి ఇంత పెద్దదీ ప్రసిద్ధమైనదీ అయిన శ్మశానం అమెరికాలో మరేదీ లేదు ప్రసిద్ధ సైనికాధికారులూ, రాజకీయోద్యోగులూ, ఒక అమెరికా అధ్యక్షుడూ, చరిత్ర ప్రసిద్ధులైనవారనేకులు ఇక్కడ పాతిపెట్టబడ్డారు కాని ఇక్కడ పాతిపెట్టబడ్డవారిలో ఎక్కువమంది యుద్ధంలో మరణించిన సాధారణ సైనికులు. ఈ శ్మశానం విస్తీర్ణం 400 ఎకరాలు మించి ఉన్నది

కెనడాలో నెహ్రూ కార్యక్రమం

24 న ఉభయ శాసనసభల సమావేశం ప్రసంగం

ఒటావా, అక్టోబరు 11 – అక్టోబరు 24 వ పండిట్ నెహ్రూ కెనడా పార్లమెంటులోని ఉభయ శాసన సభల ఎదుట ప్రసంగం చేస్తారని కెనడా ప్రభుత్వ విదేశ వ్యవహార శాఖవారు నేడు అధికార ప్రకటన చేశారు.

అక్టోబరు 23 ఆదివారంనాడు నెహ్రూ ఒటావా చేరి అక్కడ రెండురోజులుండి టారు నవంబరు 2, 3 తేదీలలో అనధికారికంగా ఆయన వాన్కూవరు పర్యటన చేస్తారు.

కెనడా పర్యటనలో భారత ప్రధాని వెంట శ్రీమతి విజయలక్ష్మీ పండిట్, శ్రీమతి ఇందిరా గాంధీ, భారత విదేశాంగ శాఖ ప్రధాన కార్యదర్శి సర్ గిరిజాశంకర బాజ్‌పాయ్, నెహ్రూ స్వంత కార్యదర్శి మత్తయ్, బ్రిగేడియర్ డి. చౌధరీ, ఉన్నివారియర్ గార్లుంటారు.

అక్టోబరు 22న నెహ్రూపోర్టు ఎరీకు వద్ద కెనడా ప్రదేశంలో నయాగరా ఫాల్స్ పార్కు ద్వారా మోటారుపై ఓంటారియో వెళ్లి ఆ రాత్రికి అక్కడుండి, ఆదివారం మధ్యాహ్నంనుంచి మోటారుపై టోరాంటోలోని మోల్సన్ విమానకేంద్రం చేరి విమానంమీద ఒటావాలోని రాక్ క్లిఫ్ విమానకేంద్రం చేరుతుంటారు. కెనడా ప్రధాని లాయిసెంట్‌లారనీటు ఆయనకు విమానకేంద్రంవద్ద స్వాగతమిస్తారు

కెనడా గవర్నరు జనరలు దంపతుల అతిథులుగా నెహ్రూ ఆయన పరివారమూ రిడోహాలులో బసచేస్తారు.

మర్నాడుదయం భారత హైకమిషనరు గృహంలో నెహ్రూ పత్రికా విలేఖరులతో అనధికార గోష్ఠి జరుపుతారు.

ఆ రోజు మధ్యాహ్న భోజనానంతరం నెహ్రూ కామన్సు భవనంలో ఉభయ శాసన సభాసభ్యుల సమక్షంలో మాట్లాడుతారు. ఈ ప్రసంగం రేడియో ద్వారా ప్రసారంచేయబడుతుంది.

సోమవారం రాత్రి కెనడా ప్రధాని నెహ్రూ గౌరవార్థం విందు చేస్తారు మంగళవారం నాడు మధ్యాహ్నం విదేశాంగ మంత్రి లెస్టర్ పియర్సన్ నెహ్రూకు ఆతిథ్యం ఇస్తారు. ఆ సాయంకాలం భారత హైకమిషనరు భవనంలో సన్మానం ఏర్పాటు చేయబడుతుంది.

బుధవారం ఉదయం నెహ్రూ రాక్ క్లిఫ్ విమాన కేంద్రం వద్ద బయలుదేరి చికాగోవచ్చి మళ్లీ అమెరికా పర్యటన కొనసాగిస్తారు

నవంబరు 2 న విమానం పై నెహ్రూ వాంకూవరు చేరి బ్రిటిషు కొలంబియాలోని భారతీయులను కలుసుకొంటారు వాంకూవరు మేయరు ఆ రాత్రి నెహ్రూ గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తారు

మర్నాడు నెహ్రూకు నగర స్వాతంత్ర్య సన్మానం జరుగుతుంది. ఈ సందర్భంలో స్థానిక రక్షణ దళాల వారు గౌరవ విన్యాసాలు చేస్తారు.

మధ్యాహ్నం భోజనం ముగించుకొని నెహ్రూ అమెరికాకు తిరిగి వస్తారు.

ప్రపంచ రాజకీయవేత్త, స్వతంత్ర ఆసియా ప్రతినిధి పండిట్ నెహ్రూ

—అమెరికన్ పత్రికల ప్రశంసలు

వాషింగ్టన్, అక్టోబరు 11.

నేటి రాత్రి నెహ్రూకు స్వాగతం ఇవ్వడానికిగాను అధికార సన్నాహాలు జరుగుతూ ఉండగానే అమెరికను పత్రికలు నెహ్రూకు అఖండ స్వాగతం ఇచ్చినవి

వాషింగ్టనులో ప్రచురింపబడే దిన పత్రికలన్నూ, విమానటెలిఫోన్ద్వారా న్యూయార్కు మొదలైన నగరాలనుంచి ఇక్కడికి చేరిన అనేక పత్రికలన్నూ నెహ్రూ బొమ్మ ముఖచిత్రంగా ప్రచురించి, ఆయనను "స్వతంత్ర ఆసియా ప్రతినిధి" అనీ "భారత స్వాతంత్ర్యసమర నాయకుడు" అనీ వర్ణించినవి

పత్రికలన్నీ నెహ్రూపై కురిపించిన ప్రశంసావర్షంలో ప్రధానాంశమేమంటే ఇండియా విధానాలను విమర్శించే పత్రికలుకూడా నెహ్రూను "ప్రపంచ రాజకీయవేత్త" అనీ, "అంతర్జాతీయవాది" అనీ కొనియాడినవి

వాషింగ్టనుపోస్టుపత్రిక మొదటిపేజీలో 8 కాలముల వ్యాసం ప్రచురించి ఈ విధంగా అన్నది.

"అత్యధికజనాభాగల కమ్యూనిస్టేతర దేశానికి నాయకుడున్నూ, కొత్తగా స్వాతంత్ర్యం సంపాదించిన ఆసియాప్రజాళికి ప్రతినిధిన్నీ అయిన నెహ్రూకు సమస్త గౌరవాలూ వచరించడానికి ట్రూమన్ మొదలుగాని అధికారవర్గం వారందరూ ఆత్రపడుతున్నారు నవంబరులో స్వదేశానికి తిరిగిపోయేలోగా నెహ్రూకు అమెరికామీద కొత్తగౌరవం ఏర్పడి, అమెరికా ప్రజలనూ విధానాలనూ ఆయన మరింత బాగా అవగాహన చేసుకోవడం జరుగుతుందని అధికారుల ఆశ."

"మనలను గురించి లోగడ నెహ్రూ చెప్పినది" అనే శీర్షికతో ఈ పత్రిక నెహ్రూ అదివరలో అమెరికాను గురించి అని ఉండినమాటలను ఎత్తి అచ్చువేసింది ఈప్రచారాలు సామ్రాజ్య వాదంమీదా, ఫాసిజంమీదా, అనేకరకాల వ్యక్తిపాలమీద నెహ్రూకుగల ద్వేషాన్ని చక్కగా చాటుతున్నది

ఈపత్రిక సంపాదకీయంలో నెహ్రూ తనదేశాన్ని వ్యవస్థాపించిన వాడనీ, ప్రజాదరణ పొందడంలో ఈయనకు సాటివచ్చినవాడు గాంధీజీ ఒకడేననీ, ఆయనా అమెరికనులూ ఒకరినొకరు అర్థం చేసుకోవలసి ఉన్నదనీ, ఆయన ప్రపంచశాంతికి దోహదంచేయగలరనీ ఆయనతో ఏవిధంగా వ్యవహరించాలో ఆయన చెప్పే మాటలు విని తెలుసుకోవాలనీ వ్రాసింది.

గత రెండేళ్ల కాలంలోనూ నెహ్రూతో సమావేశమగల రాజకీయ నేతలు అమెరికాకు చాలా మంది వచ్చారు గాని వారి రాక కీర్తిని ప్రాముఖ్యం నెహ్రూ రాకకు అనేక పత్రిక లిచ్చినవి కొన్ని పత్రికలు విజయలక్ష్మీ పండిట్‌ను కూడా ప్రశంసలలో చేర్చినవి ఒక పత్రిక ఈమె చిత్రాన్ని పరిశీలించి దానిని పెద్దగా ప్రచురించింది.

"న్యూయార్కు టైమ్సు" పత్రిక సంపాదకీయంలో నేడు నెహ్రూ రాకను గురించి వ్రాస్తూ, గత రెండు సంవత్సరాల కాలంలో నెహ్రూ సాధించిన అఖండ విజయాలను మాటిమాటికి పేర్కొన్నది అనే వంటే ఇండియా విధిజ్ఞానంతరం సాగిన మత కలహాలను విజయవంతంగా అధిగమించడం; ఆసుమీద ఆసియా వాసులకు అనధికార నాయకుడుగా గణన తెచ్చుకొనడం ఇండియాను బ్రిటిషు కామన్వెల్తులో ఉంచుతూనే రిపబ్లికుగా నిర్మించగలగడం

"అయితే కాలక్రమాన ఈయన అమెరికనుల ఆదరానికి పాత్రం కావడానికి ఆయన రాజకీ విజయాలు కాక ఆయన సుగుణాలు కారణం కావచ్చును. నాయకత్వం ఆయనకుండి ఇతరులకు సంక్రమించిన తరువాతకూడా ఒక గొప్పవ్యక్తిగా ఆయన కీర్తి నిలిచి ఉండగలదు," అని ఈ పత్రిక వ్రాసింది.

ఈ పత్రిక రాజకీయ విశేషాలు వాషింగ్టనునుంచి ఈ విధంగా వ్రాశాడు "కామన్ అమెరికా కడమీద మొట్టమొదటి సారిగా ఆసియాఖండంటికి రాజకీయ ప్రముఖుడుగా ఎంచదగిన వ్యక్తిని చూడబోతున్నామని అధికార వర్గాలవారు గ్రహిస్తున్నారు. ప్రాచ్యంలో అభివృద్ధి చెందే జాతీయోద్యమాలతో ఎట్లా వ్యవహరించాలో సరిగా తెలియని వీరు నెహ్రూరాక విజయవంతం కావాలని ఆదుర్దా పడుతున్నారు. అమెరికాయొక్క వలసవిధాన వ్యతిరేక వైఖరి నెహ్రూకు పూర్తిగా సమ్మతమే చైనాలోని కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించడం మొదలైన విషయాలలో నెహ్రూకూ అమెరికా ప్రభుత్వానికీ వ్యత్యాసాలు లేకపోలేదు నెహ్రూ నిష్కర్షగా అనే మాటలను అపార్థం చేసుకోకుండా ఉండాలంటే ఉభయపక్షంవున్నూ ఓర్పుతో ఆత్మవివరణ చేయవలసి ఉంటుంది.

"1930 లో నెహ్రూ అమెరికాను గురించి కొన్ని భావాలు ఏర్పరచుకొన్నాడు ఈలోగా ఇండియావలెనే అమెరికాకూడా అనేకవిధాల మార్పులకు లోనైన సంగతి మన అధికారులు నెహ్రూకు తెలియజెప్ప గోరుతున్నారు పశ్చిమ యూరపు పునరుద్ధరణపట్ల అమెరికా ఆసక్తి చూపుతున్నప్పటికీ, వలస విధానాన్ని కొనసాగించడం జూడడంలేదనీ, ఆసియాలో జరిగే రాజకీయ పరిణామాన్ని అమెరికాకు సర్లక్ష్యం లేదనీకూడా రుజువుచేయ గోరుతున్నారు"

నెహ్రూకు ట్రూమన్ దంపతులవిందు

వాషింగ్టన్, అక్టోబరు 12 భారత ప్రధాని నెహ్రూకు ట్రూమన్ దంపతులు నిన్న సాయంత్రం ఇచ్చిన విందులో ఈ క్రిందివారు పాల్గొన్నారు. (1) అమెరికా సుప్రీంకోర్టుప్రధానమూర్తి ఫ్రెడ్ విన్సన్, ఆయన పతి, ప్రజాప్రతినిధులసభ అధ్యక్షుడు కాంగ్రేబర్న్, విదేశాంగ మంత్రి డీన్ ఎచిసన్, ఆయనపతి, రక్షణమంత్రి జాన్సన్, సెనెటర్ కోనల్లీ, ఇండియాలోని అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్. (యు ప్రె)

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 12:

బంగారు – నిండి నేటి మధ్యాహ్నం 1 గంటకు పవరను 1–8 ఎడ్వర్డు బొమ్మ నేల్బుటాక్సుతోసహా తు 76–0–0 వెట్లా బంగారు తులం 113–8–0 మాసబంగార 110–8–0 కీమవెండి తులం 100–8 (రెడి 166–0–0 వెండి తులం 1 కి 1–11–0

ఆముదం

(500పౌన్లు) గల కాంట్రాక్టుకి 290టు29ర

రాష్ట్ర వార్తలు

మంగళగిరి

స్థానిక పోలీసులు అక్టోబరు 1-న నిడుమర్రు గైల్వేగేటు సమీపంలో ఒక జాదగృహమును సోదాచేసి, ఆవుల సూర్యనారాయణస్వామి, జూలూరు వెంకయ్య, కోటయ్య, గెట్టం గోపాలం, కాటాబత్తుల సాంబయ్య ఎం కోటిరెడ్డి, పయ్యన్ బాబూపాహిల్‌లను అరెస్టు చేసి, రూ 21 3-6 స్వాధీనం చేసికొనిరి.

జాంద్రపేట

సుప్రసిద్ధ ఆయుర్వేద ప్రముఖులు జాంద్రపేట చూర్ణం నిర్మాతలు అగు డా॥ గుత్తి వెంకయ్య అందు నన్నవారు విజయదశమినాడు శ్రీ మహీషాసురమర్దనీ మహోత్సవము వైభవముగా జరిపిరి. పూజలు, భజనలు, రాత్రి కనులపండువుగా ఊరేగింపు జరిగెను. ఈ ఉత్సవము చూచుటకు ఈ తాలూకాలో పలు గ్రామములనుండి అనేక వేలమంది వచ్చిరి. వారందరికి గుత్తి నాగయ్య సోదరులు తగు వసతులు గల్పించిరి.

గుంటూరు

స్థానిక జ్యోత్స్న సమితి యాజమాన్యాన విజయదశమినాడు అంబజీపూడి నరసింహశర్మగారి అధ్యక్షతను కవితాగోష్ఠి జరిగెను. సమితి అధ్యక్షుడు దామరాజు పుండరీకాక్షుడుగారు కవులు నిర్విచారముగా లోకమునకు తమ ఉత్తమ రచనలను అందించవలసిన ఆవశ్యకత యీ రోజులలో ఎంతైనవుందని, అందుకుగాను ఆంధ్ర దేశంలో కవుల కొక ఆశ్రమం అవసరం అట్టి ఆశ్రమాన్ని నిర్మించటానికి మనమందరం పూనుకోవాలి" అని నుడివిరి ఈ అభిప్రాయంతో సభ్యులంతా ఏకగ్రీవంగా అంగీకరించి అట్టి ఆశ్రమ నిర్మాణానికి కృషి చేయుటకుగాను కలవగుంట సరసింగరావు, దేశిరాజు కృష్ణశర్మ, వానిలాల సోమయాజులుగార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించారు మిన్నకంటి గురునాథ శర్మగారు తమ భాగవత రచనలోని శాంతి భాగమును చదివి వ్యాఖ్యానించారు. పంగునామముల రామచంద్రరావుగారి పద్యములను రాయసం సుబ్బారావుగారు, దేశిరాజు కృష్ణశర్మ, పిల్లలమర్రి వెంకట హనుమంతరావు, వానిలాల సోమయాజులు, పి వెం ప్రసాదరావు, 'ఓంకారి' రాయసం సుబ్బారావుగార్లు తమతమ రచనలను చదివిరి. పుల్లాభొట్ల సీతారామయ్యగారి వందనములతో కార్యక్రమము ముగిసెను.

విజయనగరం

ఉంగాపట్నంలో హరిజన దినోత్సవం నాడు పసుమర్తి వీరభద్ర స్వామిగారి అధ్యక్షతను సభ జరిగెను. అధ్యక్షుడు ప్రభుత్వము సారి జనుల మేలుకు చేసిన చట్టములు గురించి ఉపన్యసించిరి. పి. వెంకట సుబ్బారావు గారు పరిసుక్రత గోహత్యా గోమాంస భక్షణా నిషేధన, విద్యావిధానం గురించి ఉపన్యసించిరి తహసీల్దారు మునిసిపల్ కమిషనరుగార్లు తదితరులు కూడ ఉపన్యసించిరి హరిజనులు తమ బడి పిల్లలకు మధ్యాహ్నం వేళ భోజనం లేదని పెంచపెట్టుకొనుటకు ప్రభుత్వమునకు తెలిపెదనని వీరభద్రస్వామిగారు చెప్పిరి.

విజయనగరం పౌర యువజన సంఘం యాజమాన్యమున కమ్మవారి వీధిలో అక్టోబరు 2 న పసుమర్తి వీరభద్రస్వామి గారి అధ్యక్షతను పి. వెంకట సుబ్బారావుగారు వయోజన విద్యాలయమును తెరచిరి ఎస్. ఎల్ నరసయ్య, రామశాస్త్రి, ఉపన్యసించిరి. వారణాసి సూర్యనారాయణ గారు తమ ఖాళీ స్థలం ఉచితంగా బడికి యిస్తానని వాగ్దానము చేసినట్లు అక్కింతల సత్యనారాయణగారు సభలో చెప్పిరి. పి రామారావుగారు తాత్కాలికముగా తమ యింటిలో బడిపెట్టెదాన వచ్చునని వాగ్దాన మిచ్చిరి. సంఘ కార్యదర్శి కృష్ణప్పగారు వందనములతో సభ ముగిసెను

హిందూపురం

హరిజన దినోత్సవంనాడు ఈ వూరి హరిజనవాడలో డి. కె పతిగారి అధ్యక్షతను సభ జరిగెను అధ్యక్షుడు ఈ రోజు ప్రాముఖ్యమును వివరించెను. నూనెమిల్లు యజమానులు కె. ఆర్. కృష్ణయ్యశెట్టి, శ్రీనివాసయ్య శెట్టిగారలు ఆయుధపూజ చేసి తమ మిల్లులో పనిచేయు హరిజన కూలీలకు సుమారు రూ 700/-లు విలువ చేయు గుడ్డను బహూకరించిరి ఈ పట్టణ పోలీసుస్టేషను, తాలూకా పోలీసుస్టేషను, హంజా స్కూలు కాలేజులలోను, మిల్లులలోను, ఇతర పారిశ్రామిక కేంద్రములలోను ఆయుధ పూజా మహోత్సవము వైభవముగ జరుపబడినవి

ఇచ్చట ప్రజలు పంచదార దొరకక మిక్కిలి ఇబ్బంది పడుచున్నారు. మూటగు రూ. 19/-ల చొప్పున అమ్మబడుచున్నదని తెలిసినది

రాయదుర్గం

ఇక్కడ 10 రోజులుగా వేదాంత విషయమై వేదాంతం లక్ష్మయ్యగారు ఉపన్యాసములు చేసిరి రాజకీయాలకు వేదాంతానికి ఆర్థిక శాస్త్రానికి చాలా సన్నిహిత సంబంధమున్నదనీ, యీ అవినాభావ సంబంధం లోపించినదానివల్లనే భారతదేశానికిముప్పు వాటిల్లినదనిరి ఆర్థికంగా దేశం బాగుపడినా, ఆత్మశాంతిలేనిదే ప్రజలు బాగుపడరని, గాంధిమహాత్ముని దివ్య సందేశమే సందేశానికి ప్రజలకు కర్తవ్యమనీ నుడివిరి. కమ్యూనిజం అర్థధర్మమునకు పూర్తిగా విరుద్ధమనీ, కూకటి వేళ్లతో యీ చీడపురుగును తీసివేయనిదే దేశంబాగుపడదనిరి దసరా సందర్భంలో 10 దినాల పాటు అర్థధర్మమును బోధించినందుకు తేకలకుంట చిన్నకృష్ణయ్యగారు లక్ష్మయ్యగారిని అభినందించిరి స్వ వి

జాతీయ భాష భవిష్యత్తు

దక్షిణాదివారిపైననే ఆధారపడి ఉన్నది

మదరాసు, అక్టోబర్ 10 భారత దేశ జాతీయ భాషగా హిందూస్తానీ భవిష్యత్ దక్షిణాదివారిపై ఆధారపడియున్నదనియు, ప్రతియొక్కరు హిందీని అభ్యసించి తద్వారా దేశసేవ చేయవలెనని యు దినమణి పత్రికా సంపాదకుడు శ్రీ ఎ యస్. శివరామన్ విజ్ఞప్తి చేసిరి

తిరువల్లిక్కేణి హిందూస్తానీ ప్రచారసభవారి హిందూస్తానీ సప్తాహోత్సవమునకు అధ్యక్షత వహించుచు శ్రీ శివరామన్ హిందూస్తానీ భవిష్యద్భివృద్ధిని నిర్ణయించవలసినది దక్షిణాదివారని అన్నారు హిందుస్తానీ పరిపూర్ణ అభివృద్ధి చెందలేదు. అభిమానఅభ్యసించి సౌందర్యమును సంపాదించి సక్రమమార్గములలో అభివృద్ధి చేసి పేరు సంపాదించవలెనని అన్నారు

సంస్కృతి ధూయిష్టమైన హిందీ ఉద్యమమునకు మేము అంగీకరించము. అనేకవిషయములలోవలెనె ఈ విషయంలో కూడ మేగుమహాత్ముని అనుసరించెదము అనికూడ శ్రీ శివరామన్ అన్నారు.

హిందీప్రచారక్ శ్రీమోహన్ ఫ్రాన్సిస్ శ్రీ శివరామన్‌కు స్వాగతమిచ్చిరి, శ్రీ జి శ్రీనివాసన్ హిందీయా తమిళమా అనే విషయమునురించి హిందూస్తానీలో మాట్లాడిరి హిందూస్తానీ ప్రచారసభవిద్యాకార్యదర్శి శ్రీ యస్. ఆర్ శాస్త్రిగారు దక్షిణ దేశములో హిందూస్తానీ ఉద్యమమును వివరించిరి శ్రీ తివారీ అభినందనలతో సభ ముగిసెను

ఉయ్యూరులో ఆంధ్రకిసాన్ నాట్యమండలి స్థాపన

ఉయ్యూరు, అక్టోబరు 9 జాతీయ కాంగ్రెస్ ప్రచారంకోసము, ఆర్థిక, రాజకీయ, సాంఘికరంగాలలో విప్లవ ప్రచారమునకు దోహదము చేయుటంకోసము ఈ నెల 6 వ తేదీన జాతీయోద్యమాలు గల యువకులు చొప్పరపు సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై "ఆంధ్ర కిసాన్ నాట్యమండలి" అను నాటకసంస్థ నిక్కడ స్థాపించారు. కనక మేడల వెంకట్రామయ్యగారు అధ్యక్షులుగాను, పెన్నేరు రామారావుగారు కార్యదర్శిగాను, కోశాధిపతిగా చొప్పరపు వెంకటేశ్వరరావుగారు, ఎన్నుకోబడ్డారు.

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో కాంపౌండర్లకు శిక్షణ

కర్నూలు, అక్టోబరు 9 చెన్నరాష్ట్ర వైద్యశాఖాధికారి నిఘార్సులప్రకారం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో కాంపౌండర్లకు శిక్షణయిచ్చుటకు ప్రభుత్వము వారు దానిని కేంద్రంగా గుర్తించివారు ఇక్కడ శిక్షణపొందు రగు విద్యార్థులకు ప్రభుత్వ వేతన మివ్వబడును. యీ కేంద్రం ఈ నెలలో ప్రారంభించబడును. (స్వ వి)

రత్నం మెమోరియల్ చదరంగపు పోటీల

స్త్రీల పోటీల ఫలితాలు

చెన్నపట్నం, అక్టోబర్ 10 చెన్నపురి ఆంధ్ర మహాసభ వారు విక్టోరియా పబ్లిక్ హాలులో 6 వ తేదీ నుంచీ నిర్వహిస్తున్న రత్నం మెమోరియల్ చదరంగపు పోటీలలో స్త్రీల పోటీ ఫైనల్స్ నిన్న జరిగినది శ్రీమతి భామాస్వామినాథన్ గారు గెలిచారు. ఆడిన 8 ఆటల్లోను ప్రత్యర్థి కమలాబేని గారిని ఈమె ఓడించినది పురుషుల పోటీ ఫైనల్సు 12 వ తేదీన జరుగుతవి.

మద్రాసు మంత్రివర్గి సమావేశం

మదరాసు, అక్టోబరు 11 మదరాసు మంత్రిమండలి నేడు ప్రభుత్వ కార్యాలయములో ప్రధాని శ్రీ పూసపాటి కుమారస్వామిరాజా అధ్యక్షతను జరిగినది

విద్యుచ్ఛక్తి వ్యవస్థలను వేళవరచుకొనుబిలు ముసాయిదానూ జమీందార్లకు పరిహారమునుండి అడ్వాన్సులు చెల్లించుటకు అవసరమగు సవరణబిల్లు ఆమోదించినట్లు తెలియుచున్నది

ఈ బిల్లులు ముసాయిదా తయారు అయిన వెంటనే ప్రకటింపబడును. ఈ బిల్లులు రెండూ నవంబరు 7 నుండి జరుగు అసెంబ్లీ సమావేశములో ప్రతిపాదింపబడరని కూడా తెలియుచున్నది

మంత్రిమండలి ప్రజారక్షణ ఆర్డినెన్సు పై హైకోర్టువారు ఇచ్చిన తీర్పు ఫలితముగా ఏర్పడిన పరిస్థితినికూడ పరిశీలించినట్లు తెలియుచున్నది వారి తీర్పు సవరించి విడుదలచేయబడే ఖైదీలు ఎవ్వరూ లేరని తెలియుచున్నది.

మదరాసు అసెంబ్లీ సమావేశం

మదరాసు, అక్టోబరు 11 మదరాసు అసెంబ్లీ నవంబరు 7న సమావేశమవుతుందని తెలియుచున్నది

'చికాకోలు' పేరు మార్పు

మదరాసు, అక్టోబరు 11 విశాఖపట్నం జిల్లాలోని చికాకోలు గ్రామము, చికాకోలు తాలూకా పేర్లను 'శ్రీకాకుళము' గ మార్చవలెనని మదరాసు ప్రభుత్వము వుత్తర్వు చేసినది.

ఉద్యోగ వార్తలు

డాక్టర్ ఎ యన్ మన్నాడియార్ యాక్టింగ్ సర్జన్ జనరలు అక్టోబరు 11 నుండి 2 నెలలు 11 రోజులు కలవోసగ పెడిరి.

కాకినాడ కాటన్ స్కీము అసిస్టెంటు కాటన్ స్పెషలిస్టు శ్రీ యస్. మయాందిపిళ్లై (నరసారావు పేట) 2 నెలలు కేలవు ఇవ్వబడిరి

గుంటూరు జిలా వ్యవసాయోద్యోగి శ్రీ యం. రామమూర్తికి 2½ నెలలు శెలవొసగిరి

మంత్రుల పర్యటన

మదరాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ సి పెరుమాళ్ స్వామి రెడ్డిగారు 17 తేదీన కాలికట్ 18 నైనాడ్ 19 పెల్లి చెరి పర్యటించి 20 తేదీ ఉదయం తిరిగి వచ్చెదరు

నీలం సంజీవ రెడ్డి గారు అక్టోబరు 12 ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లి 22 వ తేదీ మద్రాసు వచ్చెదరు.

కీ॥శే॥ పి.వి.జి భాస్కరమూర్తిగారు

కాకినాడ, అక్టోబరు 9 కాకినాడ అసిస్టెంటు ప్రాసిక్యూటరు శ్రీ పి. వి. జి. భాస్కరమూర్తిగారు యీ నెల 8 న టైఫాయిడ్ జ్వరంతల్ల దివంగతులైనారు మరణించునప్పటికి వారి వయస్సు 40 సంవత్సరములు. వారికి భార్య నలుగురు పిల్లలు కలరు. (స్వ వి)

వివేకానంద కళాశాలలో సరస్వతీవిగ్రహ ప్రతిష్ఠాపన

విద్యార్థులకు ప్రధానన్యాయమూర్తి హితవు

మదరాసు, అక్టోబరు 11 మతరాహిత్య శక్తిపట్ల అన్నా, రాజ్యమన్నా వానిలోని శక్తులకు మతంతో సంబంధములేదనిగాని, విజ్ఞానమును విడనాడవలెనని తీర్థకుకాదు అని ప్రధానన్యాయమూర్తి అన్నారు.

నిన్న సాయంత్రం వివేకానంద కళాశాల హాస్టలులో సర్వస్వతీ విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భమున జరిగిన పాట కచ్చేరికి అధ్యక్షతవహించిన ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి వి. రాజమన్నారు విద్యార్థులు కేవలం పుస్తకాధ్యయనతో తృప్తిపడక విజ్ఞానమును సంపాదించుకోవాలి ప్రపంచంలో సంగీతంలేని విజ్ఞానం అంటూనే లేదు అని అన్నారు.

ఈ సందర్భమున విద్వాన్ ఆర్కాట్ రామానుజ అయ్యంగార్, పాల ఘాట్ మణి, మామ్మూర్ కృష్ణన్‌ల ప్రక్కవాద్యములతో అద్భుతమైన పాట కచ్చేరి చేసిరి.

శ్రీరాజమన్నార్ మాట్లాడుచు ఇట్లు చెప్పిరి సాయంత్రం మహాగాయకుని పాట వింటూవుంటే అగోచరమైన ఆనందంకల్గినది. నేటి గాయకులు భారతదేశంలోని గాయకశ్రేష్ఠులలో నొకరు సంప్రదాయసిద్ధమైన సంగీత ప్రచారమునకు భగవంతుడు వారికి దీర్ఘ ఆయురారోగ్యమొసగుగాక. కాలేజీహాస్టలులో సరస్వతీ విగ్రహమును ప్రతిష్ఠించుట కళాశాల ఆధ్యాత్మిక సంప్రదాయాను సరణగా వున్నది అని అన్నారు.

కార్యక్రమముపూర్తి అయిన తరువాత కళాశాలలో బీదవిద్యార్థులకు ఉపకార వేతనము ఇచ్చుటకుగాను ఆర్యభవన్ యజమాని శ్రీచందూలాల్ శర్మ, శ్రీలాల్ చంద్ దాదాగార్లు చేరి వెయ్యిరూపాయలు విరాళమిచ్చెదమని ప్రకటించిరి

కమ్యూనిస్టులచే యిద్దరి హత్య

సికింద్రాబాద్, అక్టోబర్ 11. వీరభద్రయ్య, శేషయ్య అను యిద్దరు ఖమ్మం పెట్టు తాలూకాలో రాయన పేట వద్ద యీనెల 8 న కమ్యూనిస్టులచే కాల్చి చంపబడినారని సంస్థాన కాంగ్రెస్ కార్యాలయానికి ఒక వార్త వచ్చింది

వేపచెట్టులో పానకం

హిందూపురం; అక్టోబరు 9 గత కొన్ని రోజుల నుండీ స్థానిక పబ్లిక్ హెల్త్ ఆఫీసు ఆవరణలో నున్న ఒక వేప చెట్టు కొమ్మచీలికానీలో నుండీ ఒక విధమైన రసం స్రవిస్తూ వుంది ఇది చాల తియ్యగా వుంది ఈ రసం ఆరోగ్య దాయకమని భావించి కొందరు, త్రాగుతున్నారు. అయితే ఇప్పటికి ధార చాల తగ్గింది. (స్వ. వి)

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సమావేశం

విజయవాడ, అక్టోబరు 10 రాష్ట్రీయ స్వయంసేవక సంఘం సమావేశమొకటి స్థానిక గారిడీజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో నిన్న ఆర్. సీతారామశాస్త్రి గారి అధ్యక్షతను జరిగెను వి పార్థసారథి గారి సాయకత్వాన 800 మంది స్వయంసేవకులు సూర్య నమస్కారాలూ, దండాభ్యాసాలు ప్రదర్శించారు. పతాకవందనానంతరం పత్తే అంజనేయులుగారునమస్తే సదా వత్సలే మాతృభూమీ అనేపాట పాడడంతో కార్యక్రమం ప్రారంభమయ్యెను లక్ష్మీరాజు నిరంజనరావుగారు సమావేశ ఉద్దేశమును వివరించిరి. రాష్ట్ర సంఘ సంఘం ఆంధ్రశాఖ వ్యవస్థాపకుడు భాపూరావ్ జీ మోఘేసంఘ ఆశయము జాతిని బలవత్తర మొనర్చుటేననీ, సంఘం ప్రతిసమ్యుహ సంస్కృతి రీత్యా పరిష్కారమార్గం అన్వేషిస్తుందనీ, ఆ రీత్యా రామరాజ్యస్థాపనకు తోడ్పడుతుందనీ, ప్రజలు సంఘమునకు సన్నిహితులై సంగతి సందర్భములు తెలుసుకొనగాని, వ్యతిరేకుల దుష్ప్రచారమునకు చెవియొగ్గరాదని నుడివిరి అందరు జాతి క్షేమము నిమిత్తము నిస్స్వార్థసేవ చేయవలెనని కూడ ఆయన విజ్ఞప్తి చేసెను.

శ్రీ విజయనగరం మహారాజావారి కళాశాల

విశాఖపట్నం, అక్టోబరు 9 విజయనగరం మహారాజ వారి కళాశాలలో ఉపాధ్యాయులగు శ్రీ రాయసం సోమేశ్వరరావుగారి "భాషలు, కళాశాలల్లో వీటిస్థానము" అను ఆంగ్లవ్యాసమునకు విశాఖజిల్లా ఉపాధ్యాయ పరిషత్ వారు శ్రీసోమేశ్వరరావుగారికి బంగారు పతకము నొసంగిరి.

తీయబడినది—ఒక జీవితకాలమువరకు!

విచారణ మున్నడగు ఒక 'థ్రిల్లర్' చిత్రము!.. ఎంత రసవంతమగు సన్నివేశము, ఎట్టి మనోభావము, విచిత్రమగు ముఖవైఖరి ఇవన్నియు ఒక్క క్షణములో చిక్కి సంవత్సరముల తరబడి ప్రతిబింబిస్తూ యుంటాయి.

మనకు అమూల్యమగు ఆ చిన్న విషయాలను పగలుగాని రాత్రిగాని, ఇంటిలో పలుగాని బెలుపలగాని, కోడాక్ ఫిలింతో తేలికగా తీయవచ్చును.

కోడాక్ లిమిటెడ్
(యింగ్లండులో స్థాపితము)
బొంబాయి—కలకత్తా—మద్రాసు
బాంబాయి—కరాచి

ద్విగుణీకృతముగా పనిచేయు క్రొత్త *
ఫ్లైట్
కీటకములనన్నింటిని తక్షణమే నశింపజేసి హానియుల పర్సంటేజు రక్షణీయముగానుండును

వైద్రము మరియు పిడిటి

స్టాండర్డ్—వాక్యూమ్ ఆయిల్ కంపెనీ

Copyright

గ్లాక్సో
బిడ్డల ఆహారము

మంచి దంతములు. . సౌష్ఠవమైన అవయవములు.. .. స్థిరమైన పెరుగుదల. .. అతడు తన గ్లాక్సో ఆహారం మీద వృద్ధి చెందుతున్నాడు. అవి పరిశుద్ధతకు గ్యారంటీ కలిగి, భద్రమై, స్వాభావికమైన పాలు.

'చెంచాతో ఆహారం ప్రారంభించు నప్పుడు"
కొద్ది రోజుల్లో బిడ్డకు ఎక్కువ పనపదార్థం కావలసి వచ్చును అందుకు 3 ధాన్యముల ఆహారము పారెక్సు త్రళతమైనవి గోధుమ పెప్పని పాలు చక్కెరతో కలిపి పారెక్సు ఆహారం చిన్న చెంచాంతో యిస్తూ పనపదార్థములు క్రమేపి అలవాటు చేయండి
పారెక్సు—బిడ్డకు మొదటి పన ఆహారము

ఇండియాలో అసోసియేట్సు హెడ్ కె పాన్టర్ అండ్ కో లిమిటెడ్, బొంబాయి కలకత్తా మద్రాసు

నిజంగా ఒకప్రశాంతమైన సిగరెట్టు

పాసింగ్ షో
PASSING SHOW

4 అణాలకు 10 స్థానిక పన్నుల సవరణలకు పాత్రమగును.

PSC/128

బెంగాల్ వాటర్ ప్రూఫ్
వర్క్స్ (1940) లిమిటెడ్
కలకత్తా, బొంబాయి, నాగపూర్
హెడ్ ఆఫీసు
28 థియేటర్ రోడు, కలకత్తా

పార్కర్
కలాలు
'డ్యుయోఫోల్డు'
కొత్త డిజైను స్ట్రీంలైన్ అందమైనవి లావు 14 క్యారట్ గోల్డు పెన్నుతో సులభంగా వ్రాయవచ్చు రోల్డ్ గోల్డ్ బాణం క్లిప్పు అమర్చిన క్యాప్ బాండ్ ఇందులో చూపిన మాదిరి. రు 25/-
'విక్టరీ'
కొత్త డిజైను. సరసమైన ఖరీదు నొక్కెడు మీట అమర్చిన మెకానిజం తగినంత పొడుగుగా నుండి చేతికి బాగా అమరును, జేబులో కలమును క్లిప్పు గట్టిగా పట్టుకొంటుంది రీడు రు 18/-
(పోస్టేజీ ఆర్డర్లతో రు 3/-లు అడ్వాన్సు పంపవలెను)
పి.ఆర్. అండ్ సన్సు
లిమిటెడ్,
మద్రాసు & ఉదకమండలం.

కానలేను

తెలుగు విజ్ఞాన సర్వస్వ కార్యాలయములో కచయితలుగా పని చేయుటకు ఇద్దరు 1 చరిత్ర-రాజనీతి, బి ఏ (ఆనర్స్), 1 రసాయనశాస్త్రము, బి యస్ సి పరీక్షలలో ఉత్తీర్ణులయి తెలుగురచన చేయగల సామర్థ్యి మున్నవారు కావలెను. వేతనము నెలకు రూ 120-4-20-(క. బ.)దరఖాస్తులు "తెలుగు విజ్ఞానమితి కార్యదర్శికి - 27 యూనివర్సిటీ భవనములు, ట్రిప్లికేను, మద్రాసు" అని చిరునామా వ్రాసి 20-10-49 తేదీలోగా పంపవలెను

అన్నిరకములైన
ఇన్‌ఫ్లమేషన్‌లకు పారమసాన్
సుప్రసిద్ధ ఔషధము
హిస్టీరియా, ఎపిలెప్సీ మెలంకోలియా ఇన్‌సానిటీ, వరబలహీనతకు అనోఖముగా యిది పని చేయును ఇది పూర్తిగా హెర్బల్ పదార్థమునుండి చేయబడినది, కాని దానిని దురభ్యాసముగా తీసుకొనుటకు అలవాటుపడదు సుఖనిద్రపట్టును మంచి ఆరోగ్యమునిచ్చును 60 టాబ్లెట్ల వీసా 1 కి 5-4-0
మాత్రమే అన్నిమందు షాపులలోను, స్టోర్సులలోను దొరకును
రైల్వేగా వ్రాసి తెప్పించుకొనవచ్చు
అమెరికన్ ప్రొటెక్ట్స్ కో
లిమిటెడ్
43 ఫోర్ట్స్ వీధి బొంబాయి

వెలువోలుపై కమ్యూనిస్టుల దాడికేసు

ప్రాసిక్యూషన్ సాక్షుల విచారణముగింపు

బందరు, అక్టోబరు 9 జిల్లాలోని వెలువోలుగ్రామముపై కమ్యూనిస్టుల దాడికేసులో బందరు స్పెషల్ సెకండ్‌క్లాసు మేజస్ట్రేటు జి వి. చలపతిరావుగారు 182 మంది సాక్షులను ప్రాసిక్యూషన్ తరఫున విచారణను నిన్నటితో పూర్తిచేసిరి. డిఫెన్సుసాక్ష్యము సోమవారంనుండి ప్రారంభమగును

కోసూరు రంగారావు 108 వ సాక్షి "దాడిజర్గినరాత్రి నేను నా సోదరుడు రామకోటయ్య (ప్రా. సా 72) కోసూరు కుటుంబయ్యగారి యింటికి ఎదుటగా యున్న పొలములో పరున్నాము రాత్రి సుమారు 8 లేక 2 గంటలకు కొడాలి కృష్ణారావు యింటివైపునుండి కర్రల మ్రోతవిన్నాము. నేను రామకోటయ్య కృష్ణారావు యింటివైపుకు వెళ్ళాము. కృష్ణారావు ఆవరణలో రామకోటయ్యను కొట్టుటచూచినాను నేను దాగున్నచోటికి ముగ్గురు బ్యాటరీలైట్లను వేసిరి అప్పుడు 7, 23, 24 ముద్దాయిలను నేను గుర్తించితిని. నేను అప్పుడు యార్లగడ్డవల్లి యార్లగడ్డ కొండయ్యతో కమ్యూనిస్టులు మా గ్రామముపై దాడిచేశారని చెప్పి చల్లపల్లి వెళ్ళి పోలీసువారితో రిపోర్టుచేయమని కోరాను. నేను చూచినప్పుడు 7 వ ముద్దాయివద్ద పిస్తోలు, 23 వ ముద్దాయివద్ద బరిసె, 24 ముద్దాయివద్ద కర్ర బ్యాటరీ లైటు యున్నాయి"

దేసు వెంకట్రామయ్య (104 వ సాక్షి). - "దాడిజర్గినరాత్రి నాయింటి వెనుక ఆవరణలో పరున్నాను. రెండు గంటలకు తూర్పునుండి గలభావినబడుతున్నదని నా భార్యనన్ను నిద్రనుండి లేపెను నా కుతూహలము వేసి నేను ఛాకలి వ్యాకసూరు కోటయ్య ఇంటికివెళ్లి ఒకభాగములో దాగొన్నాను నా భార్యా పిల్లలు మాచావచ్చి కోటయ్య యింటిలోని మరొకభాగములో దాగారు నేను ఉన్నభాగానికి కమ్యూనిస్టులువచ్చి తలుపులుకొట్టి నన్ను తల్పులుతీయమని లేకపోతే యిల్లు తగులబెట్టుతామని పెదిరించారు తల్పులు తీయడంతో కమ్యూనిస్టులు యింట్లో ప్రవేశించి బ్యాటరీ లైట్లు వేశారు. నేను పారిపోవడానికి ప్రయత్నంలోయుండగా 7 వ ముద్దాయి తన పిస్తోలునుచూపి, నేను పారిపోతే పిస్తోలుతో కాల్చివేస్తానన్నాడు. నన్ను అంతట వీధిలోనికి మెడపట్టిగెంటగా సుమారు 50 మంది నన్ను చుట్టివేశారు. 7 వ ముద్దాయి అచ్చటకువచ్చాడు. పార్టీలతో నాకు ఏమీ సంబంధంలేదంటూనన్ను రక్షించాలని ప్రార్థిస్తున్నాను. 7 వ ముద్దాయి వాళ్ళతో నా చేతులు కాళ్లు విరుగగొట్టాలని చెప్పాడు. 17వ ముద్దాయి మేములవాడ భగవంతుడు నా ఎడమచేతి మీద కాలువేసి దాన్ని మెలివేశాడు. కోగంటి వెంకటేశ్వరరావువచ్చి నా ఎడమకాలును మెలివేశాడు ఆ సమూహమువద్ద కర్రలు, బరిసెలు యున్నాయి. ఆ గుంపులో 4, 5 వ ముద్దాయిలను నేను గుర్తించాను. వాళ్లంతా వెళ్లిపోయినతర్వాత నేనున్న స్థలానికి 50 గజాల దూరాన నీగ రెట్టు కాల్చుకొంటూ కూర్చున్న కోసూరు భూమయ్యనుట్టనాకు త్రాగటానికి నీళ్ళు పొయ్యమన్నాను తర్వాత నన్ను నా యింటికి తీసుకొని వెళ్లారు మరుసటి రోజున నన్ను పోలీసువారు బందరు ఆస్పత్రికి తీసుకొనివెళ్లారు

దేసు అన్నపూర్ణమ్మ 105వ సాక్షి. (104 వ సాక్షి భార్య) దాడిజరిగిన రాత్రి భయమేసి నేను నా పిల్లలు చాకలి వ్యాకసూరు కోటయ్యయింటికివెళ్ళి దాగున్నప్పుడు 7 వ ముద్దాయి నా ఆభరణముల నిమ్మని రెండు సార్లు అడిగి నేను యివ్వనందున నన్ను కాల్చివేస్తానన్నాడు నేను వానికి 8 జతల బంగారు గాజుల నిచ్చాను 7 వ ముద్దాయి నా చేతులనుండి ఒకజత గాజులను తాళి తీసుకున్నాడు. 8 పవరనుల ఎత్తు ఒక గొలుసు 8½ పవరనుల ఎత్తుగల మాత్రపు బంగారు గొలుసు యిచ్చాను. 7 వ ముద్దాయి వాటిని తీసుకొనివెళ్లాడు. ఇంట్లో బంగారు ఉంగరాలు వెండిపళ్లెం పోయినాయి"

కోసూరు వెంకటసుబ్బయ్య (107 వ సాక్షి) "దాడిజర్గినరాత్రి తల్పులు పగులగొట్టుచున్న శబ్దంవిని నా భార్యను లేపాను. కొన్ని బ్యాటరీలైట్లను చూచి యింట్లోకివెళ్ళి పెలిసెమీద కూర్చున్నాను. అచ్చట ఒకగంట వున్నాను. 7, 1, 5, 9 వ ముద్దాయిలు, యింకా ముగ్గురు అచ్చటకువచ్చారు. 7 వ ముద్దాయి నా కాళ్లు పుచ్చుకొని లాగాడు 5 వ ముద్దాయి బరిసె కర్ర చివరతో నా ఎడుర్రొమ్ము మీద పొడిచాడు 1 వ ముద్దాయి కూడా నన్ను బరిసె కర్ర చివరతో పొడిచాడు. 7 వ ముద్దాయి మగతనవారితో నా కాళ్లు, చేతులు విరుగగొట్టాలని చెప్పి నా కుడి కాలు మెలివేశాడు బయటను ఎరలో ఈలవేశారు. అంతా వెళ్ళిపోయినారు. మొన్నాడు ఉదయం నన్ను బందరు ఆస్పత్రికి చికిత్సకు పంపారు."

కొడాలి వెంకటకృష్ణారావు (ప్రా॥సా॥ 111) "నేను ఎస్టేటు సూపరింటెండెంటు నేను గ్రామకాంగ్రెసు సేవాదళ సభ్యుడను ఈ కేసులోని ముద్దాయిలు కమ్యూనిస్టులు, సేవాదళానికి వ్యతిరేకులు. దాడిజర్గినరాత్రి నేను చల్లపల్లిలో యున్నాను, యార్లగడ్డ కొండయ్య నాదగ్గరకు వచ్చి కోసూరు రంగారావు పెలువోలుపై కమ్యూనిస్టులు దాడిచేశారని తనకు చెప్పినట్లు తెలుపగా నేను పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరువద్దకు వెళ్ళి రిపోర్టుచేశాను"

(స్వ ని)

కర్నూలు జిల్లాలో ధాన్య సేకరణ

ఏజెంట్లకు ఎదురైన విపరీత పరిస్థితి

కర్నూలు, అక్టోబరు 8 ఈ జిల్లాలో ధాన్యసేకరణ విరమించి సెలదినములైనందున 3600 టన్నుల మెట్టధాన్యము 1850 టన్నుల బియ్యము సేకరణ కావలసి వుండాలి అని అధికారిక వర్గాల వెల్లడి అయినది కేంద్ర ప్రభుత్వమువారి ఆహారకార్యక్రమము ప్రకారము దొడ్డు ధాన్యము సేకరించుటకు కృషి చేయవలసియున్నదు ఈ జిల్లా ప్రస్తుతపరిస్థితి అందుకు వ్యతిరేకముగా నున్నది. ఈ ఖరీఫ్ సేకరణతిరిగి ప్రారంభించు సూచనలుకూడ కనబడుట లేదు.

కర్నూలుజిల్లా హోల్‌సేల్ స్టోర్సువారు జిల్లాలో ధాన్యసేకరణకు అధికారము పొందినప్పుడువారికి 7 లక్షల రూపాయలు స్థానిక కోఆపరేటివు సెంట్రల్ బ్యాంకు ద్వారా అప్పుయిచ్చినారు ధాన్య సేకరణచురుకుగా సాగినను గత జూలై నెలలోనే 400 టన్నుల మెట్ట ధాన్యము సేకరింపబడి, 8 లక్షల ధనము యిరుకుపడినందున యింకను దొడ్డు ధాన్య సేకరించుటకు పాధ్యపడక హోల్‌సేల్ స్టోర్సువారు విరమించుకొనిరి వివిధ స్టోరులవారు ధాన్యము తీసుకొనవందువల్లను వ్యవసాయకూలీలకు ధాన్యం రూపేణ కూలి లభించుచున్నందువల్ల హోల్‌సేల్ స్టోర్సు సేకరించిన ధాన్యము బయటికి పోవుటకు అవకాశము లేకపోయినది యిదిగాక ప్రభుత్వం ధాన్యసేకరణ మానుకొనగానే రైతులు తమ దగ్గరనున్న ధాన్యమును తక్కువ ధరలకు అమ్ముటకు ప్రారంభించిరి. అందువల్ల రేషను షాపులకు వచ్చిన ధాన్యము కొనుటకు లేక పోయిరి ఖాళీ విధముగా 8 లక్షల రూపాయలు, ధాన్యరూపముగా నిల్వయుండి, అని ఖర్చులు అను మార్గములు లేక చెడిపోవు అవకాశములు దేర్పడెను. స్టోర్సు 7 లక్షల అప్పు అట్లే యున్నందున కారు ధాన్య సేకరణలో ఉత్సాహము చూపెట్టుట మానుకొనటయేగాక ప్రభుత్వము వారు తిరిగి మంజూరు చేసిన 8 లక్షలను కూడ తీసుకొనవలేదు తమవద్ద నిల్వవున్న ధాన్యములు వేరుస్థలములకు రవాణా చేయుటకు తగినంత ఉత్తరువులు చేయవలెననియు, తాము వెచ్చించిన ధనమును చేతికి తీసుకొని అప్పులను తీర్చుటకు వీలుకలుగ చేయవలెనని హోల్‌సేల్ స్టోర్సువారు ప్రభుత్వానికి వ్రాసియున్నారు.

హరిజనులకు ఆధునిక వసతులుగల ఇండ్లు

కర్నూలు, అక్టోబరు 7 ఇక్కడి బుధవారపేటలో ఆధునిక వసతు లన్నిటితో కూడిన 84 ఇండ్లు కట్టించి హరిజనులకిచ్చుటకు ఈ పురపాలక సంఘమువారు రూ 13,000/-లు వినియోగించబోవుచున్నారు, ఇండ్లు కట్టుకొనుటకు శక్తిగల హరిజనులకు ఉచితముగా స్థలములు యిచ్చుటకు మున్సిపాలిటివారు నిశ్చయించుకొన్నను, దరఖాస్తులు పెట్టుకొన్న హరిజనులు యిండ్లుకట్టు కొనుటకు తమ దగ్గర చాలినంత ధనములేదని చెప్పినందువల్ల, మున్సిపాలిటివారు తాము కలిపెట్టిన పని పూర్తిచేయు తలంపుతో ప్రభుత్వము వారు హరిజనాభివృద్ధికి ప్రత్యేకించిన కోటి రూపాయల నుండియుండుకు కొంత సీనంత ద్రవ్యమును మంజూరు చేయవలసినదని జిల్లా హరిజనాభివృద్ధి అధికారికి, ప్రత్యేక అభివృద్ధి కాఖాదికారికి వ్రాసిరి.

స్థానిక మరాపూర్వకుల సంఘమువారికి నగల దుకాణములు కట్టుకొనుటకు రాజీకోటలో కొంతస్థలము యిచ్చుటకు పురపాలక సంఘమువారు తీర్మానించి, జిల్లాకలెక్టరుకు తెలిపిరి అట్లా ఇవ్వవీలు లేదని కలెక్టరుగారు తెలియచేసిరి

మదరాసులో సైకిల్ ఫాక్టరీ

మదరాసు, అక్టోబర్ 10: మదరాసులో సైకిల్ ఫాక్టరీ నిర్మించుచున్న హెర్క్యులెస్ కంపెనీ అంబత్తూరులో కర్మాగారమును నిర్మించుటకు నిశ్చయించిరి. కర్మాగారము వచ్చే సంవత్సరంలో పనిప్రారంభించునని తెలియచున్నది. అప్పుడు సంవత్సరమునకు లక్షసైకిళ్లు ఉత్పత్తికాగలవు.

న్యాయకార్య నిర్వాహక శాఖల విభజన

ఈతరహా కర్నూలుజిల్లాలో ప్రవేశపెట్టబడే సూచన

నంద్యాల, అక్టోబర్ 6: న్యాయ కార్యనిర్వాహక శాఖల ఈమధ్య విభజనను కర్నూలుజిల్లాలో అమలు పరచ కర్చునని యు, నంద్యాలలో ఒక అడిషనల్ జిల్లా మేజస్ట్రేటు పనిచేయవచ్చునని యు, ఈ జిల్లా జడ్జి యం రామారావు గారి చారిత్రాయ స్థానిక న్యాయవాదుల సంఘంవారు గౌరవార్థం ఏర్పాటుచేసిన సభలో వెల్లడించిరి. సభకు డిప్యూటీ కలెక్టరు, అడిషనల్ ఫస్టు క్లాసు మేజస్ట్రేటు, ప్రాంతీయ సబ్ మేజస్ట్రేటు, స్టేషనరీ సబ్ మేజస్ట్రేటు స్థానిక జిల్లా మునసబులోర్టు, మునసబుగారు హాజరైరి డి కె నాగరాజరావుగారు జడ్జిగారికి స్వాగతమిస్తూ నంద్యాలలోని వకీళ్లు కోర్టుఫీజు స్టాంపుల వరఫరా లేక అపౌకర్యములకు గురియగుచున్నారనియు, కాలూకా ట్రజరీల ద్వారా సరఫరా చేయుము ప్రస్తుతపద్ధతి తృప్తికరంగా లేదనీ విన్నవించారు. జిల్లా మునసబు కోర్టులోని పత్రములను యితర కాయితములను భద్రంగా యుంచుటకై జిల్లా జడ్జికోర్టు, కర్నూలుకు పంపుటకు బదులు, నంద్యాల మునసబు కోర్టులోనే ఒక సంవత్సరం వరకు ఉంచరలెననియు, అట్లుచేసిన న్యాయస్థానాలలోనున్న ప్రజలకు ఇక్కడనే అవసరమైన రికార్డులు లభించునని యు చెప్పిరి. కొన్ని మునసబుల క్రింద జిల్లా మునసబు కోర్టుల పెష్కారు మరియు జూనియర్ క్లర్కు రూ 8000/- నుండి రూ 5000/- వరకు ఎక్కువ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు చేసినట్లుగా మంత్రి మాధవమీనన్ గారు ప్రకటించారనియు, కాని ఇంతవరకు ఆ ఉత్తర్వులు అమలులోనికి రాలేదనియు, వెంటనే అమలుపరచవలసిందనియు కూడ కోరిరి.

జిల్లాజడ్జిగారు సమాధానమిస్తూ కోర్టుఫీజిళ్ళను సక్రమముగా సరఫరాచేయుటకు ఏర్పాట్లు గావించాలని రెవిన్యూ అధికారులకు తెలియచేస్తానని యు, మునసబు కోర్టులోని పత్రములను ప్రస్తుతము 8 కూపన్ల వరకు నంద్యాల మునసబుకోర్టులోనే ఉంచుటకు వీర్పాట్లు చేయబడునని యు చెప్పిరి

సూపర్ ఫైనల్ 1950 పరీక్షలు

ప్రైవేట్ విద్యార్థులకు సూచన

విజయవాడ, అక్టోబర్ 10: శ్రీనివాస్ మీడియట్ వంకటసుబ్బారావు కాపుగారిట్లు వ్రాసిరి. మద్రాసురాజధానిలో సూపర్ ఫైనల్ పరీక్షలకు మామూలుగా నవంబరులో దరఖాస్తులు పంపుట ఆచారముగ నుండెడిది కాని యీ ఏడు "టీచర్సు" అభ్యర్థులను, "ప్రైవేటు" అభ్యర్థులను ది 30-9-49 లోగా తమ దరఖాస్తులను పంపించవలయునని యు ది 15-10-49 తేదీలోగా ఒక రూపాయి అపరాధపు రుసుముతో దరఖాస్తులు తీసుకొనబడునని యు ది 28-9-49 గెజెట్టులో ప్రకటించిరి, ఈ విషయమును విద్యార్థులు గమనించవలయునని హెచ్చరించుచున్నాను ది 15-10-49 పిమ్మట దరఖాస్తులు అంగీకరింపబడవు.

పాపు ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం

మచిలీపట్నం, అక్టోబరు 10 · స్థానిక పాపు ఉద్యోగులు ప్రథమ వార్షికోత్సవము నిన్న అన్నాప్రగడ కాపేశ్వరరావు (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతన జరిగెను. కె. పి. వల్లిశ్వరులనుడుగారు సభకు ప్రారంభ ఉపన్యాసము చేసిరి కొడాలి ఆంజనేయులు, యం, గోపాలకృష్ణయ్య గర్రె వీరరాఘవులు గుప్త, గరికిపాటి అప్పయ్య శాస్త్రిగార్లు ఉద్యోగుల కష్టములు, వాటిని తీర్చుకొను పద్ధతులుగురించి ఉపన్యసించిరి.

అన్నాప్రగడ కాపేశ్వరరావుగారు అధ్యక్షోపన్యాసములో ఇట్లనుడివిరి: శాసన సభ్యులమైన మాకు కదా ఎన్నో సంస్కరణలు చేయవచ్చునని అనుకున్నాను. తీరా చూస్తే అనేక ప్రతిబంధకాలు వున్నాయి. మంత్రులు శాసనసభ్యులూ నూతిశాతర్ప ప్రియులైనా ఉద్యోగివర్గం వారితోకలసి రావటానికి ఎంతో కాలం పట్టుతోంది. మీ పాపు ఎంప్లాయీల చట్టము ఈ రూపంలోనైనా పాటపడటానికి సెలక్టు కమిటీలోనున్న నేను కొంత కృషి చేశాను. ఇంకా అభివృద్ధికరంగా దేశాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం దేశమంతటికీ వర్తించేట్లు చేయు తలపెట్టిన కొన్ని శాసనాలు మాకు అడ్డు తగిలినవి మళ్ళీ తరగతి గుమాస్తాపని అతి శోచనీయం సంపాదించి కుటుంబ పోషణ చేయవలసింది ఒక్కడే సంఘంలో ఒక స్థాయిని జీవితంగడపవలసివుంటుంది. సంపాదన చాలీచాలక తికమకపడుతూ వుంటాడు 'ధన మూల మిదం జగత్' పోయి శ్రమమూలమిదం జగత్ అనే న్యాయము సర్వత్ర గుర్తింపబడుతోంది తద్వారా మీ కష్టాలు అచిరకాలంలో నివారింపబడగలవని ఆశిస్తున్నాను.

కొత్త రాజధానిలో ఒరిస్సా శాసనసభ సమావేశం

గవర్నరు అసఫ్ అలీ ప్రసంగం

భువనేశ్వర్, అక్టోబర్ 10 ఒరిస్సా శాసనసభ నేడు నూతనరాజధాని భువనేశ్వర్‌లో తన మూడవ సమావేశములు ప్రారంభించింది

క్రొత్తరాజధానిలో మొదటిసారిగా సమావేశమవడం వల్ల నేగాక, విలీనసంస్థానాల ప్రతినిధులు హాజరుకావడం వల్ల కూడా ఇది చరిత్రాత్మకమైన సమావేశమని అందరూ పరిగణిస్తున్నారు నూతన సభ్యుల ప్రమాణస్వీకారం అయినతరువాత ప్రధాని హరికృష్ణ మహాతాబ్ భారత ప్రధాని నుండి, బీహార్ గవర్నరునుండి వచ్చిన సందేశాలను చదివి వినిపించారు గవర్నరు అసఫ్ అలీ 45 నిమిషాల పేపు సభికుల నుద్దేశించి ఉపన్యసించారు. క్రొత్త సభ్యులను ఆహ్వానిస్తూ, విలీనసంస్థానాల నుండి ప్రతినిధులను ఎన్నుకోకుండా, నామినేట్ చెయ్యటానికి ఆయన కారణం వివరించారు, ఎన్నికలు జరపటానికి కాష్ట్రప్రభుత్వం సుముఖంగానే వున్నదనీ, అయితే ఈవిషయంలో నిర్ణయంచెయ్యవలసినది కేంద్రప్రభుత్వమేననీ, పెద్దఎన్నికలు జరుగబోయేలోపుగా, ఈనామినేషన్లను అన్నిటినీ గవర్నరుజనరలే చేశారనీ, అసఫాలీ వివరించారు. ప్రభుత్వం అవలంబిస్తున్న కొన్ని క్రొత్తవిధానాల ఫలితంగా రైతులు పూర్వం కంటె ఎన్నోరెట్లు బాగుపడ్డారని చెబుతూ, రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం తలపెట్టిన వివిధపథకములకు తోడ్పడేటందుకు గాను రైతులు సేవింగ్సు సర్టిఫికెట్లను విరివిగా కొనవలెనని ఆయన ఉద్బోధించారు. (స్వ. వి.)

అంకబూముల్లో పశుగ్రాస సమస్య

రెవిన్యూ మంత్రివద్దకు సీతామహాలక్ష్మమ్మగారి రాయబారం

మదరాసు, అక్టోబర్ 11 వరదముంపు తిన్న ప్రాంతములలో పశువులకు మేతలేదు. గాజుల్లంక, అమ్మదాలలంక తిప్పల కట్ట కిష్కింధపాలెం గ్రామస్థుల తరఫున కనీసం ఒకటి రెండు నెలలు జమీందారీ భద్రుడు కట్టము క్రింద ప్రభుత్వ ఆక్షిగామారి భూదక్షిణ్యం కాలవలక్రింది గడ్డి లంకలలో పశువులను మేపుకొనుటకు అనుమతించి కలెక్టరుకు తగ్గ ఇప్పించవలెననికోరుచు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు రెవిన్యూమంత్రికి ఒక విజ్ఞప్తిని ఇచ్చిరి.

రెవిన్యూమంత్రి శ్రీహ సీతారామరెడ్డి గారు సావధానముగా విజ్ఞాపనను విని, మదరాసు, అక్టోబర్ 11 వరదముంపు తిన్న ప్రాంతములలో పశువులకు మేతలేదు. గాజుల్లంక, అమ్మదాలలంక తిప్పల కట్ట కిష్కింధపాలెం గ్రామస్థుల తరఫున కనీసం ఒకటి రెండు నెలలు జమీందారీ భద్రుడు కట్టము క్రింద ప్రభుత్వ ఆక్షిగామారి భూదక్షిణ్యం కాలవలక్రింది గడ్డి లంకలలో పశువులను మేపుకొనుటకు అనుమతించి కలెక్టరుకు తగ్గ ఇప్పించవలెననికోరుచు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారు రెవిన్యూమంత్రికి ఒక విజ్ఞప్తిని ఇచ్చిరి.

రెవిన్యూమంత్రి శ్రీహ సీతారామరెడ్డి గారు సావధానముగా విజ్ఞాపనను విని,



FOR 15 DAYS ONLY – ONE WRIST WATCH FREE


Same price for any design.
Each Gtd 5 Years
5 Jewels Chrome 32/ Rolled gold 38/-
7 Jewels Chrome 36/- Rolled gold 44/-
15 Jewels Chrome 52/ Rolled gold 70/-
LADIES WRIST WATCH--
In any of above design 5/- extra
ALARM TIME PIECE 5 Dial
15/ Superior 16/- Repeater 22/-
FREE-One Special quality Wrist Watch on order for any two Watches at a time Postage extra
PIONEER WATCH CO
Post Box No 11428 CALCUTTA 6

మీరు మోసపోకుండా వుండుటకు
సాధు కుట్టు దారము
క్రొత్త ప్యాకింగ్‌లో వచ్చుచున్నది

★ సినలైన "సాధు" (బ్రాండ్) కుట్టుదారమును గుర్తించుటకు ఈ క్రింది మూడు విషయములు జాగ్రత్తగా గమనింపుడు
1 లేత ఆకుపచ్చరంగు గొట్టము మీదనుట్టి పైన లేతఆకుపచ్చరంగు కాగితముతో ప్యాకింగ్ చేయబడినది.
2 పైన "సాధు" బ్రాండ్‌మార్కు రెండురంగులలో (యెరుపు, ఆకుపచ్చ) అచ్చుచేయబడియున్నది
3 ప్రతి దారపుఉండ గొట్టముపైన, 'కోహినూర్ మిల్స్ కు లిమిటెడ్" అని ఆకుపచ్చరంగులో అచ్చు కొట్టబడియున్నది
★ నకలు దారములను చూసి మోసపోకండి ★ పైన తెలుపబడిన కంగులలో అచ్చుమార్కులేని దారము. నినలైన "సాధు" బ్రాండ్ కుట్టుదారము కాదని గమనించండి "సాధు" బ్రాండ్ కుట్టుదారము తయారుచేయు వారు
కోహినూర్ మిల్స్ కంపెని లిమిటెడ్
కిల్లిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
నూలు అమ్మే హోల్‌సేలర్లు
నవాల్‌చంద్ అల్లూచంద్ లిమిటెడ్
బొంబాయి: కాంతిలాల్‌హౌస 14 న్యూ స్ట్రీన్స్‌రోడ్డు
కలకత్తా 7 స్వాలో లేన్
ఢిల్లీ సదర్ బజారు
అమ్మోదకర్ 281 బజార్ పెహర్‌సింగ్
మైసూరు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు హామత్‌లాల్ లక్ష్మీచంద్ అండ్ కంపెని. 89 మెయిన్ రోడ్ బెంగుళూరుసిటీ

గాంధీజయంత్యుత్సవాలు

హిందూపురం

హిందూపురం, అక్టోబరు 10 ఇక్కడకు మూడుమైళ్ల దూరంలోనున్న సేవామందిరంవారిచే నిన్న యిక్కడి గాంధీ జయంతి జరుపబడింది. స్థానిక పురపాలక సంఘాధ్యక్షులు కట్టా వెంకటశేషయ్యగారు అధ్యక్షులుగ వంతిరి బహిరంగ సభలో కట్టా వెంకటశేషయ్య, పప్పూరి రామాచార్యులు, పగిడి రామకృష్ణయ్యగార్లు గాంధీ జీవితాశయములను గురించి ప్రసంగించిరి సేవామందిరంవారు అక్టోబరు 2 నుండి 10 వరకు గాంధీజయంతి జరుపుతున్నారు

నుడకశిర

తాలూకా కాంగ్రెస్ సంఘంవారిచే 2 వ గాంధీజయంతి జరుపబడింది సాయంకాలం పాఠశాలద్రం వరసింగరావుగారి అధ్యక్షతను జరిగిన సభలో ఆర్. కె వాసుదేవరావు, ఎం వి వరప్ప మొదలగువారు గాంధీ జీవితాన్ని గురించి ప్రసంగించారు

చిత్తూరు

పట్టణకాంగ్రెస్ యాజమాన్యాన 2 వ తేదీనుండి 8 వరకు గాంధిజయంతి జరుపబడింది మునిసిపల్ ఆఫీసుఆవరణలో ఆర్. వెంకటరెడ్డిగారు పతాకోత్సవం జరిపారు పాయంకాలం కె. రాజగోపాలాచారిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఆర్. వెంకటరెడ్డి, కె. సి. వెంకట్రాజు, ఎస్ విశ్వనాథం గార్లు ప్రసంగించారు

తాలూకా కాంగ్రెస్ ఆధ్వర్యమున 2 నుండి 8 వరకు తాలూకా వివిధగ్రామాలలో గాంధిజయంతి జరుపబడింది జి వెంకటప్పనాయుడు, డి. శ్రీనివాసయ్యంగార్ ఆర్. వెంకటరెడ్డి, కె. సి. వెంట్రాజు, మలబాగు గోపాలన్, రాజగోపాల నాయుడు, శ్రీరాములురెడ్డి, ఎస్ విశ్వనాథం, గాలి శ్రీనివాసులు నాయుడు, మొదలగువారు ఉత్సవాల సందర్భమున జరిగిన సభలలో గాంధీ జీవితాశయాలను గురించి ప్రసంగములు చేశారు

వెంకటగిరి

తాలూకా, పట్టణ కాంగ్రెస్ సంఘాల యాజమాన్యాన 9 వ గాంధిజయంతి జరిగింది. కటికినేని కళ్యాణ రావుగారి అధ్యక్షతను జరిగిన సభలో పి. వెంకటస్వామిరెడ్డి కె మణ్యంగం, మొదలగు వారు గాంధిజీవితమును గురించి ప్రసంగించారు.

అమలాపురం

గాంధి ఆశ్రమ ప్రారంభోత్సవం 9 వ చింత నిప్పులగ్రహారంలో కె బుచ్చిరాజుగారి అధ్యక్షతన జరిగింది ఈ భవనాన్ని గాంధి నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించటానికి గాను యిచ్చారు వి బి. కూర్మనాథంగారు ఆశ్రమ మేనేజరుగా నియమించబడెను.

పెడన

పెడనబోర్డు హిందూ బాలురపాఠశాల వారు అక్టోబరు 2 వ తేదీనుండి గాంధి విద్యావారముజరిపిరి ప్రాథమికవిద్య చేసిన విద్యార్థులగురించి చల్లపల్లి అప్పారావు, యు యస్. ఆర్ కృష్ణయ్య, కె. కప్పస్వామిగార్లు ఉపన్యాసములిచ్చిరి విద్యావారాంతమున నిమ్మగడ్డ గోపాల కృష్ణయ్యగారు విద్యార్థులకు మిఠాయి, పండు, పంచిపెట్టిరి

తేనాలి

ఈ వూరి బట్టలవర్తక సమాస్థులసంఘ కార్యవర్గం ఈనెల 10 న పురపాలక సంఘాధ్యక్షుడుగ ఎన్నికఅయిన నన్నపనేని వెంకట్రావుగారిని ప్రత్యేకముగా తమ కార్యాలయానికి ఆహ్వానించి సన్మాన పత్రమును సమర్పించిరి.

మేదరమెట్ల

గుంటూరు జిల్లాబోర్డుకు ఒంగోలు తాలూకా వెలంపల్లి స్థానంనుండి ఎన్నిక అయిన కాంగ్రెసు అభ్యర్థి జాగినేని వెంకయ్యగారికి ఈ గ్రామవాసులు ఈ నెల 9 న విందును, సన్మానము చేసిరి. కర్నాటి రామనాథం, పేర్నిసుబ్బారావు మున్నే పీతారామయ్య, కర్నాటి వీరవారాయణగార్లు ఈ కార్యక్రమము నిర్వహించిరి

విద్వాన్ భమిడిపాటి అప్పయ్యశాస్త్రి గార్కి సన్మానం

పామర్రు, అక్టోబరు 9 —బ్రహ్మశ్రీ శతావధాని విద్వాన్ భమిడిపాటి అప్పయ్యశాస్త్రి గారికి గుడివాడలో సన్మాన సంఘమొన్న జరిపబడెను. అధ్యక్షులు డా॥ అడుసుమిల్లి నారాయణరావు, కోశాధికారి ఇక్కుర్తి తిరుపతిరాయుడు, ప్రధాన కార్యదర్శి కోగంటి రుద్రావల్లి భార్జున రావు.

మదరాసు, అక్టోబరు 10: పంచదార పరిశ్రమకు రక్షణ 1950 మార్చి 31 దాకా మిలా ఇవ్వవలెనా అక్కరలేదా అను విషయమును పరిశీలించుటకు ఈనెలాఖరున సుంకముల బోర్డు అధ్యక్షుడు శ్రీ బి వి నారాయణస్వామి నాయుడు, కార్యదర్శి ఆర్. దొరసామి మదరాసు వచ్చుచున్నారు

గుంటూరుజిల్లాలో వరదలవల్ల నష్టం

ప్రభుత్వానికి కాంగ్రెస్ ప్రముఖుల విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 9. జిల్లాలో వరదల వల్ల పైగుంటూరు, గళ్లపాలెం కూలీలకు సంభవించిన విపత్తులను గురించి, వారికి అవసరమగు రక్షణ చర్యలు కలుగజేయుటను గురించి, చర్చించుటకు గాను, గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెసు యాజమాన్యాన జిల్లాలోని ప్రముఖ కాంగ్రెసు నాయకులు, కిసాన్ కాంగ్రెసు సంఘాల ప్రచారకులు, కాంగ్రెసు సేవకులు, జిల్లాబోర్డు కాంగ్రెసు సభ్యులు గోగినేని లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను ఆరండల్ పేటలో గతవారంలో సమావేశమైరి. వడింపల్లి వెంకటలక్ష్మీ నరసింహారావు, వల్లూరి రాజయ్య, కోరణు రామస్వామిచౌధరి, కన్నెగంటి సూర్యనారాయణమూర్తి భావయ్యచౌధరి, బాచిన సుబ్బారావు, నాగినేని వెంకయ్య, కల్లూరి వీరయ్య, వెనిగళ్ళ సత్యనారాయణ మొదలగు 300 మంది కాంగ్రెసు సేవకులు 9 తాలూకాలనుండి హాజరైరి గుంటూరు, ఒంగోలు, రేపల్లె, బాపట్ల తాలూకాలలో వరదలమేతకు, పంటకు, కూలీలనివాసములకు హెచ్చునష్టం కల్గినదనీ, యింకా వరదల ఉధృతం తగ్గకుండా ఉన్నదనీ, సభలో పలువురు ప్రసంగించిరి.

లక్ష్మీనారాయణగారు ప్రసంగిస్తూ, జిల్లాలో రైతాంగానికి వరదలవల్ల సంభవించిన నష్టానికి ప్రభుత్వం వెనువెంటనే సహాయపడాలనీ, అంగుళ వివిధ గ్రామాలలో నష్టపెంటో అంచనా వేసి ప్రభుత్వానికి తెల్పి, బీదప్రజల యిండ్ల నిర్మాణమునకు అవసరమగు పరికరాలు సప్లయి చేసి, వారి రక్షణకు వివిధ కాంగ్రెస్, కిసాన్, కాంగ్రెస్ సంఘాలు, వరదనివారణ సంఘాలు వెంటనే విరాళాలు వసూలు పరచవలెననీ, ఉద్బోధించిరి. వరదలవలన జిల్లాలో ప్రజలకు, పశువులకు అపారనష్టం కల్గినందున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వారికి గృహ, వ్యవసాయ, పరికరములు, విత్తనములు, పశుగ్రాసము మొదలగునవి సప్లయిచేసి, పూర్తిరీతిన రెమిషన్ యిచ్చి రైతాంగ రక్షణకు పూనుకోవలసిందని కోరుతూ తీర్మానించిరి. బస్తీ ప్రజలు, ధూస్యాములు ధనవంతులు కలిగిన బాధితుల సహాయార్థం విరివిగా విరాళాలివ్వవలసిందని కోరిరి.

కొత్త ప్రజారక్షణ బిల్లు

హైకోర్టు తీర్పు ఫలితంగా ప్రభుత్వ చర్య

మదరాసు, అక్టోబరు 11 —హైకోర్టు తీర్పు ఫలితంగా ఆశ్రీయ మెంబర్ పట్టిన ప్రజారక్షణ చట్టమును తన మార్పులు చేసి కొత్తబిలు రూపములో ఈ సారి అసెంబ్లీ సమావేశములో ప్రతిపాదించవచ్చని తెలియుచున్నది.

మదరాసు ప్రజారక్షణ చట్టమును పొడగించుచు జారీ చేయబడిన ఆర్డినెన్సు నెక్షన్ (3) తప్ప ఆశ్రీయుని హైకోర్టు తీర్పుఇచ్చినది. ఈ తీర్పు ఫలితముగా ఏర్పడిన పరిస్థితిని మదరాసు మంత్రివర్గము నేటి సమావేశములో పరిశీలించినట్లుకూడ తెలియుచున్నది

దరిమిలా న్యాయమంత్రి శ్రీ మాధవ మీనన్ విలేఖరులకు ఈ తీర్పువలన ప్రస్తుతం నిర్బంధములోవున్నవారి విషయంలో ఏమీ మార్పు జరుగదని చెప్పిరి యీ తీర్పువలన కొత్తగా పనము చేయు వరకు పాత ప్రజారక్షణ చట్టము క్రింద వలెనే వ్యక్తులను నిర్బంధించుటకు వీలులేదనికూడ తెలియుచున్నది.

ప్రధాని ప్రకటన

ప్రజారక్షణ చట్టమును ఆర్డినెన్సు ద్వారాపొడిగించుట ఆశ్రీయ మని హైకోర్టు తీర్పుసరించి అడుగగా అసెంబ్లీ సమావేశమయ్యేలోగా అవసరమైన ఎడల తన మార్పులుచేసి ప్రజారక్షణ ఆర్డినెన్సు జారీచేయబడవచ్చని మదరాసు ప్రధాని చెప్పిరి.

ద. ఇ. చిత్రకళా సంఘం

మదరాసు, అక్టోబరు 11 పై సంఘం వారు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనమునందు బహుమతులు పంచుట నిన్న గౌ॥ బి. గోపాలరెడ్డిగారు న్యూజియం థియేటరులో జరిపిరి చిత్రకారులకు, బహుమతులు పొందినవారికి సంఘంవారు అల్పాహారముల విందొసంగిరి పిల్లల చిత్రాలలో ఎక్కువ బహుమతులు అడయారు బిసెంటుస్కూలు పిల్లలకు వచ్చెను ఎస్ ఎస్ చేమకూర్ గారు స్వాగతవచనములు పలికిరి. అధ్యక్షులు ప్రసంగించుచు, ప్రదర్శనము జయప్రదంగా జరిగిందనియు, యిట్టి ప్రదర్శనములు తరుచు జరుగుచుండిన ప్రజలలో చిత్రకళపై అభిరుచి రెక్కుచై, మనవూరు ప్రదర్శనములు గూడ కలకత్తా ప్రదర్శనములవలె ఎక్కువ మందిని ఆకర్షించగలవనిరి బహుమతులు పొందినవారిని అభినందించిరి.

సివిల్ ఉద్యోగుల ప్రత్యేక రక్షణలు

పరిషత్తులో పటేల్ ప్రసంగం

న్యూఢిల్లీ అక్టోబరు 10 పండిట్ నెహ్రూ స్థానే తాత్కాలికంగా ప్రధాని బాధ్యత వహిస్తున్న సర్దార్ వల్లభాయి పటేలు నేడు రాజ్యాంగ పరిషత్తులో బ్రహ్మాండమైన ఉపన్యాసం ఇచ్చారు.

ప్రభుత్వోద్యోగాలలో వున్నవారికి ఇచ్చిన హామీలను సమర్థిస్తూ ఆ హామీలు పనికిరావని ఎరవాన్నాంటే, తాను వారి నందరిని రాజీనామాలు ఇచ్చి ఉద్యోగాలు వదులుకుని బయటకు వళ్ళవలసిందిగా ప్రోద్బలపరచడమే కాకుండా, తానుకూడా వారితోపాటు రాజీనామా పెట్టగలనని ఆయన విమర్శకుల నోళ్ళకు తాళాలు వేశారు.

నేను, ప్రధాని పండిట్ నెహ్రూ వారికి మాట ఇచ్చివున్నాము. ఆరిమతాంలో పరిషత్తులోగూడా తెలిసిన విషయమే, ప్రస్తుతం ఉద్యోగాలలో వున్నవారిని తొలగించి, వారి స్థానే కాంగ్రెసు వాలంటీర్లను నియమించి ప్రభుత్వాన్ని నడపవని తీర్మానాలు చెయ్యడం, శేలికగాని అడినకూట తప్పడం మాకు తేలికయైనపని గాదు, అని ఆయన ఈ సందర్భంలో స్పష్టంగా చెప్పారు.

ప్రస్తుతం పరిషత్తులో చర్చకుపెట్టిన ప్రతిపాదనకోరున్నతుదల్లా మీ అందరి ఎరుకతోను మేమిచ్చిన హామీటను గౌరవించవలసిందని మాత్రమే అంటూ ఆయన ఈలా అన్నారు.

కరాచి తీర్మానం అంగీకరించిన అనంతరంకాలం అంతులేకుండా మారిపోయింది. ఆ తీర్మానం ప్రభుత్వోద్యోగులంతా 500 రూపాయల తీతంతీసుకోవాలని మనం తీర్మానించాం. ఇప్పుడు రాజ్యాంగ పరిషత్తులో చాలామంది కాంగ్రెస్ వాదులు వున్నారు. వారికి రోజుకు 45 రూపాయల చొప్పున భత్యం ముట్టుతున్నది. ఇట్లా రోజుకు 45 రూపాయల ప్రకారం తీసుకుంటున్న మీరంతాగూడా కరాచీ తీర్మానానికి విరుద్ధంగానే నడుస్తున్నారు.

గాంధీమార్గం, గాంధీమార్గం అంటూ కొంతమంది జాచాలత్వాన్ని ప్రదర్శిస్తున్నారు. అట్టివారికి నిజంగాగాంధీమార్గంలో నమ్మకంవుంటే వారు రాజ్యాంగ పరిషత్తులోవుండి, పట్టి జాగ్యాలాలతో కాలయాపనచేసే దానికంటే, కాంగ్రెస్ నియమావళిని ప్రాతిపదికగా దేశాన్ని నడపడం యోగ్యం. అట్టివారికి ఈ సైన్యాలతోను, ఈ పోలీసులతోను ఏమీ పని లేదు. అందుకు చాలాఖర్చుగూడా అవుతున్నది

నేను కోరుతున్నదల్లా మీరు వాస్తవ పరిస్థితులను గుర్తించి నడుచుకోవాలనే. ఉద్యోగాల్లో వున్నారు. దేశానికి ఇన్నాళుకలాంటివాళ్లు. వారు సైనిక ధర్మిష్ఠాణులయ్యే ఏ పని మనం ఒక్కటీ చెయ్యగూడదు

సర్దార్ పటేల్ ఉపన్యాసాన్ని అంతా హర్షించారు. ఆయన ఢిల్లీకి వచ్చిన తరువాత మాట్లాడడం ఇదే మొదటిసారి.

పాక్ ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సు

పంజాబు ప్రతినిధుల నిశిత విమర్శ

లాహోర్, అక్టోబరు 10. పాకిస్థాన్ లో ప్రజాశాంతి రక్షణ ఆర్డినెన్సును జారీ చేయక్కర్లు అవాంతర పరిస్థితులేమీ లేవని, ప్రజాప్రతినిధులనుసంప్రదించకుండా యీ ఆర్డినెన్సు జారీచేయడం అక్రమమని, పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులోని పశ్చిమ పంజాబుఅనధికార ప్రతినిధులు ఎనిమిది మంది నేడిక్కడ సమావేశమై తీవ్ర అధిక్షేపణ తెలుపుతూ తీర్మానించారు

ఈ తీర్మానం నాలుగువందల పదజాలంతో కూడిఉన్నది. ఈ తీర్మానంలో పత్రికా స్వాతంత్ర్యాన్ని వాక్స్వాతంత్ర్యాన్ని, రాజకీయ అభివృద్ధిని అణచివేయుటకు ఆర్డినెన్సు జారీచేయడం అవసరమని పాకిస్థాన్ ప్రభుత్వం తలంచుట చాలా అధిక్షేపణీయం" అని తీర్మానం ప్రకటిస్తున్నది.

మద్యనిషేధ సిబ్బంది కళాశాల

మదరాసు, అక్టోబరు 10 మద్యనిషేధపు అమలు పనిని పోలీసుశాఖకు వప్పగించిన కారణమున మౌంటురోడ్, మూశేగార్డెన్సులో వుంటున్న ప్రభుత్వమద్యనిషేధ సిబ్బందికళాశాలను అక్టోబరు 31 నుండి ఎత్తివేయుచున్నారు

1948 సెప్టెంబరులో ప్రారంభించిన ఈ కళాశాలలో మద్యనిషేధ సబ్ ఇన్‌స్పెక్టర్లకు, గార్డులకు, చిన్న ఉద్యోగులకు శిక్షణ ఇచ్చేవారు. ఇంతవరకు ఈకళాశాలలో వందమంది గార్డులు శిక్షణ పొందిరి.

రేడియో ప్రోగ్రాములు

అక్టోబరు 14 శుక్రవారం

మద్రాసు (ఎ)

ఉ॥ 7-30 ఆర్. జయలక్ష్మి పాట 8 అంగ్లమున వార్తలు 8-15 ఉదయసంగీతం రికార్డులు 8-30 మద్రాసు (బి) వలెను 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 సినిమా రికార్డులు 4-30 పాశ్చాత్యసంగీతం రికార్డులు. సా 5-30 కమలా ఆనంతి కృష్ణన్ పాట. 6 ఆంగ్లమున వార్తలు. 6-20 యు వి వెంకటకృష్ణయ్యర్ ఫిడేలు 7-30 గీతమంజరి జాతి కారాయ్ మొదలయినవారి రికార్డులు, 7-45 జంత్ర సమ్మేళనం 8-15 ప్రమీలాచలం వీణ. 9 ఆంగ్లమున వార్తలు 9-15 విశ్వవిద్యాలయాలక ఆంగ్లప్రసంగం 9-30 మద్రాసు (బి) వలె.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వార్తలు 7-15 తురయార్ రాజగోపాలశర్మ రికార్డులు. 7-45 మద్రాసు (ఎ) వలె 8-30 ఇ రాయప్ప క్లారినెట్. మ. 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు గృహసుఖత, పరిపరములు ప్రసంగం సిమెంటు ఫ్యాక్టరి చూడబోవుట రూపకం. 1 మద్రాసు (ఎ) వలె. 1-50 తెలుగున వార్తలు. 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు మావూరు కర్నూలు ప్రసంగం. ఆరోగ్యసూత్రములు, అంటువ్యాధులనివారణ ప్రసంగం. పాఠశాల దినచర్య 42-5 కదంబం రికార్డులు 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు లలితకళలు చిత్రలేఖనము ప్రసంగం, సింహాచలం ఎద్దులు పాటకథ, సబ్బుఫ్యాక్టరీ చూడబోవుట ప్రసంగం, 4-30 మద్రాసు (ఎ) వలె సా 5-30 మద్రాసు (ఎ) వలె 6-30 సాయం సంగీతం రికార్డులు. 6-30 గ్రామస్థుల కార్యక్రమం, గ్రామాలలో విద్యుచ్ఛక్తి, జీవితి సౌకర్యాల అభివృద్ధి. ప్రసంగం విద్యుల్లతి భావగీతి విశేషాలు ప్రకటనలు, ధరలు. వాతావరణ వివరాలు 7-0 తెలుగున వార్తలు 7-15 ఆసియాలో పశోదయం జాతీయత అంతర్జాతీయ సమైక్యత ప్రసంగం. ఎత్తండి కృష్ణకాశ్రీ గేయం 9-30 శ్రోతలు కోరిన పాటలు రికార్డులు 10-0 భజనావళి మల్లి భార్జునరావు.

విజయవాడ

ఉ. 7-0 తెలుగున వార్తలు 7-15 మధురమణిఅయ్యర్ రికార్డులు 7-30 కవిరాయని జోగారావు వీణ 8-0 ఆంగ్లమున వార్తలు. 8-15 గీతావళి కొమరగిరి "రామతిలకం 8-30 పి చెల్లప్ప పాట మ. 12-30 మాధ్యమిక పాఠశాలావిద్యార్థులకు కథారూపం రికార్డులు 1-33 ఆంగ్లమున వార్తలు 1-40 వాద్య సంగీతం రికార్డులు 1-50 తెలుగున వార్తలు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు సా. 5-30 అన్నవరపు రామస్వామి ఫిడేలు 6 ఆంగ్లమున వార్తలు 6-20 గీతావళి కొమరగిరి రామతిలకం 6-30 గ్రామస్థుల కార్యక్రమం (మద్రాసు నుండి) 7 తెలుగున వార్తలు 7-30 చిత్రపాణి రికార్డులు 7-45 చరిత్ర కాథారములు కాపనములు నాణెములు ఆర్. సుబ్బారావు ప్రసంగం 8 కథిరాయనిజోగారావు. వీణ 8-30 పి చెల్లప్ప పాట 9 ఆంగ్లమున వార్తలు 9-15 హనుమత్సత్యాగ్రహం హరికథాకాలక్షేపం ఎన్. విశ్వనాథం.

హైద్రాబాదు

ఉ. 7-45 నాట్ మహమ్మద్ యాకూబ్ 7-50 కవాలీ రికార్డులు 8 ఆంగ్లమున వార్తలు (ఎ. ఐ ఆర్. రిలే). 8-15 స్థానిక వార్తలు ఆంగ్లమున 8-20 నేదు నూరి కృష్ణమూర్తి కర్నాటక సంగీతం 8-50 తెలుగువార్తలు 9-15 పిల్లల కార్యక్రమము తెలుగున. 'బూచివాడు' నాటిక. మనబిల్లాలు (1) వర గల్లు ప్రసంగం. గిడుతూరిమ్యూజియం. సంగీతపోటీ ఉత్తరాల సంచి. మ 12-30 దక్కన్ రేడియో కవాలీపార్టీ ఘజల్ 1 గీతాంజలి రికార్డులు. 1-30 ఆంగ్లమున వార్తలు (ఎ ఐ. ఆర్. రిలే) 1-40 భారత వైభవం రికార్డులు. 1-50 తెలుగున వార్తలు (ఎ. ఐ ఆర్) సా. రీ కమలాబాయ్ ఖయాల్ భీమ్‌ప్లాస్. 5-15 అబ్దుల్ అజీజ్ గీత్. ఘజల్. 5-30 దక్కన్ రేడియో కవాలీపార్టీ ఖంస 5 40 కమలాబాయ్ ఖయాల్ పురియాధన్సారీ 6-30 గ్రామస్థుల కార్యక్రమం తెలుగున హరిశ్చంద్ర. హరికథా కాలక్షేపం. 7 తెలుగున వార్తలు. (ఎ. ఐ ఆర్. రిలే.) 7-15 భజనగోష్ఠి. గ్రామప్రయాణం, విశేషాలు. 7-45 నవ్యసాహిత్యములోని అవిస్మరణీయ పాత్రలు. (5) కాంతం ధరణికోట శ్రీనివాసులు తెలుగు ప్రసంగం. 7-55 అబ్దుల్ అజీజ్ గీత్. 8-25 స్థానిక వార్తలు ఆంగ్లమున 8-30 దక్కన్ రేడియో కవాలీపార్టీ ఘజల్. 8-40 కమలాబాయ్ భజన. 8-50 అబ్దుల్ అజీజ్ గీత్ 9 ఆంగ్లమున వార్తలు. 9-15 అబ్దుల్ అజీజ్ గీత్. 9-55 నేదునూరి కృష్ణమూర్తి కర్నాటక సంగీతం. 10-25 వాద్యగోష్ఠి రికార్డులు 10-40 నేదునూరి కృష్ణమూర్తి కర్నాటకసంగీతం.

60 సం॥ ప్రఖ్యాతి

ఆయుర్వేద వైద్యశాల

కోరంగి, తూర్పుగోదావరి

స్థా॥పొన్నమండ లక్ష్మణస్వామిగారు

ప్రకటన

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భములో తగ్గింపు రేట్లని ఆకర్షణ చూపి "లక్ష్మణస్వామిగారి ఆయుర్వేద వైద్యశాల" పేరుతో కొందరు తమ ఔషధములను సగము రేట్లకే విక్రయించుకొనుచున్నారు గాన అట్టి మోస ప్రకటనలకు జాగ్రత్త వహింప హెచ్చరించుచున్నాము అట్టి మోస వైద్యశాలలకు మాకు ఎట్టి సంబంధమును లేదు మా సంస్థయందు తయారగు శాస్త్రీయములైన ఔషధములు కోరువారు "పొన్నమండ లక్ష్మణస్వామిగారి వైద్యశాల" కోరంగి అను అడ్రసుకే వ్రాయ ప్రార్థన వివరములకు మాకు వ్రాయుడు

విలువడు వరంగల్‌లలో ఏజంట్లు కావలెను.

మేనేజింగ్ ప్రొప్రైటరు పొన్నమండ రామకృష్ణారావు.

దయచేసి గమనించండి

ఆంధ్రదేశంలో, గుంటూరు కృష్ణా, గోదావరి, విశాఖపట్నం, జిల్లాలలోని డీలర్లు యికముందు వారి ఆర్డర్లు వివరాలకు మా హెడ్ ఆఫీసుకు వ్రాయగోరెదము

బొంబాయి: పోస్టుబాక్స్: జాకబ్ సర్కిల్

యీ ఆఫీసు క్రింది ప్రాదేశికుల అమ్మకం విషయము చూచెదరు

Godrej గోద్రెజ్

సబ్బులు,

గ్లిసరిన్-మరియు తలనూనె

నం 1: అందరందాన తెలిసిన వారు వాడువన్నె-సుందర మైనది. క్రిమిసంహారిణి

మరియు నం 2

నత్తి: అద్వితీయమైన తాతిక సబ్బు

యింకా సబ్బు కేక

కాంతల్ లింగా. ఎసి: హాయినిచ్చు చందనపు సుగంధము కోరువారికి; పేపరూనెలోని చిహ్న లక్షణములు నలయువారికి; పట్టేళ్లయొక్క చల్లదనమును హాయిని కోరువారికి

టర్కిష్ బాత్ క్రజంసబ్బు

షేవింగ్ స్టిక్ విసపైన గడ్డాలకు మృదువైన, మెత్తని కవరముల నిచ్చును

షేవింగ్ క్రీం

తలనూనె

వనస్పతి—సువాసనగంధి

గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్

వెజిటబుల్ సబ్బులను తయారుచేయుటలో ప్రప్రథమము

ఈ పుణ్యమంలో సహాయం చేస్తున్న లెక్కలేనటువంటి డీలర్లకు, అసంఖ్యాకులైన, మా సబ్బు వుపయోగించువారికి మావందనాలు

Stanes

స్టేన్సువారి

ఎఫ్ఎ లేబిల్ శుభ్రమైన కాఫీ

ప్రసిద్ధమైన స్టేన్సు కంపెనీ నుండి

సప్లయికాబడు తక్కువ ఖరీదురకము

1, 2, 3, 7, 14, 20 పౌ॥

టిన్నులలో దొరకును.

మంచివార్తా! రుచియైన స్టేన్సు ఎఫ్ఎ లేబిల్ శుద్ధమైన కాఫీ రాశాళముగా దొరుకును తాపే పొడిచేసికొనువారికి వేయించిన కాఫీ గింజలు కూడా చిక్కుచున్నవి

ఇవి ప్రత్యేకంగా తపాలాఖర్చులు తరించి పంపబడును - ఉత్తమరకపు వచ్చి కాఫీ గింజలు. పీబెర్రీ. పెద్దపెద్ద తట్టగింజలు. 10, 30 పౌనులసంచులలో దొరకును పరతులకు - ది యునైటెడ్ కాఫీ సప్లయి కో, లిమిటెడ్ యాయిస్తారు. దక్షిణ ఇండియా

THE PICK OF THE SOUTH

విక్రయదారులు: ఆర్మగం & కో, కారొనేషన్ గార్డెన్ లైన్సు

పోస్టు తెప్పాకులం

సేలం ఏజంట్లు

వెంకటేశ్వర & కో, సేలంబార్ లైబ్రేరీ వద్ద

Edited, Printed & Published by S Sambhu Prasad at the Andha Patrika Press No. 7, Thambu Chetty Street, G T Madras